
SRI GAYATRI AYURVEDIC MULTI SPECIALITY CENTRE
శ్రీ గాయత్రి ఆయుర్వేదిక్ మల్టీ స్పెషాలిటీ సెంటర్
GIAYS

D.No. 58-15-124, Santhinagar, NAD 'x' Road, Visakhapatnam-530016
Email: srigayatriayurvedavskp@gmail.com
ph:9247011553

APTEL RNI NO: 62061/2015

# వార్తావళి

తెలుగు దినపత్రిక


వివాహ మరియు గృహ సంబంధమైన శుభ ముహూర్తములు మరియు పుట్టిన తేది, సమయం, పుట్టిన ప్రాంతం నక్షత్రములు బట్టి జాతకములు వ్రాయబడును
బులుసు వెంకట సుబ్రహ్మణ్యం
M.A. Astrology
#135/B.Sector-3, Ukkunagaram, Vizag-32
bulusu333@gmail.com ph:7032034001, 8500159006

విశాఖపట్నం : మంగళవారం 07 జూలై 2020 | ఎడిటర్ : బులుసు వెంకట సుబ్రహ్మణ్యం | VAARTAVALI TELUGU DAILY | పేజీలు : 8 | రూ. 1.00 | సంపుటి 13 | సంచిక 149

## నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం



**విజయవాడ,** వార్తావళి, జూలై 6 : నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చేశాం. సీఎం జగన్మోహన్ రెడ్డి విజయవాడ నగర అభివృద్ధి కి చేయమని అదేశించారు. సింగ్ నగర్‌లో 10 కోట్లతో మోడల్ పార్క్ అభివృద్ధికి శంఖుస్థాపన చేశాం, అదనపు నిధులు చేస్తాం, ఏడాది లోపు పూర్తి చేస్తాం. ఇక్కడ ఉన్న డంప్ యార్డ్‌లో అత్యాధునికంగా, ఆదర్శంగా ఈ పార్క్ ను అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలో పేదలకు మంచి చేసే ప్రతిపని అడ్డుకుని ప్రతిపక్షం కుట్ర చేస్తోంది. మొదట 25 లక్షలు అనుకున్నాం, 30 లక్షలు పేదలకు ఇళ్ళు స్థలాలు ఇచ్చేందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి సిద్ధం అయ్యారు. భూములు స్వచ్ఛందంగా ఇచ్చారు, భూసేకరణ ద్వారా పేదలకు భూమి ఇచ్చేందుకు సిద్ధం అవుతుంటే అడ్డంకులు సృష్టిస్తున్నారు. కోర్టులు నుంచి స్టే తీసుకు వచ్చి కుట్రలు చేస్తోంది.. టీడీపీ చేస్తున్న కుట్రలు ప్రజలు గమనిస్తున్నారు. ప్రతి పేదవాడు టిడిపి చేస్తున్న కుట్రలు గమనించాలి. గత ప్రభుత్వం లో ఒక్క ఇళ్ళు నిర్మాణం చేపట్టారా..? సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతి పేదవాడికి ఇవ్వడానికి చూస్తుంటే.. టీడీపీ కుట్ర చేస్తోంది. నాడు దివంగత నేత వైఎస్ ఆర్ ప్రతి పేదవాడికి ఇళ్లను అందిస్తే.. అదే స్ఫూర్తితో నేడు సీఎం జగన్మోహన్ రెడ్డి పేదలకు ఇళ్ల స్థలాలను అందించేందుకు సిద్ధం అయ్యారు.

**టీడీపీ నేతలు పర్యటన పై మండిపడ్డ బొత్స..**

ఈరోజు ఇవ్వాల్సిన పేదలు ఇళ్ల పట్టాలు ఆలస్యం కావచ్చు ఏమో కానీ,ఇవ్వడం మాత్రం పక్కాగా అందిస్తాం. టిడ్కో 3000 ఇళ్లు అన్ని పేదలకు ఉచితంగా ఇస్తాము. రివర్స్ టెండర్ల ద్వారా 400 కోట్లు ఆదా చేశాం.

## పాఠశాలలకు ఆహ్లాదకర రంగులు



**అమరావతి, వార్తావళి, జూలై 6 :** మన బడి నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తున్న ప్రభుత్వం, స్కూల్ భవనాలన్నింటికీ కొత్తగా పెయింటింగ్స్ వేయిస్తోంది. ఆ రంగులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్? ముఖ్యమంత్రి వైఎస్ జగన్?మోహన్? రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. ఆ మేరకు పలు రంగుల నమూనాలను అధికారులు సమావేశంలో ప్రజెంటేషన్ రూపంలో సీఎంకు చూపారు. ఈ కార్యక్రమానికి జగన్ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్, కమిషనర్ చినవీరభద్రుడితో పాటు, పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. స్కూల్? బిల్డింగ్‌లకు వేసే రంగులు ఆహ్లాదకరంగా ఉండాలని, అక్కడ ఓ పండగ వాతావరణం కనిపించాలని సీఎం అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పిల్లలకు అన్ని విషయాలపై తగిన అవగాహన కలిగేలా స్కూల్ గోడలపై చక్కగా బొమ్మలు కూడా గీయాలని సూచించారు. ప్రజాధనం వృథాకాకుండా వర్షాకాలం తర్వాత ఆ పనులు చేపట్టి, వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. మరోవైపు మన బడి నాడు-నేడు రెండు, మూడో దశ పనులకు అవసరమయ్యే రుణ సేకరణ ప్రక్రియను మొదలుపెట్టాలని సీఎం జగన్? ఆదేశించారు. మన బడి నాడు-నేడులో భాగంగా ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రూ.2 వేల కోట్ల రూపాయల పనులు వేగంగా జరుగుతున్నాయని అధికారులు సీఎంకు నివేదించారు. పలు చోట్ల దాతలకు అప్పజెప్పిన పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోందని తెలిపారు. దీంతో దాతలను వెంటనే ఆయా బాధ్యతల నుంచి తప్పించి, జిల్లా కలెక్టర్లకు అప్పగించాలని సీఎం ఆదేశించారు.

**సచివాలయాల ఇంజనీర్లకు కొత్త బాధ్యతలు**

గ్రామ సచివాలయాల ఇంజనీర్లు మన బడి నాడు-నేడు పనులను కూడా చూడాలని, వారు ప్రతిరోజూ తప్పనిసరిగా స్కూళ్లను సందర్శించాలని సీఎం జగన్ సూచించారు. వారానికి ఒకసారి పనులపై నివేదిక అందజేయాలని ఆదేశించారు. స్కూళ్లకు సంబంధించిన మెజర్?మెంట్? బుక్?(ఎంబీ)లో రికార్డింగ్? అధికారాన్ని కూడా సచివాలయ ఇంజనీర్లకు ఇవ్వాలని, ఆ మేరకు నిబంధనలకు రూపకల్పన చేయాలని పెద్దాఫీసర్లకు సూచించారు.

## అచ్చెన్న పిటిషన్‌పై తీర్పు వాయిదా



**అమరావతి, వార్తావళి, జూలై 6 :** ఈఎస్ఐ మందుల కొనుగోలులో అవకతవకల కేసులో అరెస్టయిన మాజీ మంత్రి, తెదేపా శాసనసభ ఉపనేత, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ ముగిసింది. తనను ప్రైవేటు ఆస్పత్రికి తరలించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ అచ్చెన్నాయుడు పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం తీర్పు ప్రకటనను ఎల్లుండికి వాయిదా వేసింది. తెదేపా ప్రభుత్వంలో అచ్చెన్నాయుడు కార్మికశాఖ మంత్రిగా పనిచేశారు. ఈఎస్ఐ ఆసుపత్రులకు సంబంధించి మందులు, వైద్య పరికరాల కొనుగోళ్లలో అక్రమాలు చోటు చేసుకున్నాయని వైకాపా ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ దర్యాప్తునకు ఆదేశించింది. ఈఎస్ఐలో అవినీతి జరిగినట్లు విజిలెన్స్ దర్యాప్తులో తేలింది. నకిలీ కొటేషన్లతో ఆర్డర్లు ఇచ్చినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. విజిలెన్స్ కమిటీ నివేదిక ఆధారంగా ఏసీబీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది.

## రేపు కడప జిల్లాకు ముఖ్యమంత్రి

**కడప, వార్తావళి, జూలై 6 :** ముఖ్యమంత్రి జగన్ ఈ నెల ఏడో తేదీ నుంచి కడప జిల్లాలో పర్యటించనున్నారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకు ని ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్‌ను సందర్శించి కుటుంబ సభ్యులతో కలిసి నివాళి అర్పించనున్నారు. ఆ తర్వాత ఇడుపులపాయలో వివిధ ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఎనిమిదో తేదీన ఇంటి పట్టాల పంపిణీ, రైతు దినోత్సవం తదితర కార్యక్రమాలకు సంబం ధించి ముఖ్యమంత్రి పులివెందుల నియోజకవర్గంలో పాల్గొంటారా? లేదా? అనేది తెలియాల్సి ఉంది.

**అక్టోబరులో 'జగనన్న తోడు'**

**అమరావతి:** చిరు/వీధి వ్యాపారాలకు ఆర్థిక భరోసా కల్పించే 'జగనన్న తోడు' పథకాన్ని అక్టోబరులో ప్రభుత్వం ప్రారంభించనుంది. చిన్నపాటి వ్యాపారాలు చేసుకునే వారికి, సంప్రదాయ వృత్తులు చేసే హస్త కళాకారులకు ఈ పథకం కింద రూ.10వేల వరకు వడ్డీ లేని రుణాన్ని ఇస్తారు. అర్హుల గుర్తింపు కోసం ఈ నెల 6 నుంచి జులై 13 వరకు వాలంటీర్లు సర్వే నిర్వహిస్తారు. 16వ తేదీ నుంచి 23 వరకు సామాజిక తనిఖీ నిమిత్తం సచివాలయాల్లో అర్హుల జాబితా ప్రదర్శిస్తారు.

## ఎస్‌బీఐ కొత్త నిబంధనలు ఇవే

**ముంబయి:** భారతీయ స్టేట్ బ్యాంకు (ఎస్‌బీఐ)లో నగదు ఉపసంహరణకు కొత్త నిబంధనలు వచ్చాయి. బ్యాంకు శాఖల్లో పరిమితికి మించి లావాదేవీలు నిర్వహిస్తే ఇకపై రుసుము కట్టాల్సి ఉంటుంది. కాగా చిన్న, నో ఫ్రిల్ ఖాతాలకు ఈ నిబంధనలు వర్తించవు.

సగటు నెలవారీ మొత్తం (ఏఎంబీ) రూ.25000 వరకు ఉండే ఖాతాదారుడు బ్యాంకు శాఖల్లో రెండుసార్లు మాత్రమే నగదు ఉపసంహరించుకొనేందుకు అవకాశం ఉంటుంది. రూ.25,000-50000 అయితే 10 విత్‌డ్రావల్స్ ఉచితం. రూ.50,000-100,000 ఉంటే 15, రూ.లక్షకు మించి ఏఎంబీ ఉంటే అపరిమితంగా నగదు వెనక్కి తీసుకోవచ్చు. పరిమితి దాటిన వారుమాత్రం ఒక్కో లావాదేవీకి రూ.50ంజీఎస్‌టీ చెల్లించాలి. ఇంటర్నెట్ బ్యాంకింగ్‌లో మాత్రం ఉచితంగా అపరిమిత లావాదేవీలు నిర్వహించుకోవచ్చు.

**ఏటీఎం నిబంధనలు:** రూ.25వేలలోపు సగటు నెలవారీ మొత్తం ఉన్న వినియోగదారుడు ఏటీఎంలో ఉచితంగా ఎనిమిది లావాదేవీలు చేసుకోవచ్చు. ఎస్‌బీఐలో ఐదు, ఇతర బ్యాంకుల ఏటీఎంలలో మూడు లావాదేవీలు ఉచితం. ఇవి ఆరు మెట్రో నగరాలకే వర్తిస్తాయి. ఇతర నగరాల్లో ఎస్‌బీఐలో 5, ఇతర ఏటీఎంలలో 5 వరకు చేసుకోవచ్చు. రూ.25,000-లక్ష వరకు ఏఎంబీ ఉన్న ఖాతాదారులు ఇతర బ్యాంకు ఏటీఎంలలో ఎనిమిది వరకు లావాదేవీలు చేసుకోవచ్చు. మెట్రోల్లో 3, ఇతర నగరాల్లో 5 చేసుకోవచ్చు. సొంత బ్యాంకు ఏటీఎంలలో ఉచితంగా అపరిమిత లావాదేవీలు చేసుకోవచ్చు. నిర్దేశించిన పరిమితిని దాటి ఏటీఎంలలో లావాదేవీలు నిర్వహిస్తే ఒక్కోదానికి రూ.10-20 వరకు జీఎస్‌టీని కలిపి రుసుముగా వసూలు చేస్తారు.

## టిడిపిపై నిప్పులు చెరిగిన చీఫ్ విప్ శ్రీకాంత్ రెడ్డి



**వైఎస్సార్ జిల్లా, వార్తావళి, జూలై 6 :** ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీకాంత్ రెడ్డి రాయచోటిలోని ఎన్జీవో హోంలో సోమవారం గ్రామ, వార్డు సచివాలయాల సెక్రటరీలతో ముఖాముఖి నిర్వహించారు. వారికి పలు సూచనలు చేశారు. గ్రామ వార్డు సచివాలయాల ద్వారా పాలన మరింత సులభతరం అయ్యిందన్నారు. సంక్షేమ ఫలాలు అర్హులైన వారందరికి దక్కాలని.. లబ్దిదారుల పట్ల నిర్లక్ష్యం తగదని తెలిపారు. అర్హులైన వారికి అన్యాయం జరిగితే సచివాలయ సిబ్బందిదే నైతిక బాధ్యత అని హెచ్చరించారు. సాంకేతిక సమస్యలు ఎదురైతే పై అధికారులకు వెంటనే తెలియజేయాలన్నారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ చేయని విధంగా తమ ప్రభుత్వం కరోనా కట్టడి కోసం రోజుకు 30వేల పరీక్షలు నిర్వహిస్తోందని తెలిపారు. 10లక్షలకు పైగా పరీక్షలు చేయడం, పెద్ద సంఖ్యలో క్వారంటైన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం, కోవిడ్ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలబడిందని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కరోనాను ఎదుర్కొంటూనే సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్ళలాగ చేసుకోని పనిచేస్తున్నారని శ్రీకాంత్ రెడ్డి ప్రశంసించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాదిరి సంక్షేమాల షెడ్యూల్ ఇచ్చిన సీఎంలను గతంలో ఎప్పుడు చుసిందిలేదన్నారు శ్రీకాంత్ రెడ్డి. ఇంటిపట్టాల పంపిణీ కార్యక్రమం కోసం పేదలంతా కళ్ళల్లో వత్తులు వేసుకోని ఎదురు చూస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం తలపెట్టిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు అడుగడుగునా అడ్డుపడుతున్నదని విమర్శించారు. పేద ప్రజల సామాజిక, సంక్షేమ అభివృద్ధి తెలుగుదేశం పార్టీకి ఇష్టం లేదని ఆయన ఆరోపించారు. పేదవారు ఇంగ్లీష్‌లో చదవకుడదా.. పేదలకు స్వంతిల్లు వద్దా.. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేందడం ఇష్టం లేదా అంటూ శ్రీకాంత్ రెడ్డి వరుస ప్రశ్నలు కురిపించారు. ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి అడుగడుగునా అడ్డుపడటం తెలుగుదేశానికే చేల్లిందన్నారు. పేద ప్రజలకు మంచిచేసే విషయంలో జోక్యమేందుకని స్పీకర్ తమ్మినేని సీతారాం కూడా ప్రశ్నించారని తెలిపారు. పేద ప్రజలకు మంచి జరిగితే తెలుగుదేశం పార్టీ నాయకులకు వచ్చిన నష్టమేంటి అని ఆయన ప్రశ్నించారు. పేద ప్రజలకు మంచి జరగకుడదనే ఉద్దేశంతోనే తెలుగుదేశం స్టేలు తీసుకువస్తుందని శ్రీకాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రైతు భరోసా కేంద్రాలకు 'వైఎస్సార్' పేరు

### ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం



**అమరావతి, వార్తావళి, జూలై 6 :** రైతు భరోసా కేంద్రాలకు దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును పెడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై రైతు భరోసా కేంద్రాలను 'డాక్టర్ వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలు'గా ప్రభుత్వం వ్యవహరించనుంది. రైతులకు మాజీ సీఎం వైఎస్సార్ చేసిన సేవలకు గుర్తుగా ఆయన పేరును ఖరారు చేసినట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. రాష్ట్రంలో రైతుల ముంగిటకే, వారు తమ ఊరి నుంచి అడుగు బయట పెట్టకుండానే సాగుకు సంబంధించిన సమస్త సేవలు పొందే వినూత్న వ్యవస్థ రైతు భరోసా కేంద్రాలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా మే 30న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారు.

## ఎల్జీపాలిమర్స్ ఘటనపై సీఎం జగన్‌కు నివేదిక



**అమరావతి, వార్తావళి, జూలై 6 :** ఎల్జీ పాలిమర్స్‌లో అత్యవసర స్పందన వ్యవస్థ పూర్తిగా విఫలమైంది.. భద్రత, రసాయనాల నిల్వలో నిబంధనలు పాటించలేదు అని హైపవర్ కమిటీ ఛైర్మన్ నీరబ్ కుమార్ తెలిపారు. ఎల్జీ పాలిమర్స్ గ్యాస్ లీక్ ఘటనపై నియమించిన హైపవర్ కమిటీ తన నివేదికను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి సమర్పించింది. ఎల్జీ పాలిమర్స్‌లో గ్యాస్ లీక్ ఘటన తీరు, కారణాలపై కమిటీ విచారణ జరిపింది. భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సిఫార్సులతో కూడిన నివేదికను హైపవర్ కమిటీ సీఎం జగన్‌కు అందజేసింది. "ఎల్జీ పరిశ్రమ ఎం-6 ట్యాంకు నుంచి ప్రమాదం జరిగింది. స్టైరీన్ ఆవిరి కావడంతో ట్యాంకుల్లో ఉష్ణోగ్రతలు పెరిగాయి. ప్రమాదానికి ఎల్జీ పాలిమర్స్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణం. సరైన ప్రమాద నివారణ, రక్షణ చర్యలు తీసుకోలేదు. ట్యాంకులు సహా ఇతర పరికరాల డిజైన్లలో లోపాలున్నాయి. భద్రత విషయంలో ఉద్యోగులకు అవగాహన లేనట్లు గుర్తించాం. స్టైరీన్ మిక్సింగ్ ట్యాంక్ పైపింగ్‌లో లోపాలున్నా మరమ్మతు చేయలేదు. లాక్‌డౌన్‌లో తగిన జాగ్రత్తలు తీసుకోలేదు. కంపెనీలో 36 సైరన్ పాయింట్లు ఉన్నాయి, అయితే ఎక్కడా ఆ వ్యవస్థ పని చేయలేదు. ప్రమాద సమయంలో ప్రజలను అప్రమత్తం చేయకపోవడం పెద్ద తప్పిదం.

## 'కోటి' దాటిన కొవిడ్ పరీక్షలు!

**దిల్లీ:** భారత్‌లో కరోనా వైరస్ మహమ్మారి విజృంభిస్తోన్న తరుణంలో కొవిడ్ పరీక్షలను పెంచడం అనివార్యమయ్యింది. దీనిలో భాగంగా భారత వైద్య పరిశోధన మండలి(ఐసీఎంఆర్) దేశంలో నిత్యం దాదాపు రెండున్నర లక్షల శాంపిళ్లను సేకరించి కొవిడ్-19 పరీక్షలు నిర్వహిస్తోంది. సోమవారం ఉదయం 11గంటల వరకు దేశంలో 1,00,04,101 శాంపిళ్లకు కొవిడ్ నిర్ధారణ పరీక్షలు పూర్తిచేసినట్లు ఐసీఎంఆర్ ప్రకటించింది. ఆదివారం నాడు 1,80,596 నమూనాలను పరీక్షించినట్లు తెలిపింది. భారత్‌లో కొవిడ్ నిర్ధారణ పరీక్షల కోసం 1100 ల్యాబ్‌లకు ఐసీఎంఆర్ అనుమతినిచ్చింది. వీటిలో 786ప్రభుత్వ ల్యాబ్‌లు ఉండగా మరో 314 ప్రైవేటు లేబొరేటరీలు ఉన్నాయి. కొవిడ్-19 వైరస్ నిర్ధారణ కోసం భారత్లో ఆర్‌టీ-పీసీఆర్, ట్రూనాట్, సీబీనాట్ విధానాన్ని అనుసరిస్తున్నారు. దీనికోసం స్వాబ్ ద్వారా(ముక్కు, గొంతు నుంచి) నమూనాలను సేకరిస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న మొత్తం ల్యాబ్‌లలో 591 ల్యాబ్‌లలో ఆర్‌టీ-పీసీఆర్, 417 ట్రూనాట్, 92కేంద్రాల్లో సీబీనాట్ ద్వారా కొవిడ్ నిర్ధారణ పరీక్షలు జరుపుతున్నారు. వీటిలో ఆంధ్రప్రదేశ్‌లో 61, తెలంగాణలో 36 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతున్నాయి.

**అమెరికాలో 4కోట్ల పరీక్షలు: ట్రంప్**

కరోనా ధాటికి అతలాకుతలం అవుతున్న అమెరికా, కొవిడ్ నిర్ధారణ పరీక్షలను భారీగా నిర్వహిస్తోంది. ఇప్పటివరకు నాలుగు కోట్ల మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు చేపట్టినట్లు తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ప్రపంచంలో ఏ దేశంలో కూడా అమెరికా చేసినట్లుగా పరీక్షలు చేయడం లేదన్నారు. ఎక్కువ సంఖ్యలో పరీక్షలు నిర్వహించినట్లయితే అమెరికా కంటే భారత్, చైనాల్లోనే కరోనా కేసులు ఎక్కువగా ఉంటాయని ట్రంప్ గతంలో వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఇక రష్యా కూడా దాదాపు 2 కోట్ల పరీక్షలు నిర్వహించగా బ్రిటన్ ఇప్పటికే కోటి పరీక్షలు పూర్తి చేసినట్లు వెల్లడించింది.

**చైనాలో 9కోట్లు..?** కరోనావైరస్‌కు పుట్టిల్లైన చైనాలో ఇప్పటివరకు 9కోట్ల మందికి కొవిడ్ నిర్ధారణ పరీక్షలు జరిపినట్లు చైనా జాతీయ ఆరోగ్య కమిషన్ ఈమధ్యే వెల్లడించింది. ప్రపంచంలోనే అత్యధికంగా కొవిడ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని ట్రంప్ ప్రకటించుకుంటున్న సమయంలో చైనా ఈ సంఖ్యను వెల్లడించడం గమనార్హం. వీటిలో ఎక్కువగా వుహాన్, బీజింగ్‌లలోనే ఉన్నాయి. అయితే కరోనా వైరస్ కేసులపై, పరీక్షలపై చైనా చెబుతున్న లెక్కలు ఏమాత్రం నమ్మశక్యంగా లేవని అంతర్జాతీయ నిపుణులే అనుమానిస్తున్నారు.



## దేశం కోసం ప్రాణత్యాగానికి సిద్ధంగా దళాలు: ఐటీబీపీ డీజీ




**న్యూదిల్లీ:** భారత దళాల నైతిక స్థైర్యం అత్యున్నత స్థితిలో ఉందని.. దేశం కోసం ప్రాణత్యాగాలకు కూడా సిద్ధమైపోయారని ఇండో–టిబెటియన్ బోర్డర్ పోలీస్ అధిపతి ఎస్ఎస్ దేశ్వాల్ పేర్కొన్నారు. చైనాతో లద్దాక్‌లో కొనసాగుతున్న ఘర్షణలపై ఆయన ఆదివారం స్పందించారు. ఇటీవల ప్రధాని లద్దాఖ్‌కు వచ్చి ప్రసంగించడం దళాల్లో నైతిక స్థైర్యాన్ని పెంపొందించిందని పేర్కొన్నారు."జాతీయ నాయకత్వం, రాజకీయ నాయకత్వం, జవాన్లు, దళాలు దేశానికి అంకితమయ్యారు. వారు సరిహద్దు రక్షణకు అంకితమయ్యారు. వాయుసేన, భారత సైన్యం, ఐటీబీపీ సహా ఇతర దళాల్లో నైతికస్థైర్యం అత్యున్నత స్థాయిలో ఉంది" అని దేశ్వాల్ పేర్కొన్నారు. దిల్లీలో డీఆర్‌డీవో నిర్మించిన 10,000 పడకల కొవిడ్ కేర్ సెంటర్ ప్రారంభం సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దీనిని ఐటీబీపీ నిర్వహిస్తోంది.

## తాజ్‌మహల్ పునఃప్రారంభం వాయిదా



**న్యూఢిల్లీ:** ముందుగా అనుకున్న ప్రకారం ఈరోజు పునఃప్రారంభం అవుతుందనుకున్న తాజ్‌మహల్ సందర్శన వాయిదా పడింది. రాష్ట్ర ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. సందర్శకుల తాకిడితో కరోనా వ్యాప్తి చెంది ఆగ్రా పట్టణం ఇబ్బందుల్లో అవకాశాలు అధికంగా ఉండటంతో ఈ మేరకు స్థానిక యంత్రాంగం ఆదివారం రాత్రి మార్గదర్శకాలు జారీ చేసింది. ఆగ్రాలో తాజ్‌మహల్ పరిసర ప్రాంతాల్లో లాక్‌డౌన్ కొనసాగు తుందని అధికారులు తెలిపారు. కాగా, మార్చిలో దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ మొదలైనప్పటి నుంచి అన్ని రాష్ట్రాల్లోని సందర్శనీయ స్థలాలు మూసివేశారు. అనంతరం అన్‌లాక్ ప్రక్రియ ప్రారంభమైనా సామాజిక, రాజకీయ, క్రీడా, వినోద, విద్య, సాంస్కృతిక, మత సంబంధ ఉత్సవాలు, భారీ సమావేశాలపై నిషేధం కొనసాగుతుందని కేంద్రం చెప్పింది. అయితే, పరిస్థితులను బట్టి వీటిని తెరిచే విషయమై రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవచ్చని తెలిపింది. ఈ ప్రకారం నేటి నుంచి తాజ్‌మహల్‌కు సందర్శనకు అనుమతి ఇద్దామని అనుకున్నప్పటికీ పరిస్థితులు అనుకూలంగా లేవని ఆగ్రా జిల్లా యంత్రాంగం చెప్పింది. కాగా, దేశవ్యాప్తంగా కోవిడ్ విజృంభిస్తోంది. శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు అత్యధికంగా 24,950 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. 600 మరణాలు సంభవించాయి. మొత్తం కేసుల సంఖ్య 6,73,165కు చేరింది. కేసుల సంఖ్యలో భారత్ రష్యాను సమీపించింది.

## 'వైఫల్యాల జాబితాలో కోవిడ్-19'



**న్యూఢిల్లీ:** నరేంద్ర మోదీ సర్కార్ చేపట్టిన నోట్ల రద్దు, జీఎస్టీ నిర్ణయాలు విఫలమవగా తాజాగా కోవిడ్–19ను ఎదుర్కోవడంలో కూడా ప్రభుత్వం విఫలమైందని కాం?గ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలతో పాటు కరోనా వైరస్‌ను దీటుగా ఎదుర్కోవడంలో ప్రభుత్వ అసమర్థతపై హార్వర్డ్ బిజినెస్ స్కూల్ (హెచ్‌బీఎస్) అధ్యయనం చేపడుతుందని రాహుల్ చురకలు వేశారు. రాబోయే రోజుల్లో కోవిడ్–19తో పాటు నోట్లరద్దు, జీఎస్టీ అమలు వంటి వైఫల్యాలపై హెచ్‌బీఎస్ కేస్ స్టడీలు నిర్వహిస్తుందని ట్వీట్ చేశారు. జాతిని ఉద్దేశించి ప్రధాని ప్రసంగిస్తున్న వీడియో క్లిప్‌ను దేశవ్యాప్తంగా కోవిడ్–19 కేసులు పెరుగుతున్న గ్రాఫ్‌ను రాహుల్ అటాచ్ చేశారు. దేశంలోని పలు కొత్త ప్రాంతాలకు కరోనా వైరస్ వేగంగా విస్తరిస్తున్నా మహమ్మారిని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం వద్ద ఎలాంటి ప్రణాళికా లేదని దుయ్యబట్టారు. కోవిడ్–19 వేగంగా విస్తరిస్తున్నా ప్రధాని మౌనముద్ర దాల్చారని మండిపడ్డారు. కరోనా వైరస్‌ను కట్టడి చేయడంలో మోదీ సర్కార్ ఘోరంగా విఫలమైందని రాహుల్ గాంధీ సహా కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారు. వైరస్ కట్టడి, దాని ప్రభావాల గురించి రాహుల్ ఇటీవల పలు రంగాలకు చెందిన నిపుణులు, నేతలతో వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించారు. కాగా, గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా దాదాపు 25 వేల పాజిటివ్ కేసులు నమోదవగా 613 మంది మరణించారు. దీంతో మొత్తం కేసుల సంఖ్య 6.9 లక్షలుగా నమోదైంది. దీంతో 6.8 లక్షల కేసులున్న రష్యాను వెనక్కునెట్టి ప్రపంచంలో కరోనా ప్రభావిత జాబితాలో భారత్ మూడో స్థానానికి ఎగబాకిందని అమెరికాలోని జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీ వెల్లడించింది.

# కరోనా వ్యాక్సిన్ ఇప్పట్లో రానట్లేనా?




**దిల్లీ:** కరోనా మహమ్మారితో అతలాకుతలమైన ప్రపంచానికి సాంత్వన చేకూర్చేలా వ్యాక్సిన్ తయారీ చివరి దశలో ఉన్నట్లు భారత్ బయోటెక్, జైడస్ సంస్థలు ప్రకటించాయి. కోవాగ్జిన్, జైకోవ్–డి పేరిట ఔషధాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించాయి. మరోవైపు భారతీయ వైద్య ఆరోగ్య మండలి కూడా ఆగస్టు 15 నాటికి కరోనా వ్యాక్సిన్‌ను విడుదల చేస్తామని ప్రకటించింది. అయితే ఇవన్నీ సాధ్యం కాకపోవచ్చని తెలుస్తోంది. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) అధికారిక వెబ్‌సైట్‌లో ప్రచురించిన కథనమే ఇందుకు నిదర్శనం. డా. టి.వి. వెంకటేశ్వర్ రాసిన కథనాన్ని ఇవాళ పీఐబీ అధికారిక వెబ్‌సైట్లో ప్రచురించారు. 2021 నాటికి కరోనా వైరస్‌కు వ్యాక్సిన్ అభివృద్ధి చేసే అవకాశముందని అందులో రాయడం గమనార్హం. అయితే కొద్దిసేపటికే శాస్త్ర సాంకేతిక అభివృద్ధి శాఖ అందులో కొన్ని మార్పులు చేసింది. దీని ప్రకారం 2021 నాటికి కరోనా వ్యాక్సిన్ వచ్చే అవకాశాలే లేదని తెలుస్తోంది. తొలుత ప్రచురించిన కథనం ప్రకారం.. "ప్రపంచ వ్యాప్తంగా 140 కంపెనీలు కరోనా వ్యాక్సిన్‌ను తయారు చేసే పనిలో పడ్డాయి. వీటిలో ఇండియాకు చెందిన భారత్ బయోటెక్, జైడస్ సంస్థల సహా 11 కంపెనీలు ఇప్పటికే హ్యూమన్ ట్రయల్స్ ప్రారంభించాయి. అన్నీ సజావుగా సాగితే 2021 నాటికి వ్యాక్సిన్ విడుదల చేసే అవకాశముంది " అని మొదట ప్రచురించారు. కానీ కొద్దిసేపటికే గా మార్పు చేశారు. ఆ తర్వాత ఈ పదాన్ని కూడా కథనం నుంచి తొలగించడం గమనార్హం. దీంతో వ్యాక్సిన్ విడుదలపై మళ్లీ నీలి నీడలు అలుముకున్నాయా? అనే ప్రశ్న తలెత్తుతోంది. గత శుక్రవారం ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ బలరాం భార్గవ మాట్లాడుతూ.. భారత్ బయోటెక్ సంస్థ రూపొందించిన వ్యాక్సిన్‌కు హ్యూమన్ ట్రయల్స్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించిన విషయం తెలిసిందే. వైరస్ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఫాస్ట్ ట్రాక్ విధానంలో ప్రయోగాలను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా ఆగస్టు 15 నాటికి సూదిమందు విడుదల చేస్తామని కూడా ప్రకటించారు. అయితే వైద్య నిపుణులు మాత్రం ఈ ప్రక్రియ అంత సులభం కాదని చెప్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో తాజా పరిణామాలు వ్యాక్సిన్ రాకపై పలు అనుమానాలను రేకెత్తిస్తున్నాయి.

# ఆర్థిక వ్యవస్థ వృద్ధికి అదే చిహ్నం




**దిల్లీ:** దేశంలో ఈ వేబిల్స్‌కు పెరిగిన డిమాండే ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటోందనే విషయాన్ని వెల్లడిస్తోందని జీఎస్టీ నెట్‌వర్క్ పేర్కొంది. ఈ సంస్థ జీఎస్‌టీకి ఐటీ సేవలను అందజేస్తోంది. ప్రస్తుత డేటా చూస్తుంటే జులైలో జీఎస్టీ కలెక్షన్ల వృద్ధిరేటు ఖాయమని తెలిపింది. జూన్ 30 ఒక్కరోజే 1.83 మిలియన్ల ఈ వేబిల్లులు జనరేట్ అయినట్లు వెల్లడించింది. వీటి విలువ రూ.54,500 కోట్లని పేర్కొంది. సాధారణ రోజుల్లో రోజుకు 20లక్షల వరకు జనరేట్ చేస్తుంది. మార్చిలో ఈ–వే బిల్లుల జనరేషన్ భారీగా పతనమైంది. మార్చి 25నాటికి అత్యల్పంగా కేవలం 50వేలు మాత్రమే జనరేట్ అయ్యాయి. అదే రోజు దేశంలో లాక్‌డౌన్ మొదలైంది. తాజా నిబంధనలు తొలగిస్తుండటంతో వీటికి డిమాండ్ విపరీతంగా పెరిగింది. "భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా లాక్‌డౌన్ ముందునాటి పరిస్థితులకు చేరుకుంటోంది. జీఎస్టీ వసూళ్లు వేగంగా పెరుగుతున్నాయి" అని జీఎస్‌టీఎన్ పేర్కొంది. జూన్ నెల జీఎస్‌టీ వసూళ్లు రూ.90,017గా నిలిచాయి. ఇవి ఏప్రిల్‌లో రూ.62,009గా ఉన్నాయి.

# త్వరలో మధ్యప్రదేశ్‌లో షూటింగ్స్ ప్రారంభం



**భోపాల్:** కరోనా వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు విధించిన నిబంధనలకు అనుగుణంగా మధ్యప్రదేశ్‌లో పలు బాలీవుడ్ సినిమా, టీవీ, వెబ్‌సిరీస్‌ల షూటింగ్‌లను తిరిగి ప్రారంభించేందుకు అనుమతించినట్లు రాష్ట్ర పర్యాటక బోర్డు సలహాదారుడు ఆదివారం తెలిపారు. బోర్డు అదనపు మేనేజింగ్ డైరెక్టర్ సోనియా మీనా మాట్లాడుతూ.. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం షూటింగ్‌లను తిరిగి ప్రారంభించడానికి బోర్డు కొన్ని నియమాలను సిద్ధం చేసినట్లు చెప్పారు. రాష్ట్ర టూరిజం బోర్డు ఫిల్మ్ ఫసిలిటేషన్ సెల్ కొన్ని నిబంధనలను జారీ చేసిన అనంతరం కొంతమంది చిత్ర నిర్మాతలు తిరిగి షూటింగ్‌లను పారంభించడానికి అనుమతి కోరుతూ బోర్డును సంప్రదించినట్లు పేర్కొన్నారు. దీంతో బోర్డు కొన్ని మార్గదర్శకాలను విధిస్తూ షూటింగ్‌లకు అనమతించినట్లు తెలిపారు. అవి.. ఇండోర్ షూటింగ్‌కు 15 మంది సిబ్బంది మాత్రమే పాల్గొనాలని, అవుట్ డోర్ షూటింగ్‌లకు 30 మంది పాల్గొనవచ్చని బోర్డు నిబంధనలు విధించిందని చెప్పారు. అంతేగాక షూటింగ్ సిబ్బంది తమ ఆరోగ్యానికి సంబంధించిన ఆరోగ్య పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని, షూటింగ్‌లో తప్పనిసరిగా సామాజిక దూరం పాటించడం, తరచూ శానిటైజర్ వాడటం, చేతులు కడుక్కుంటూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని తెలిపింది. ఇక సిబ్బందిలో ఎవరైనా కరోనా లక్షణాలతో కనిపిస్తే వెంటనే ఆ ప్రదేశాన్ని ఖాళీ చేయాలని, షూటింగ్ సమయంలో రద్దీకి అనుమతి లేదని బోర్డు స్పష్టం చేసినట్లు మీనా వెల్లడించారు. అంతేగాక భోపాల్, గ్వాలియర్, మహేశ్వర్, ఓర్చా, ఉజ్జయిని, మధాయ్ (హోషంగాబాద్), ఖజురహో, పన్నా, జబల్పూర్‌లతో పాటు ఇండోర్‌లోని వివిధ ప్రదేశాలలో సుమారు 25 వెబ్ సిరీస్‌లు, సినిమాలు, సీరియల్స్, మ్యూజిక్ వీడియోల షూటింగ్ త్వరలో ప్రారంభమయ్యే అవకాశం ఉందని బోర్డు ఆమె తెలిపారు. వాటిలో తమిళం, తెలుగు, బెంగాలీ చిత్రాలు, కనీసం ఐదు వెబ్ సిరీస్‌లు ఉన్నాయని మీనా తెలిపారు.

# భయపెట్టే వార్త చెప్పిన చైనా!




**బీజింగ్:** కరోనా కరాళ నృత్యంతో వణికిపోతున్న ప్రపంచ దేశాలకు చైనా మరోసారి భయపెట్టే వార్త చెప్పింది. చైనా సరిహద్దుల్లో ఉన్న మంగోలియాలోని ఖోవ్డ్ ప్రావిన్స్‌లో ఇటీవల రెండు బుబోనిక్ ప్లేగ్ వ్యాధి కేసులు బయటపటపడ్డాయని ఆ దేశ అధికారిక మీడియా జింగ్వా ఆదివారం వెల్లడించింది. అడవి ఉడుత (మర్మోట్) మాంసం అమ్మే వ్యక్తి (27), అతని తమ్మునికి జూలై 1న ప్లేగ్ నిర్ధారణ అయిందని తెలిపింది. వారిద్దరూ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని పేర్కొంది. వారితో కాంటాక్ట్ అయిన 146 మందిని అధికారులు ఐసోలేషన్‌లో ఉంచారని వెల్లడించింది. ఇక బుబోనిక్ ప్లేగ్‌పై మంగోలియా అలర్ట్ అయింది. తమ దేశంలోని బయన్నూర్ పట్టణంలో గత శనివారం ఒక ప్లేగ్ కేసు నమోదైందని తెలిపిన అక్కడి ప్రభుత్వం, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని లెవల్ 3 హెచ్చరికలు జారీ చేసింది. ప్లేగ్ నియంత్రణ, నివారణకు 2020 చివరి వరకు ఈ హెచ్చరికలు అమల్లో ఉంటాయని తెలిపింది. కాగా, బుబోనిక్ ప్లేగ్ వ్యాధి అడవి ఎలుకలు, ఉడుతల్లో ఉండే బ్యాక్టీరియా నుంచి వస్తుంది. ఈ బ్యాక్టీరియా కీటకాల ద్వారా ఇతర జంతువులు, మనుషులకు వ్యాప్తిస్తుంది. ఇది ప్రాణాంతక వ్యాధి అని, సరైన వైద్యం అందకుంటే 24 గంటల్లోనే రోగి మరణించే అవకాశం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం తెలుస్తోంది. ఇదిలాఉండగా..గతేడాది మంగోలియాలోని బయాన్ ఉల్గీ ప్రాంతంలో అడవి ఉడుత పచ్చి మాంసం తిని బుబోనిక్ ప్లేగ్ బారినపడ్డ ఇద్దరు మరణించడం గమనార్హం. ఇక కరోనా విషయంలో ప్రపంచాన్ని అలర్ట్ చేయలేదనే విమర్శల నేపథ్యంలో చైనా ఇటీవల పందుల నుంచి వ్యాపించే జీ4 వైరస్ విషయాన్ని వెలుగులోకి తెచ్చింది. చైనాలో పుట్టుకొచ్చిన ఈ కొత్త వైరస్ ప్రస్తుతానికి మనుషులకు సోకే అవకాశం లేకున్నా.. భవిష్యత్తులో ఇది కరోనా మాదిరే మహమ్మారిగా మారే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. మరోవైపు వుహాన్‌లో నియంత్రణలో ఉన్న కరోనా, బీజింగ్‌లో అధికమవుతోంది. అక్కడ కొత్తగా 334 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.

## విమాన సేవలు పుంజుకుంటున్నాయ్



**దిల్లీ:** పౌర విమానయాన సేవలు క్రమంగా పుంజుకుంటున్నట్లు కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ వెల్లడించారు. లాక్‌డౌన్‌ను సడలిస్తున్న నేపథ్యంలో మే 25 నుంచి కొన్ని మార్గాల్లో విమానయాన సేవలను ప్రారంభించిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ప్రజలు అరకొరగా ప్రయాణాలు సాగిస్తూనే ఉన్నారు. తాజాగా శనివారం ఒక్కరోజే అత్యధికంగా 75,000 మంది ప్రయాణించినట్లు హర్దీప్ సింగ్ వెల్లడించారు. "లాక్‌డౌన్ అనంతరం మే 25న 30 వేల మంది దేశీయ విమానాల్లో ప్రయాణించారు. ప్రస్తుతం మనం 75వేల మార్కు దాటేశాం. దీనిని బట్టి విమాన ప్రయాణికుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని తెలుస్తోంది" అని హర్దీప్ సింగ్ ట్వీట్ చేశారు. దీనికి పౌర విమానయానశాఖ తీసుకున్న నిర్ణయాలు కూడా కారణమని ఆయన చెప్పుకొచ్చారు. గతంలో కరోనా పరీక్షలు చేయించుకొని, నెగటివ్ రిపోర్టు వచ్చిన వారినే ప్రయాణానికి అనుమతించేవారు. కానీ, జూన్ 29 నుంచి విమాన ప్రయాణాలకు సంబంధించి కేంద్రం కొన్ని సడలింపులిచ్చింది. ప్రయాణానికి కనీసం మూడు వారాల ముందు పరీక్షలు చేయించుకుంటే చాలు. ఎలాంటి ధ్రువపత్రాలు సమర్పించకుండా, సొంత పూచీకత్తుపై ప్రయాణానికి అనుమతించింది. దీంతో దేశీయ ప్రయాణికుల సంఖ్య పెరిగిందని కేంద్ర మంత్రి పోస్టు చేశారు. దేశంలో కరోనా నుంచి కోలుకుంటున్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్నందువల్లే ఇలాంటి నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. భవిష్యత్‌లో మరిన్ని సడలింపులు ఇచ్చే అవకాశమూ ఉన్నట్లు సూచనప్రాయంగా తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం మే 25న జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం.. చిన్నారులు, వయోవృద్ధులు, గర్భిణిలు విమాన ప్రయాణం చేసేందుకు అనుమతి లేదు. అయితే ఎయిర్ అంబులెన్స్ సేవలకు మినహాయింపు ఉంది. మరోవైపు ప్రయాణికులకు ఎయిర్‌పోర్ట్‌లో థర్మల్ స్క్రీనింగ్ తదితర టెస్టులు నిర్వహిస్తున్నట్లు కేంద్ర మంత్రి చెప్పారు. ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రతి ప్రయాణికుడికి వ్యక్తిగతంగా మెయిల్ చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రపంచంలో మూడో స్థానంలో భారత్



**న్యూఢిల్లీ:** దేశంలో కరోనా మహమ్మారి మహోగ్ర రూపం దాల్చింది. ఏ రోజుకారోజు అధిక సంఖ్యలో కేసులు నమోదవుతూ రికార్డులు సృష్టిస్తోంది. గడిచిన 24 గంటల్లో సుమారు 25 వేల పాజిటివ్ కేసులు నమోదవగా 613 మంది మరణించారని కేంద్ర ఆరోగ్య శాఖ ఆదివారం వెల్లడించింది. దీంతో మొత్తం కేసుల సంఖ్య 6,73,165కి చేరింది. అయితే అదేరోజు సాయంత్రం నాటికి మరిన్ని కేసులు వెలుగు చూడటంతో మొత్తం కేసుల సంఖ్య 6.9 లక్షలుగా నమోదైంది. దీంతో 6.8 లక్షల కేసులున్న రష్యాను వెనక్కునెట్టి ప్రపంచంలో కరోనా ప్రభావిత జాబితాలో భారత్ మూడో స్థానానికి ఎగబాకిందని అమెరికాలోని జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీ వెల్లడించింది. అమెరికా(28 లక్షలు), బ్రెజిల్(15 లక్షలు) తర్వాత స్థానంలో భారత్ నిలిచింది. ఒక్క మహారాష్ట్రలోనే పాజిటివ్ కేసుల సంఖ్య రెండు లక్షల మార్కును దాటడం కలవరపరిచే అంశం. గత 24 గంటల్లో మహారాష్ట్రలో 7,074 కేసులు, తమిళనాడులో 4,280 కేసులు నమోదయ్యాయి. మరోవైపు దేశంలో మొత్తం మరణాల సంఖ్య 19,268కు చేరగా రికవరీ రేటు 60.77 శాతంగా నమోదయ్యింది. ఇదిలా వుండగా కరోనా కల్లోలానికి ముగింపు పలికేందుకు అందుబాటులోకి తీసుకురానున్న వ్యాక్సిన్‌ల ప్రయోగాలు వేగవంతం అయ్యాయి. అందులో భాగంగా కొవాక్సిన్, జైకొవ్–డీ అనే రెండు స్వదేశీ కరోనా టీకాలను మానవ క్లినికల్ ట్రయల్స్‌కు అనుమతి లభించిన విషయం తెలిసిందే.

# ఫేస్‌బుక్‌తో జతకట్టిన సీబీఎస్ఈ




**న్యూఢిల్లీ:** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్‌తో జత కట్టింది. విద్యార్థులకు, అధ్యాపకులకు 'డిజిటల్ సేఫ్టీ, ఆన్‌లైన్ వెల్‌బీయింగ్, అగ్‌మెంటెడ్ రియాలిటీ' వంటి వాటిని నేర్పించడానికి ఈ భాగస్వామ్యం ఏర్పడినట్లు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి రమేశ్ నిశాంక్ పోఖ్రియాల్ ఆదివారం వెల్లడించారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు, అధ్యాపకులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. కనీసం 10 వేల మంది ఇందులో భాగస్వాములవుతారని ఆశిస్తున్నట్లు వెల్లడించారు.

## కిడ్నాప్, ప్రైవేటు భాగాలపై శానిటైజర్



**పుణె:** కంపెనీ పనిమీద ఢిల్లీ వెళ్లొచ్చిన ఓ ఉద్యోగి పై పుణెలోని ఓ కంపెనీ యజమాని అమానుషంగా ప్రవర్తించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కంపెనీ సొమ్ము సొంతానికి వాడుకుని తిరిగి ఇవ్వడం లేదని కంపెనీ యజమాని ఉద్యోగిని కిడ్నాప్ చేసి ఇబ్బందులకు గురిచేశాడు. రెండు రోజులపాటు బంధించి వదిలేశాడు. బాధితుని ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. వివరాలు.. పెయింటింగ్స్ ఎగ్జిబిషన్ కంపెనీలో మేనేజర్‌గా పనిచేసే ఓ వ్యక్తి (30) సంస్థ పనిమీద మార్చిలో ఢిల్లీ వెళ్లాడు. లాక్‌డౌన్ కారణంగా అక్కడే చిక్కుకుపోయిన అతను మే 7న తిరిగి పుణెలోని సొంతూరు కొత్రూడ్ వచ్చాడు. కరోనా నేపథ్యంలో అతన్ని 17 రోజులపాటు హోటల్‌లో ఉండాలని సంస్థ యజమాని చెప్పాడు. అయితే, క్వారంటైన్ పూర్తి చేసుకుని కంపెనీకి వచ్చిన అతనిపై యజమాని రెచ్చిపోయాడు. ఢిల్లీలో, తిరిగి వచ్చిన తర్వాత పుణెలో అతను ఖర్చు చేసిన మొత్తం డబ్బులు చెల్లించాలని ఒత్తిడి తెచ్చాడు. కంపెనీ పనిమీద వెళ్లిన తను డబ్బులు ఎలా ఇవ్వాలని మేనేజర్ అతన్ని ప్రశ్నించాడు. దీంతో మరో ఇద్దరు వ్యక్తులతో కలిసి యజమాని మేనేజర్‌ను జూన్ 13న కిడ్నాప్ చేశాడు. రెండురోజులపాటు బంధించి.. ప్రైవేటు భాగాలపై శానిటైజర్ పూసి టార్చర్ చేశాడు. బాధితుని ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. మీడియాకు కేసు వివరాలు వివరించారు.

# రూ.1232 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి

**కురుపాం, వార్తావళి, జూలై 6 :** గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వివిధ పథకాల కింద రూ.1232 కోట్లతో రహదారుల అభివృద్ధి పనులను చేపట్టామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి వెల్లడించారు. రోడ్ల నిర్మాణంలో గిరిజన ప్రాంతాలకు ప్రాధాన్యత నిస్తున్నామని, రహదారులు లేని గిరిశిఖరాలకు కూడా రోడ్లను తీసుకెళ్లే లక్ష్యంతో పని చేస్తున్నామని వివరించారు. కురుపాం మండలంలోని గోటివాడ పంచాయతీకి చెందిన లోమడ, బియ్యాల వలస పంచాయతీ లోని పెల్లి వలస గ్రామాలకు, అదేవిధంగా గుమ్మలక్ష్మీపురం మండలంలోని ఎగువ మండ, వంజరపుగూడ గ్రామాలకు నిర్మించిన రహదార్ల తోపాటు డోకులగూడ నుంచి పుట్టజమ్ము దాకా నూతనంగా నిర్మించిన బీటీ రోడ్లను ఆదివారం ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి, అరకు పార్లమెంటు జిల్లా అధ్యక్షులు పరీక్షిత్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగానే పుష్ప శ్రీవాణి మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందకపోవడానికి రహదారుల సమస్యే ప్రధాన కారణమని చెప్పారు. రహదారులను అభివృద్ధి చేస్తే గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందడంతో పాటుగా గిరిజన ఆవాసాల ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు కూడా పరిష్కారమౌతాయని గుర్తించామని



తెలిపారు. ఈ నేపథ్యంలోనే రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ఇఐ రోడ్ల పథకంలో రూ.102.68కోట్లు, నాబార్డ్ పథకంలో రూ.95.07 కోట్లు, ఉపాధి హామీ బీటీ రోడ్ల పథకంలో రూ.429 కోట్లు, డబ్ల్యుబీఎం రోడ్ల పథకంలో రూ.606 కోట్ల చొప్పున గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాలకు మొత్తం రూ.1232.75 కోట్లను వ్యయం చేయనున్నామని తెలిపారు. ప్రత్యేకించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏజెన్సీ ఏరియాలో గిరిజన సంక్షేమశాఖ ద్వారా రహదారుల ఏర్పాటుకు, అదనపు భవనాల నిర్మాణానికి రూ. 130.46 కోట్లను మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. దీనిలో భాగంగానే వివిధ ఐటీడీఏల పరిధిలో ఉన్న అనేక గిరిజన ఆవాసాలకు తరతరాలుగా రహదారి సౌకర్యాలు లేకపోవడంతో అత్యవసర వేళల్లో ఆంబులెన్స్ లు కూడా వెళ్లలేని పరిస్థితులు ఉన్నాయనే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రోడ్లు లేని గిరిశిఖర గ్రామాలకు ముందుగా రోడ్ ఫార్మేషన్ పనులు చేపట్టడానికి ఆరు ఐటీడీఏల పరిధిలో 236 రోడ్ ఫార్మేషన్ పనుల కోసం రూ.23.50 కోట్లను మంజూరు చేసామని పుష్ప శ్రీవాణి వివరించారు. ఈ పనులన్నీ పూర్తి అయితే గిరిశికర గ్రామాల నుంచి అత్యవసర సమయాల్లో రోగులు, బాలింతలను డోలీలలో తరలించే సమస్య శాశ్వితంగా పరిష్కారమౌతుందని అభిప్రాయపడ్డారు. రాబోయే ఐదేళ్ల కాలంలో కురుపాం నియోజకవర్గంలోని ఏ గ్రామానికీ రోడ్డు సమస్య లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. కురుపాం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంతో జరుగుతున్నాయని చెప్పారు. అభివృద్ధి జరుగుతున్నా, అభివృద్ధే లేదని విమర్శిస్తున్న విపక్షాలకు తాము అభివృద్ధితోనే సమాధానం చెబుతామని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో కురుపాం, జీఎల్ పురం వైసీపీ పార్టీ కన్వీనర్లు ఇంటికుప్పల గౌరీశంకర్, కే. దీనమయ్య, మాజీ జడ్పీటీసీ శెట్టి పద్మావతి, మాజీ ఎంపీపీ ఇందిరకుమారి తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ ఖవ్వాలి కళాకారులు 7లోగా దరఖాస్తులు సమర్పించాలి
### జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి యం.అన్నపూర్ణమ్మ

**శ్రీకాకుళం, వార్తావళి, జూలై 6 :** జిల్లాలోని అర్హులైన మైనారిటీ ఖవ్వాలి కళాకారులందరూ జూలై 7లోగా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ, విజయనగరం వారి ఇ - మెయిల్ ఐడి dmwoviziznagaram @ gmail.com నకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి యం.అన్నపూర్ణమ్మ తెలిపారు. ఈ మేర కు సోమవారం ఒక ప్రకటన విడుదల చేసారు. కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ, విజయవాడ వారి ఆదేశాల మేరకు జిల్లాలోని 38 మండలాలతో పాటు అన్ని పురపాలక ప్రాంతా లు, నగరపాలకసంస్థ పరిధిలోని మైనారిటీ ఖవ్వాలి కళాకారులకు (ముస్లింలు) రూ.1500/-ల నుండి రూ.3,000/-ల వరకు పింఛన్లను మంజూరుచేయుటకు జి.ఓ.ఆర్.టి నెం.8, తేది08.02.2019 ప్రకారం ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కావున ప్రభుత్వం ఇచ్చే వృద్ధాప్య పింఛన్లకు అర్హులైన మైనారిటీ ఖవ్వాలి కళాకారులందరూ తమ వివరాలను ఈ నెల 7వ తేదీ సాయంత్రం 05.00గం.ల్లోగా పై తెలిపిన ఇ-మెయిల్‌కు పంపించాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు. మైనారిటీ ఖవ్వాలి కళాకారుల పింఛనుకు ఈ దిగువ అర్హతలు తప్పనిసరి అని ఆమె ఆ ప్రకటనలో స్పష్టం చేసారు. కళాకారులకు 58 ఏళ్లు పూర్తి అయిఉండాలి. ప్రొఫెషనల్ ఆర్టిస్టులు అయిఉండాలి. దారిద్ర్యరేఖకు దిగువ గలవారై ఉండాలి. కళాకారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎటువంటి పింఛనును పొందియుండరాదని ఆమె ఆ ప్రకటనలో వివరించారు.

## న్యాయస్థానం రాజకీయ పార్టీ కాదు రాజ్యాంగబద్దమైన స్వతంత్ర వ్యవస్థ

**బొబ్బిలి, వార్తావళి, జూలై 6 :** బొబ్బిలి పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త, న్యాయవాది తుమరాడ గంగాధర్ మాట్లాడుతూ ఇటీవలీ కొందరు నేతలు న్యాయవ్యవస్థను ఓ రాజకీయ పార్టిలా పరిగణించి బురదజల్లే ప్రయత్నం గూర్చి నిరసిస్తూ స్పందించారు. న్యాయవ్యవస్థ స్వతంత్ర స్వయంప్రతిపత్తి కలిగిన వ్యవస్థగా రాజ్యాంగ చట్టాల ద్వారా మాత్రమే ఏ విధమైన పక్షపాత వైఖరి అవలంభించకుండా నిర్వహించబడు తుందని, చాలా రకాల న్యాయ పరిహార మార్గాలను పేర్కుంటూ ప్రధానంగా అన్యాయానికి గురైన వ్యక్తి భారత రాజ్యాంగం ఆర్టికల్ 32 మరియు 226 ప్రకారంగా దేశపౌరుల ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లితే హక్కుల పరిహారం కోసం నేరుగా సుప్రీంకోర్టు మరియు హైకోర్టును ఆశ్రయించవచ్చునని, పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదును స్టేషన్ హౌస్ ఆఫీసర్ నిరాకరించినా, అశ్రద్ధ చేసినా నేరుగా జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయవచ్చునని, స్థానిక పోలీస్ స్టేషన్ వ్యవహారశైలి పైన నమ్మకం లేనట్లయితే సెక్షన్ 190 ప్రకారంగా సంభందిత పరిధి న్యాయస్థానంలో ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కి నేరుగా ఫిర్యాదు చేయవచ్చునని, ప్రజా ప్రయోజనాల దృష్యా రాజకీయ, సామాజిక, ఆర్థిక, పర్యావరణ, సంకేతిక లాంటి అంశాలేమైనా న్యాయంకోసం ప్రజా ప్రయేజనాల వాజ్యంగా హైకోర్టులో పిటిషన్ దాఖాలు చేయవచ్చునని, అలానే అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్స్ ద్వారా కూడా న్యాయం పొందే అవకాశాలుంటాయని వీటితో పాటుగా ఎసిబి, సిబిఐ, సిఐడి,



లాంటి ఎన్నో విభాగాలు కూడా నిరంతరాయంగా పనిచేస్తున్నాయని తెలిపారు, అలానే ఆర్టికల్ 14 ప్రకారంగా చట్టం ముందు అందరూ సమానులే కాబట్టి నేరం ఆరోపించబడిన వ్యక్తి పాలకపక్షమైనా, ప్రతిపక్షమైనా, సామాన్య వ్యక్తి అయినా చట్టాలకు అతీతులు కాదని, అలానే రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధంగా ఉన్న ఏ అంశమైనా ఆర్టికల్ 13 ప్రకారంగా ఉన్నత న్యాయస్థానాలు తమ న్యాయ విచక్షణాధికారంతో తుది నిర్ణయం తీసుకునే అధికారం ఉందని, అలానే ఆర్టికల్ 50 ప్రకారంగా కార్యనిర్వాహణశాఖ, న్యాయవ్యవస్థ వేర్వేరని కాబట్టి ప్రభుత్వ విబాగమేదైనా, రాజ్యాంగబద్దమైన పదవుల్లోనున్న వ్యక్తి అయినా సామాన్య వ్యక్తి అయినా రాజ్యాంగ సూత్రాలకు లోబడి ప్రవర్తించవల్సిందేనని కావున న్యాయస్థానాలను దుయ్యబట్టే విధానాన్ని విరమించాలని న్యాయవాదుల చట్టం- 1961 ప్రకారంగా ప్రతీ న్యాయవాది న్యాయస్థానం యెక్క అధికారిగా పరగణించవల్సిఉంది కాబట్టి పార్టీలతీతంగా ఒక న్యాయవాది హోదాలో మాట్లాడానన్నారు.

## కాంట్రాక్ట్ పద్ధతిలో స్టాఫ్ నర్సులు

**విజయనగరం, వార్తావళి, జూలై 6 :** కమిషనర్, ఎపివివిపి, విజయవాడ ఆదేశాల ప్రకారం జిల్లా వైద్య విదాన పరిషత్ ఆసుపత్రులలో స్టాఫ్ నర్స్ లు, ఫార్మసిస్ట్ గ్రేడ్-2 లను కాంటాక్టు పద్దతిలో నియమించుటకు పూర్తి సమాచారం తో నోటిఫికేషన్ ను vizianagaram.ap.gov.in లో జూన్ 30వ తేదీన పొందుపర్చడమైనదని జిల్లా ఆసుపత్రుల సేవా సమన్వయాధికారి ఎం. నాగభూషణరావు తెలిపారు. అదేవిధంగా ఔట్ సోర్సింగ్ విధానంలో 14 డి.ఇ.ఓ, ఒక రేడియోగ్రాఫర్, ఒక బయో స్టాటిషియన్, ఒక రిఫ్రాక్టియోనిస్ట్, 16 నర్సింగ్ ఆర్డర్లీ పోస్టులు జిల్లా ఎంపిక కమిటీ ద్వారా నియమించాలని ఆదేశాలు జారీచేసారన్నారు. జిల్లా ఎంపిక కమిటీ మరియు జిల్లా కలక్టరు వారి ఆదేశాల ప్రకారం మెస్సర్స్ అల్ఫా మార్కెటింగ్ సర్వీసెస్, డోర్ నెం .20-20-37, సూర్యానగర్, వార్డు నెం .20, విజయనగరం వారి ద్వారా ఔట్ సోర్సింగ్ పోస్టులు భర్తీ చేయుటకు తగు చర్యలు తీసుకొనబడుచున్నాయని, వారియొక్క మెయిల్ అడ్రస్ alfa-marketing@ reddiffmail.com తెలిపారు.

## గిరిజన ఆరోగ్యపరిరక్షణ కోసం రక్షిత మంచినీరు

**కొమరాడ, వార్తావళి, జూలై 6 :** గిరిజనుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా రాబోయే నాలుగేళ్ల కాలంలో అన్ని గిరిజన గ్రామాలు, ఆవాసాలకు తాగునీటి సౌకర్యం కల్పించడానికి కార్యచరణను రూపొందిస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి వెల్లడించారు. కొమరాడ మండలంలోని గంగిరేవువలస, ఉలిపిరి గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటా పథకాలను సోమవారం



డిప్యుటీ సిఎం పుష్ప శ్రీవాణి, వైసీపీ అరకు పార్లమెంటరీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగానే పుష్ప శ్రీవాణి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో తాము ప్రతి గిరిజన గ్రామాలను, ఆవాసాలను సందర్శించడం జరిగిందని చెప్పారు. తాము వెళ్లిన ప్రతి చోటా కూడా గిరిజనులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. కొన్ని గ్రామాల్లో ఇప్పటి దాకా తాగునీటి పథకాలే లేకపోవడం, మరి కొన్ని గ్రామాల్లో ఉన్న పథకాలు పని చేయకపోవడం, మరికొన్ని చోట్ల పథకాలు ఉన్నా అవి స్థానిక అవసరాలకు సరిపోకపోవడం లాంటి సమస్యలు ఉన్నాయని తాము గుర్తించడం జరిగిందన్నారు. తాగునీటి పథకాలు లేని చోట, ఉన్నా అవి పని చేయని ప్రాంతాల్లో గిరిజనులు రక్షిత మంచినీరు లభించక చెలమనీరు, బురదనీరు తాగి అనారోగ్యాలబారిన పడుతుంటారని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కొమరాడ మండల కన్వీనర్ ద్వారపురెడ్డి జనార్ధన్ రావు, గరుగుబిల్లి మండల కన్వీనర్ ఉరిటి రామారావు, కురుపాం ఏఎంసి ఛైర్మెన్ వెంకట్రావు, వైస్ ఛైర్మెన్ సత్యనారాయణ, సీనియర్ నాయకులు మధుసూధన్ రావు, సింహాచలం నాయుడు, శరత్ బాబు, ఆర్.డబ్ల్యు.ఎస్ డిఇఇ నాగేశ్వర్ రావు, తహశీల్దార్ ఈశ్వర్ రావు, ఎంపిడిఓ గోపాలక్రిష్ణ, ఏఓ శంకర్ రావు పాల్గొన్నారు.

## ఎస్పి సేవలు అనిర్వచనీయం



**విజయనగరం, వార్తావళి, జూలై 6 :** జిల్లాలోనూ రోజురోజుకు పెరిగిపోతున్న కరోణా కేసులతో తీవ్ర భయాందోళనలో ఉన్న పరిస్థితుల్లో జిల్లా ఎస్పి శ్రీమతి రాజకుమారి గారు కరోనా కేసులను నివారించడంలో బాగంగా నిర్విరామ కృషితో జిల్లా కేంద్రం నుంచి నలుమూలలు, సరిహద్దుల వరకూ అత్యంత పటిష్టవంతంగా చర్యలు చేపడుతూ యావత్తు పోలీసు యంత్రాంగాన్ని ముందుకు నడిపిస్తూ ప్రజల్లో చైతన్యాన్ని తీసుకువస్తూ అహర్నిశలు కృషి చేస్తున్న ఎస్పి గారికి గొప్పతనం దక్కుతుందని వారి సేవలను కొనియాడుతూ బొబ్బిలి పట్టణానికి చెందిన శ్రీరక్షా సేవా మిషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకులు న్యాయవాది తుమరాడ గంగాధర్, సంస్థ అధ్యక్షులు తుమరాడ కిశోర్ కుమార్ లు కార్యాలయంలో గౌరవప్రదంగా ఎస్పిని కలిసి వారికి పుష్పగుచ్చం అందచేసి చిరుసత్కారం చేసితిరి, కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు అచ్చిరెడ్డి, లిఫ్టింగ్ హేండ్ స్వచ్ఛంద సేవా సంస్థ( విజయనగరం) అధ్యక్షులు కండి శంకర్ పాల్గొన్నారు.

## బుబోనిక్ ప్లేగు వ్యాధి గుర్తింపు చైనా అధికారుల హెచ్చరిక!

ఇప్పటికే కరోనా మహమ్మారి ప్రపంచాన్ని తీవ్ర ఇబ్బందులు పెడుతున్న వేళ, మంగోలియాలో మరో కొత్త వైరస్ వెలుగులోకి వచ్చిందని చైనాలోని బయాన్నూర్ నగర అధికారులు హెచ్చరించారు. మంగోలియాలో బుబోనిక్ ప్లేగు వ్యాధి సోకుతోందని, 19వ శతాబ్దంలో వచ్చిన ప్లేగు వ్యాధితో పోలిస్తే, ఇది మరింత బలమైనదని చెబుతూ నగరంలో మూడో స్థాయి ప్రమాద హెచ్చరికలను జారీ చేశారు. ఈ సంవత్సరం చివరి వరకూ ఈ హెచ్చరికలు అమలులో ఉంటాయని తెలిపారు. శనివారం నాడు తూర్పు చైనా ప్రాంతంలోని మంగోలియా పరిధిలో అనుమానిత బుబోనిక్ ప్లేగు కేసులు రెండు వచ్చాయని స్థానిక హెల్త్ కమిషన్ వెబ్ సైట్ పేర్కొంది. మర్మోట్ (పందికొక్కు) మాంసం తినడం వల్ల వీరికి ఈ వ్యాధి వచ్చినట్టు గుర్తించారు. దీంతో వారితో సన్నిహితంగా మెలిగిన వారిని ఐసోలేట్ చేశారు. ఈ వ్యాధి మానవుల నుంచి మానవులకు వ్యాపిస్తుందని, ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని హెచ్చరించింది.

## డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

**విజయనగరం, వార్తావళి, జూలై 6 :** ఈరోజు జిల్లా బిజెపి కార్యాలయంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కోశాధికారి శ్రీ పాకలపాటి సన్యాసిరాజు గారు మాట్లాడుతూ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఏ కారణం కొరకు అయితే, దేశంలో ఏ మార్పు కైతే పోరాడి అసువులు బాశారో ఆ కల ఇన్నాళ్లకు నెరవేరింది అని అన్నారు. కాశ్మీర్కు ప్రత్యేక ప్రతిపత్తి కి సంబంధించి ఆర్టికల్ 370 రద్దు అవటంతో ఆయన కల నెరవేరింది అని అన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు శ్యాంప్రసాద్ ముఖర్జీ అడుగుజాడల్లో నడవాలని అన్నారు. అంకితభావం, నిస్వార్థం, క్రమశిక్షణ విషయంలో కార్యకర్తలకు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆదర్శమన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం లో ప్రతి కార్యకర్త ముందు ఉండాలన్నారు. ఈరోజు భారతీయ జనతాపార్టీ వైభవానికి, దేశమంతా విస్తరించి దేశానికి సుపరిపాలన ఇవ్వడానికి డాక్టర్




శ్యాంప్రసాద్ ముఖర్జీ చూపించిన మార్గమే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ బగ్గం రాజేష్, తీగల హరనాథ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు బూర జగ్గారావు, మండల అధ్యక్షులు కొండల శ్రీనివాస్,ఇప్పిలి గోపాలకృష్ణ. మజ్జి రమేష్, కూర్మ యాదవ్, భవాని తదితరులు పాల్గొన్నారు.

## జూనోసిస్ అంటే జంతువు నుండి మనిషికి వ్యాపించు వ్యాధి

డాక్టర్ సురేష్ రాజు



**రాజంపేట, వార్తవళి, జులై 6 :** మానవులలో అంటు వ్యాధు లు 60 శాతం జంతువుల ద్వారా వ్యాపిస్తాయని రాజం పేట ప్రాంతీయ పశు వైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్ సురేష్ రాజు అన్నారు .జులై 6 ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా సోమవారం 28 కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాధి టీకాలు వేశారు .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పెంపుడు జంతువుల ద్వారా సుమారు 200 వ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు. జోసఫ్ ఫాస్టర్ అనే బాలుడు కుక్కకాటుతో రేబిస్ వ్యాధి బారిన పడ్డాడు. శాస్త్రవేత్త లూయిస్‌పాశ్చర్ ఆ వ్యాధి నిరోధక మందును కనుగొన్నారు. ఈ మందును బాలునికి 1885 జూలై 6న ఇచ్చి కాపాడారు. ఆ రోజు జ్ఞాపకార్థమే 'అంతర్జాతీయ జూనోసిస్ డే'గా నిర్వహిస్తున్నారన్నారు .జూనోసిస్ అంటే జంతువు నుండి మనిషికి వ్యాపించు వ్యాధి అందులో అత్యంత ప్రమాదకారి రేబిస్ వ్యాధి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్,వరదయ్య,హరి పాల్గొన్నారు.

## కరోనాపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### జిల్లా ఎస్పీ బి.రాజకుమారి

**విజయనగరం, వార్తావళి, జూలై 6 :** సోమవారం ఉదయం విజయనగంలో శ్రీ పైడిమాంబ మైక్ అండ్ లైటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరోనా జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రచార వాహనాలను ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకూ కరోనా కేసులు పెరుగుతున్నందున.. ఇది మానవాళికి ఎంతో ముప్పుగా మారిందన్నారు. జిల్లాలో రెండు మూడు రోజుల నుంచి కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నందున ప్రజలు మరింత జాగ్రత్తలు పాటించాలన్నారు. అత్యవసర సమయాల్లోనే ఇండ్లలో నుంచి బయటకు రావాలని.. మాస్కులు ధరించాలని.. ఎక్కడ నిర్లక్ష్యం వహించినా నష్టపోయేది మనమేనని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బొద్దల నరసింగరావు, అధ్యక్షుడు మహంతి బంగారుబాబు, కార్యదర్శి వెంకన్న బాబు, ఇతర అసోసియేషన్ సభ్యులు, పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.





జిల్లా అటవీశాఖ అధికారి జానకీరావు ఆధ్యర్వంలో కృష్ణారాజపురం మున్సిపల్ పార్కులో సుమారు 70 మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో హరిత విజయనగరం కో.ఆర్డినేటర్ రామ్మోహన్,హరిత విజయనగరం సభ్యులు, నాని,రమేష్,రాము,గోపి రోటరీ ప్రెసిడెంట్ రవి,వార్డ్ వొలెంటర్లు, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ ప్లాంటేషన్, శానిటేషన్, అటవీశాఖ సిబ్బంది, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.
- వార్తావళి, విజయనగరం

## టెలి స్పందనకు 77 వినతులు

**విజయనగరం, వార్తావళి, జూలై 6 :** జిల్లా కలెక్టర్ చాంబరులో సోమవారం నిర్వహించిన టెలి స్పందనకు 77 వినతులు అందాయి. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్ లాల్, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, పాటు అసిస్టెంట్ కలెక్టర్ కె.సింహాచలం టెలిఫోన్ ద్వారా వినతులు స్వీకరించారు. ఈ స్పందనలో వచ్చిన వినతులను ఆయా శాఖల జిల్లా అధికారులకు పంపించి వెంటనే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.



టెలీ స్పందన కార్యక్రమంలో పాల్గొని, ప్రజల నుంచి వినతులు తీసుకుంటున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ హరి జవహర్ లాల్, అసిస్టెంట్ కలెక్టర్ కె.సింహాచలం, డిఆర్వో జె.వెంకటరావు.
- వార్తావళి, విజయనగరం



జులై 8న నిర్వహించనున్న రైతు దినోత్సవం కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న జాయింట్ కలెక్టర్ డాక్టర్ జేసీ కిశోర్ కుమార్. - వార్తావళి, విజయనగరం

# సంపాదకీయం

## గట్టి దెబ్బే

గొలుసుకట్టు పరిణామాలు ఎటు దారితీస్తాయో చెప్పలేము కానీ, 59 చైనా మొబైల్ అప్లికేషన్లను నిషేధించడంలో భారతదేశం తన చాతుర్యాన్ని ప్రదర్శించిందనే చెప్పాలి. సరిహద్దుల్లో చైనా వ్యవహరిస్తున్న తీరుపై భారత్ తీసుకున్న ప్రతీకార చర్య ఏమంత కఠినమైనదిగా కనిపించకపోయినా, శత్రువుకు మాత్రం గట్టి దెబ్బే తగిలింది. నిజానికి, సరిహద్దుల్లో జరిగినదానికీ ఈ నిషేధానికీ సాంకేతికంగా ఏ సంబంధమూ లేదు. సైబర్ స్పేస్‌లో దేశ భద్రతకు, సమాచార గోప్యతకు హాని కలిగిస్తున్నాయనే ఆరోపణపై ఆ అప్లికేషన్లను నిషేధించారు. ఏ ఇతర భౌతిక వస్తువుల దిగుమతిపైనా, వ్యాపారాల మీద చర్య తీసుకోవడానికి, లేదా అంతర్జాతీయ వేదికల మీద ఒక వ్యాజ్యం నడపడానికి ఇది అనువుగాని వేళ అని భావించిన భారత్, మరో మార్గం ద్వారా చైనాకు తన అయిష్టాన్ని, నిరసనను తెలిపిందనుకోవాలి. ఆ చర్య మరీ తీవ్రంగా కనిపించకుండా ఉండడానికి అనేక కీలకమయిన చైనా అప్లికేషన్లను, ముఖ్యంగా పేటీఎం వంటి చెల్లింపు వేదికలను, చైనా పెట్టుబడులున్న బైజూ వంటి విద్యావేదికలను నిషేధ జాబితాలో చేర్చలేదు. పరిమితమైన ప్రభావం వేయడం, లేదా నమూనా ప్రభావం వేయడం మాత్రమే భారత్ ఉద్దేశ్యంగా కనిపిస్తున్నది. అంతేకాక, జాతీయావేశంతో, ఏదో ఒక చర్య తీసుకోవాలని కోరుకుంటున్నవారిని ఎంతో కొంత సంతృప్తిపరచడం కూడా ఈ చర్య లక్ష్యం కావచ్చు. డొంకతిరుగుడు పద్ధతిలో భారత్ చర్య తీసుకున్నా, దాని భావమేమిటో స్పష్టంగానే తెలిసినందున చైనా విదేశాంగ శాఖ వెంటనే స్పందించింది. అప్లికేషన్ల నిషేధం మీద తీవ్రమైన ఆందోళనను వ్యక్తం చేస్తూ, అంతర్జాతీయ పెట్టుబడిదారుల న్యాయమైన, చట్టపరమైన హక్కులను కాపాడవలసిన బాధ్యత భారత్ మీద ఉన్నదని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి వ్యాఖ్యానించారు. ఏ దేశంలో వ్యాపారం చేస్తున్నా, ఆ దేశంలోని చట్టాలను, పద్ధతులను గౌరవించాలని మా పెట్టుబడిదారులకు చైనా ఎప్పుడూ చెబుతుందని కూడా ఆ ప్రతినిధి గుర్తుచేశారు. భారత –చైనా దేశాల మధ్య సహకారం ఇద్దరికీ లాభదాయకమైనదని, దాన్నుంచి వైదొలగడం భారత్‌కే నష్టదాయకమని ఆ ప్రతినిధి మెత్తగా హెచ్చరించారు కూడా. నిషేధానికి సంబంధించి ఇచ్చిన నోటీసుకు సంబంధిత సంస్థలు సమాధానం ఇవ్వడానికి 48 గంటల వ్యవధి ఇస్తారు. టిక్‌టాక్ సంస్థ భారతీయ ప్రతినిధి మాత్రమే ఇప్పటిదాకా బహిరంగంగా స్పందించారు. ఈ నిషేధం తాత్కాలికమేనని, తాము తమ పారదర్శకతను నిరూపించుకుని తిరిగి రంగంలోకి వస్తామని అనేక అప్లికేషన్ల సంస్థలు అంటున్నాయి కానీ, ఇది చాలా కాలం కొనసాగే ఘట్టమని పరిశీలకులు భావిస్తున్నారు. నిషేధించిన అప్లికేషన్లలో టిక్‌టాక్ తో పాటు, ఆ కోవకు చెందిన హెలో, లైకి వంటివి మరికొన్ని ఉన్నాయి. ఈ అప్లికేషన్లు సినిమాపాటల భాగాలకు లేదా, సంభాషణలకు, నేతల ప్రసంగాలలోని చమత్కారాలకు వీక్షకులే ప్రదర్శనలు ఇవ్వడానికి పనికివచ్చేవి. వీటిని ఉపయోగించడం కూడా సులువు. మహానగరాలే కాదు, చిన్న పట్టణాలు, పల్లెటూళ్ల దాకా టిక్‌టాక్ వ్యాపించింది. ఎందరినో సెలబ్రిటీలను చేసింది. దిగువ మధ్యతరగతి, నిమ్నతరగతుల వారికి కూడా 'స్క్రీన్ లైఫ్' ఇచ్చింది. అసంఖ్యాకులకు ఆదాయాన్ని కూడా కల్పించింది. టిక్‌టాక్ దాని కోవలోని అప్లికేషన్లను నిషేధించడం వల్ల నష్టపోయే భారతీయుల సంఖ్య చిన్నదేమీ కాదు. వాటికి దీటైన అప్లికేషన్లు దొరికి, వాటికి అలవాటు పడే దాకా భారతీయ సమాజంలో ఒక ముఖ్యమైన వ్యాపకానికి గండి పడినట్టే. నిజానికి సాంస్కృతికంగా టిక్‌టాక్ తరహా అప్లికేషన్లు ఎక్కువ చెరుపే చేస్తున్నాయి. అదే సమయంలో, అవి జనంలోని నిగూఢ ఆకాంక్షలను నెరవేరుస్తున్నాయి. ప్రధానిమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం సాయంత్రం చేసిన ప్రసంగంలో ఈ అప్లికేషన్లు దేశ సమగ్రతకు, సార్వభౌమాధికారానికి, భద్రతకు భంగకరమని వ్యాఖ్యానించారు. నిజానికి, ఈ అప్లికేషన్లలో వ్యక్తిగత సమాచారం కానీ, సామూహిక ధోరణుల సమాచారం కానీ, దేశరహస్యాలకు సంబంధించిన సమాచారం కానీ ప్రత్యేకంగా సేకరించే సామర్థ్యం ఏమీ లేదు. గూగుల్ వంటి బ్రౌజర్లు, మెయిలింగ్ వేదికలు వ్యక్తిగత సందేశాలలోకి కూడా జొరబడి వివరాలు సేకరిస్తాయి. అంతర్జాలాన్ని శోధించే అలవాట్లను, రీతులను, అభిరుచులను గమనిస్తూ, ఆ సమాచారాన్ని సంబంధిత వాణిజ్య సంస్థలకు విక్రయిస్తాయి. టిక్‌టాక్ వంటివి కానీ, క్లబ్ ఫ్యాక్టరీ కానీ, యుసీ బ్రౌజర్ కానీ అటువంటి ధోరణులను, క్రమాలను మాత్రమే పసిగట్టి కార్పొరేట్ రంగానికి చేరవేయగలవు.

# పరశురాముని గర్వభంగం

(మొన్నటితరువాయి)



పరశురాముడు నిర్వీర్యుడైపోయాడు. "పరశురామా! నిన్ను ఈ బాణంతో ఇప్పుడే ఇక్కడే చంపగలను. కాని, బ్రాహ్మణుడవనీ, నా గురుదేవుడు విశ్వామిత్రునికి బంధువువనీ ఆలో చిస్తున్నాను. చంపలేకపోతున్నాను. అయితే గురి పెట్టిన బాణాన్ని ఉపసంహరించకూడదు. అలాగే అది వ్యర్థం కాకూడదు. అందుకనే అడుగుతున్నాను, చెప్పు! ఈ బాణంతో నీ ఆకాశగమన సామర్థ్యాన్ని కూల్చమంటావా? లేదంటే నీ పుణ్యఫలాన్ని చీల్చమంటావా? ఈ రెంటిలో నువ్వు దేన్ని కోల్పోతావో నీ ఇష్టం, చెప్పు, త్వరగా చెప్పు." గర్జించాడు రాముడు. పరశురాముడు నోటి వెంట మాటలేదు. బొమ్మలా ఉండిపోయాడతను. క్రోధాగ్ని జ్వాలకు ప్రతిరూపం పరశురాముడు, చల్లబడి, అచేతనంగా నిలబడడం విచిత్రమనిపించింది చూసేవారికి. ఆకాశంలో దేవ, ఋషి సమూహాలు ఆ విచిత్రాన్ని చూసి ఆశ్చర్యపోయారు. కరుణాంతరంగుడు, దయామూర్తి శ్రీరాముడు, రౌద్రరూపం దాల్చడాన్ని చూసేందుకు సంబరపడ్డాడు బ్రహ్మ. చారణ, కిన్నెరగణాలతో వచ్చాడక్కడికి. అటు విష్ణువు, ఇటు విష్ణువు, ఎటు చూస్తే అటు విష్ణువు అబ్బురం, అద్భుతం అనుకున్నాడు శ్రీరామపరశురాముల్ని చూసి బ్రహ్మ. తనలో తాను, తనతో తాను విష్ణువు మాట్లాడుకున్నట్టుగా ఉంది అక్కడి దృశ్యం. బాగుందనుకున్నాడు బ్రహ్మ. అంతలో తేరుకున్నాడు పరశురాముడు.

"రామా! విష్ణుచాపానికి బాణాన్ని సంధించిన నువ్వు, ముమ్మూర్తులా విష్ణువువే! సాధారణ రాకుమారిడివి ఎంతమాత్రమూ కావు. నా అపచారాన్ని మన్నించు! నన్ను క్షమించు." అన్నాడు పరశురాముడు. అయినా ఎక్కుపెట్టిన బాణంలో బిగిని తగ్గించలేదు రాముడు. "నీ శౌర్యప్రతాపాలను నేనే కాదు, అదిగో ఆకాశంలో దేవతలూ, ఋషులూ అంతా ఆనందంగా చూస్తున్నారు. నీ చేతుల్లో నేను ఓడి పోవడం నాకు చాలా సంతోషంగా ఉంది." అన్నాడు పరశురాముడు. పట్టించుకోలేదు రాముడు. గురినే చూస్తున్నాడతను. "శ్రీరామా! ఈ భూమండలాన్నంతా నా గురువు కశ్యపునకు దానం చేశాను. దానం తీసుకుని నా గురువు, నన్ను ఈ భూమండలం మీద నిలువరాదని ఆదేశించాడు. పగలు తిరిగినా, గురువు ఆజ్ఞ ప్రకారం రాత్రివేళ భూమి మీద నేనుండకూడదు. మనోవేగంతో మహేంద్రగిరికి చేరుకోవాల్సిందే! కాబట్టి కరుణించి నా గమనశక్తిని ఛేదించకు." అన్నాడు పరశురాముడు. గమనశక్తిని ఛేదించను సరే! మరేం చెయ్యమంటావు? అన్నట్టుగా చూశాడు రాముడు. అతని చేతిలో బాణం దూసుకుపోయేందుకు సిద్ధంగా ఉంది. "ఆ బాణాన్ని నేను తపస్సుతో ఆర్జించుకున్న పుణ్యఫలాలపై ప్రయోగించి, వాటిని దగ్ధం చెయ్యి." అన్నాడు పరశురాముడు. అతను ఆ మాట అనడమే ఆలస్యం రాముని చేతిలోని బాణం ఆకాశంలోనికి రివ్వున దూసుకుపోయింది. నిప్పులు చిమ్ముకుంటూ పరశురాముడు సాధించిన పుణ్యలోకాల్లోకి ప్రవేశించింది. అతని పుణ్యఫలాన్ని దగ్ధం చేసింది. కళ్ళు చెమర్చుకున్నాడు పరశురాముడు. చేతులు జోడించి రామునికి నమస్కరించాడు. అతని చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ చేశాడు. "సెలవు" అన్నాడు. గుండెనిండుగా ఊపిరి తీసి వదిలాడు. తేలికైపోయాడు. దూదిపింజయిపోయాడు. గాలిలో తేలిపోతూ మహేంద్రగిరికేసి మరలిపోయాడు. పరశురాముని నిష్క్రమణతో సూర్యుణ్ణి ముసురుకున్న పెనుమబ్బు, ముక్కలైపోయింది. పేలికలుగా చీలిపోయింది. దాంతో చీకట్లు తొలగిపోయాయి. వెలుతురు విచ్చుకుంది. మూర్ఛపోయిన దశరథుని సైన్యం, పరివారం నిద్ర నుంచి మేల్కొన్నట్టుగా లేచి తేరుకున్నారంతా. ప్రయాణించేందుకు సిద్ధమయ్యారు. రాజాజ్ఞకోసం చూడసాగారు. అదృశ్యంగా వరుణుడు వచ్చాడక్కడికి. రాముని చేతిలోని విల్లుని అందుకున్నాడు. వెళ్ళిపోయాడు. రాముడు సాధారణ స్థితికి చేరుకున్నాడు. తనని గుచ్చి గుచ్చి చూస్తున్న వసిష్ఠాది మహర్షులకు నమస్కరించాడతను. వివశుడై ఉన్న తండ్రిని గమనించాడు. "తండ్రీ తండ్రీ" అని దశరథుణ్ణి పట్టి కుదిపాడు రాముడు. కళ్ళు తెరిచిన దశరథునితో అన్నాడిలా. "తండ్రీ! పరశురాముడు వెళ్ళిపోయాడు. మనకిక ఎలాంటి ఆటంకాలూ లేవు. మీ ఆజ్ఞకోసం పరివారం ఎదురు చూస్తోంది, చెప్పండి, అయోధ్యకు బయల్దేరుదాం."పరశురాముడు వెళ్ళిపోయాడు. రాముడు బతికే ఉన్నాడు. ఎవరికీ ఏమీ కాలేదు. దైవకృప. అంతా బాగానే ఉంది అనుకున్నాడు దశరథుడు. ఊపిరి పీల్చుకున్నాడు. రాముణ్ణి తడిమి తడిమి చూశాడు. ఎక్కడా ఎలాంటి గాయాలూ లేవు. నిబ్బరించుకున్నాడు. రాముణ్ణి గట్టిగా గుండెలకు హత్తుకున్నాడు. ముద్దుపెట్టుకున్నాడతన్ని. పరివారాన్ని చూసి, పదండన్నాడు దశరథుడు. బయల్దేరారంతా. మహారాజు కొడుకులూ, కోడళ్ళతో వస్తున్నారని అయోధ్యవాసులు తెలుసుకున్నారు. సంతోషించారంతా. రాచబాటల్ని శుభ్రం చేశారు. నీరుచల్లి, రంగవల్లులు తీర్చారు. తోరణాలు కట్టారు. పతాకాలు ఎగరేశారు. ఇళ్ళు, వీధులే కాదు, నగరం నగరం అంతా శోభాయమానం చేశారు.

(మిగతాది రేపటి సంచికలో)

## చరిత్రలో జులై 7

# మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి జయంతి



మిక్కిలినేనిగా పేరొందిన మిక్కిలినేని రాధాకృష్ణ మూర్తి (జూలై 7, 1916 – ఫిబ్రవరి 22, 2011) తెలుగు రంగస్థల, సినిమా నటులు, రచయిత. వీరు గుంటూరు జిల్లా లింగాయపాలెంలో జన్మించారు. మన జానపద కళారూపాలతో ప్రభావితులై కపిలవాయి రామనాథశాస్త్రి శిష్యులైనారు. పౌరాణిక, జానపద సాంఘిక నాటకాలలో స్త్రీ పురుష పాత్రలు ధరించారు. జాతీయ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని 5 సార్లు జైలు శిక్ష అనుభవించారు. స్వాతంత్ర్యానంతరం నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడినాడు. ప్రజానాట్యమండలి రాష్ట్ర వ్యాపిత ఉద్యమంలో ముఖ్య వ్యవస్థాపకుడిగా పనిచేశారు. తెలుగు సినిమాలలో సుమారు 400 పైగా పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలలో భిన్న విభిన్న పాత్రలు ధరించారు. ఆంధ్ర ప్రభలో 400 మంది నటీనటుల జీవితాలను 'నటరత్నాలు' శీర్షికగా వ్రాశారు. వీరి భార్య సీతారత్నం కూడా నాటకాలలో పాత్రలు ధరించారు. 1982లో ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్, కళాప్రపూర్ణ బిరుదుతో సత్కరించింది. 1949లో కేవిస్ ప్రకాశరావు దీక్షతో మొదలై బాలకృష్ణ సినిమా భైరవద్వీపం వరకూ 400లకు పైగా తెలుగు చిత్రాల్లో నటించారు. ఐదుసార్లు జైలుకు వెళ్లిన స్వాతంత్ర్యయోధుడూ–కమ్యూనిస్టు. గ్రంథాలయ, హేతువాద ఉద్యమాలలో క్రియాశీల కార్యకర్త, నాటకరంగ నటుడు, 'ఆంధ్రుల నటరత్నాలు' తదితర రచనలను చేసినవాడు, ప్రజానాట్య మండలి వ్యవస్థాపక సభ్యుడు, 'తెలుగువారి జానపద కళారూపాలు' గ్రంథ రచయిత. 'మన పగటి వేషాలు', 'ఆంధ్రుల నృత్యకళావికాసం' తదితర పరిశోధనాత్మక గ్రంథ రచయిత. ఎనభై ఏళ్లనాడు భార్యను నాటక రంగానికి పరిచయం చేసిన ప్రజా కళాకారుడు. జీవించి ఉన్న వాళ్లల్లో ఆయనతో పోల్చదగిన వారు అరుదు! గుంటూరు జిల్లా లింగాయపాలెంలో 1914 జూలై 7న జన్మించారు మిక్కిలినేని. అయినవాళ్లు నష్టజాతకుడన్నారు. ఈ నేపథ్యంలో కృష్ణా జిల్లా కోలవెన్నులో అమ్మమ్మ గారి ఇంట ఆయన బాల్యం పాదుచేసుకొంది. కపిలవాయి రామనాథ శాస్త్రి శిష్యరికంలో 'మిక్కిలినేని' ఇంటిపేరుగల వారికి గర్వకారణంగా మానులా బహుముఖంగా ఎదిగి, మంగళవారం ఫిబ్రవరి 22, 2011 తేదీన మంగళవారం తెల్లవారు సుమారు మూడు గంటలకు మిక్కిలినేని విజయవాడలో తన 95వ ఏట మరణించారు. కొన్ని రోజులుగా, మూత్ర సంబంధమైన, అనారోగ్యంతో బాధపడుతూ విజయవాడలోని ఆసుపత్రిలో మరణించారు. "మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి మరణంతో జీవించి వున్న తెలుగు సినీ కళాకారుల్లో తానే పెద్ద" అన్నారు డా. అక్కినేని నాగేశ్వరరావు. నిజమే. నాయక పాత్రలు–అనామక పాత్రలు అనే సినీ కొలమానంతో 'అక్కినేని ఎక్కాల్సిన మెట్లూ–మిక్కిలినేని దిగాల్సిన మెట్లూ లేవు' అనే వాడుకలోని చమత్కారమూ నిజమే. మిక్కిలినేని వంటి నూనూగు మీసాల కుర్రాళ్లను అప్పటి సంక్షుభిత సమాజం రాటుదేల్చింది. అంతర్జాతీ యంగా ఫాసిస్టులకు, దేశీయంగా బ్రిటిష్–నైజాం నియం తృత్వానికి, ఆంధ్ర ప్రాంతంలో జమీందారీల అణచివేతకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ రూపొందించిన కళాసైన్యం ప్రజానాట్యమండలి. ఆ వాతావరణంలో భార్య సీతారత్నాన్ని మిక్కిలినేని నాటక రంగానికి పరిచయం చేశారు. ఏడు దశాబ్దాల క్రితం ఎంతటి ముందడుగో! పల్నాటియుద్ధం–బొబ్బిలియుద్ధం–కాటమరాజు కథ తదితర 30 చారిత్రక–జానపద కళారూపాల ద్వారా ప్రజలను సమీకరించిన ప్రజానాట్య మండలి 1940లలో నిషేధానికి గురైంది. ఫలితంగా కొందరు సినీరంగాన్ని ఆశ్రయించారు. వారిలో కేబీ తిలక్, తాతినేని ప్రకాశరావు, గరికపాటి రాజారావు, సుంకర సత్యనారాయణ, వాసిరెడ్డి భాస్కరరావు, తమ్మారెడ్డి కృష్ణమూర్తి, సి.మోహనదాసు, టి.చలపతిరావు, వి.మధుసూదనరావు, మిక్కిలినేని రాధాకృష్ణ మూర్తి వంటి ముఖ్యులున్నారు. వీరిలో నాటకరంగం నేపథ్యంగా సినీనటులు, దర్శకులు, సాంకేతిక నిపుణులు ఎందరో ఉన్నారు.

# మారిన మల్లయ్య




అనగనగా ఒక ఊరిలో మల్లయ్య అనే యువకుడు ఉండేవాడు. అతడు చాలా బద్దకస్తుడు. తల్లిదండ్రులు ఎంత చెప్పినా ఏ పని చేయటానికి ఇష్ట పడే వాడు కాదు. అలా ఎప్పుడూ ఖాళీగా ఉండటంతో మల్లయ్యను ఊరి లోని వారంతా సోమరిపోతు అని ఎగతాళి చేసేవారు. ఈ మాటలు తల్లిదండ్రుల చెవిన పడ్డాయి. వారు చాలా బాధపడ్డారు. ఎలాగైనా మల్లయ్యనుఏదో ఒక పనిలో పెట్టాలని గట్టిగా నిర్ణయించుకున్నారు. ఒకరోజు మల్లయ్యను పిలిచి "నువ్వు పని చేయకుండా ఇలా ఎంత కాలం ఉంటావు? మేము ఉన్నంత కాలం ఏదో విధంగా నిన్ను పోషిస్తాం. మేము పెద్దవాళ్లం. వయసు మీద పడుతోంది. కొంతకాలానికి మేము చని పోక తప్పదు. ఆ తర్వాత నువ్వు ఎలా బతుకుతావు? ప్రతి మనిషీ బతకటానికి ఏదో ఒక పని చేసుకోవాలి. లేకపోతే బతకలేరు. నువ్వు కూడా ఏదో ఒక పని చేసుకో" అని నచ్చచెప్పారు. తల్లిదండ్రుల ఒత్తిడితో మల్లయ్య "సరే మీరే చెప్పండి ఏం పని చేయాలో " అని అడిగాడు. "అడవికి వెళ్లి కట్టెలు తీసుకురా" అని చెప్పారు అతడి తల్లిదండ్రులు. మల్లయ్య ఒక రోజు ఉదయాన్నే లేచి కట్టెల కోసం అడవికి వెళ్లాడు. కొంతసేపు అడవిలో అటూ ఇటూ తిరిగాడు. పని అలవాటు లేని మల్లయ్యకు కట్టెలను ఎలా కొట్టాలో తెలియలేదు. ఒక చెట్టు కింద కూర్చొని ఆలోచించసాగాడు. చల్లటి గాలికి అతడికి నిద్ర ముంచుకు వచ్చింది. అక్కడే పడుకున్నాడు. కొంతసేపటికి అతడు ఉన్న చోట చెట్టు నీడ పోయి ఎండ వచ్చింది. కానీ మల్లయ్య ఉన్న చోటనే ఉండిపోయాడు. ఎండ వచ్చి మీద పడుతున్నా కూడా అక్కడ నుంచి కదలకుండా బద్దకంగా ఉండిపోయి "ఎండను తెచ్చిన సూర్యుడే తిరిగి నీడను ఇవ్వకపోతాడా?' అనుకుంటూ ఎదురు చూశాడు. కొంతసేపటికి ఒక సింహం తన వైపునకు రావడాన్ని మారిన మల్లయ్య అనగనగా ఒక ఊరిలో మల్లయ్య అనే యువకుడు ఉండేవాడు. అతడు చాలా బద్దకస్తుడు. తల్లిదండ్రులు ఎంత చెప్పినా ఏ పని చేయటానికి ఇష్ట పడే వాడు కాదు. అలా ఎప్పుడూ ఖాళీగా ఉండటంతో మల్లయ్యను ఊరి లోని వారంతా సోమరిపోతు అని ఎగతాళి చేసేవారు. ఈ మాటలు తల్లిదండ్రుల చెవిన పడ్డాయి. వారు చాలా బాధపడ్డారు. ఎలాగైనా మల్లయ్యను ఏదో ఒక పనిలో పెట్టాలని గట్టిగా నిర్ణయించుకున్నారు. ఒకరోజు మల్లయ్యను పిలిచి "నువ్వు పని చేయకుండా ఇలా ఎంత కాలం ఉంటావు? మేము ఉన్నంత కాలం ఏదో విధంగా నిన్ను పోషిస్తాం. మేము పెద్దవాళ్లం. వయసు మీద పడుతోంది. కొంతకాలానికి మేము చని పోక తప్పదు. ఆ తర్వాత నువ్వు ఎలా బతుకుతావు? ప్రతి మనిషీ బతక టానికి ఏదో ఒక పని చేసుకోవాలి. లేకపోతే బతకలేరు. నువ్వు కూడా ఏదో ఒక పని చేసుకో" అని నచ్చచెప్పారు. తల్లిదండ్రుల ఒత్తిడితో మల్లయ్య "సరే మీరే చెప్పండి ఏం పని చేయాలో " అని అడిగాడు. "అడవికి వెళ్లి కట్టెలు తీసుకురా" అని చెప్పారు అతడి తల్లిదండ్రులు. మల్లయ్య ఒక రోజు ఉదయాన్నే లేచి కట్టెల కోసం అడవికి వెళ్లాడు. కొంతసేపు అడవిలో అటూ ఇటూ తిరిగాడు. పని అలవాటు లేని మల్ల య్యకు కట్టెలను ఎలా కొట్టాలో తెలియలేదు. ఒక చెట్టు కింద కూర్చొని ఆలోచించసాగాడు. చల్లటి గాలికి అతడికి నిద్ర ముంచుకు వచ్చింది. అక్కడే పడుకున్నాడు. కొంతసేపటికి అతడు ఉన్న చోట చెట్టు నీడ పోయి ఎండ వచ్చింది. కానీ మల్లయ్య ఉన్న చోటనే ఉండిపోయాడు. ఎండ వచ్చి మీద పడుతున్నా కూడా అక్కడ నుంచి కదలకుండా బద్దకంగా ఉండిపోయి "ఎండను తెచ్చిన సూర్యుడే తిరిగి నీడను ఇవ్వకపోతాడా?' అనుకుంటూ ఎదురు చూశాడు. కొంతసేపటికి ఒక సింహం తన వైపునకు రావడాన్నిగమనించాడు. మల్లయ్య. కానీ అప్పుడు కూడా లేవలేదు ఆబద్దకస్తుడు. "సింహం నా మీదకు ఎందుకొస్తుంది, పక్క నుంచి పోతుందిలే" అనుకుంటూ అలాగే ఉండిపోయాడు. అప్పుడే అటువైపుగా వస్తున్న వేటగాడు... మల్లయ్య మీదకు సింహం రావడాన్ని గమనించాడు. వెంటనే తన వద్దనున్న తుపాకీతో గాలి లోకి కాల్చి సింహాన్ని పారిపోయేటట్లు చేసి మల్లయ్యను సింహం బారి నుంచి కాపాడాడు. బుద్ధి తెచ్చుకున్న మల్లయ్య 'ఇంకెప్పుడూ బద్దకాన్ని దరిచేరనీయకూడదు' అనుకుని ఆ వేటగాడికి కృతజ్ఞతలు తెలిపాడు. అలాగే కట్టెలను ఎలా కొట్టాలని అతడినే అడిగి తెలుసుకుని, అడవి నుంచి కట్టలు తీసుకుని ఇంటికెళ్లాడు. జరిగింది తల్లిదండ్రులకు చెప్పి తాను ఇక నుంచి అందరిలాగే పని చేసుకుంటానని చెప్పాడు. మల్లయ్యలో వచ్చిన మార్పుకు తల్లిదండ్రులు సంతోషించారు.

# శాకాహారులకు ప్రోటీన్లు అందేదెలా?



**ప్రశ్న:** వెజిటేరియన్ ఆహారం మాత్రమే తీసుకోవడం వల్ల ప్రొటీన్స్ లోపం ఏర్పడుతుందా? ప్రస్తుత పరిస్థితిలో రోగనిరోధక శక్తి పెరగడానికి ప్రోటీన్స్ అవసరం అని చెబుతున్నారు కదా! మాంసాహారం తీసుకోవడం తప్పనిసరా? శాకాహారంతో ప్రోటీన్స్ అందవా? వివరించండి.

**డాక్టర్ సమాధానం:** రోగనిరోధక శక్తి పెరగడానికి ప్రొటీన్స్ బాగా ఉపయోగపడతాయి. మనదేశంలో మాంసాహారం తీసుకునే వారి సంఖ్య చాలా తక్కువ. శాకాహారులే ఎక్కువ. వెజిటేరియన్ ఫుడ్‌లోనూ ప్రొటీన్స్ లభిస్తాయి. పప్పు దినుసుల్లో 25 శాతం వరకు ప్రొటీన్స్ ఉంటాయి. కాబట్టి శాకాహారులు ప్రతిరోజూ ఆహారంలో పప్పు దినుసులు



ఉండేలా చూసుకోవాలి. ఉదయం అల్పాహారంలో ఇడ్లీ/దోశె, మధ్యాహ్నం, సాయంత్రం భోజనాల్లో కూడా పప్పు దినుసులు ఉండేలా ప్లాన్ చేసుకోవాలి. ఒక పూట ఆకుకూర పప్పు ఉంటే మరోపూట పొట్టు తీయని పప్పుదినుసులతో కాయగూరలు కలిపి వండుకోవాలి. ఈ విధంగా ఆహారంలో పప్పు దినుసులను భాగంగా చేసుకుంటే ప్రొటీన్ లోపం ఏర్పడకుండా ఉంటుంది.

**పప్పు వల్ల ఏర్పడే గ్యాస్ నివారణ ఎలా?**


పప్పు తింటే గ్యాస్ సమస్య వస్తుందని చాలా మంది దూరంగా ఉంటారు. అలాంటి వారు మొలకలను ఆహారంలో భాగంగా చేసుకోవచ్చు. పప్పును రాత్రి నానబెట్టి పగలు ఉపయోగించడం వల్ల గ్యాస్ సమస్య రాకుండా చూసుకోవచ్చు. నిమ్మరసం పిండుకోవడం వల్ల కూడా గ్యాస్ సమస్యను కొంతవరకు తగ్గించుకోవచ్చు. పండ్లు, ఆకుకూరలు, కాయగూరలు సమపాళ్లలో తీసుకుంటే గ్యాస్ సమస్య ఏర్పడదు.

**ప్రొటీన్స్ అధికంగా లభించేవి**

సోయాలో 40 శాతం ప్రొటీన్స్ ఉంటాయి. వారంలో రెండు మూడుసార్లు సోయా ఉత్పత్తులను తీసుకోవచ్చు. సోయా పాలు, సోయా పనీర్ లాంటివి తీసుకుంటే ఫలితం ఉంటుంది. సప్లిమెంట్ల రూపంలో శాకాహార ప్రొటీన్స్ దొరకుతాయి. వాటిని ఒక పద్ధతి ప్రకారం, మోతాదు ప్రకారం వాడుకోవచ్చు. ప్రొటీన్స్ మనకు ఎన్నో రకాల పనులు చేసి పెడతాయి. హార్మోన్స్ సమతుల్యత, కణాల ఉత్పత్తి, హీమోగ్లోబిన్ శాతం, ఎంజైమ్స్ తయారీ, కండరాల బలోపేతం, శరీరాన్ని రిపేర్ చేసుకోవడం వంటి పనులన్నింటికీ ప్రొటీన్స్ అవసరం. కాబట్టి ఆహారంలో ప్రొటీన్ లోపం లేకుండా చూసుకోవాలి.

### కర్ణాటక సంగీత జగద్విఖ్యాతి, మేరునగధీరులు,

మధురగాన పుంభావ సరస్వతి,
అపర త్యాగరాజు,
సంగీతస్రష్ట,
పలు వాయిద్య కారులు,
నటకీర్తిశేఖరులు,
పలు కీర్తనా స్వరకర్త,
సాహితీవేత్త,
నిరంతరవిద్యార్థి.,
సరస్వతీ పుత్రులు,
అపర గానయోగి,
మ్యూజిక్ థెరపీ ప్రయోగకర్త,
నేపథ్యగాయకులు,
ఉత్తమ సంగీత దర్శకులు,
నృత్య కళాశాలాధ్యక్షులు,
మ్యూజిక్ ప్రొడ్యూసర్,
విశేషసంగీత సేవకులు,
పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్,
అవార్డులగ్రహీత,
తిరుమల, తిరుపతిఆస్థానసంగీత విద్వాంసులు.,
శృంగేరీపీఠాస్థాన సంగీత విద్వాంసులు,
ఇందిరా ప్రియదర్శినీయవార్డు గ్రహీత,
సంగీత నాటకాకాడమీ యవార్డు గ్రహీత,
గోల్డెన్ జుబ్లీయవార్డు గ్రహీత,
గాంధీ మెమోరియలవార్డు గ్రహీత,
సంగీత కళానిధి, నాదజ్యోతి, గానకౌస్తుభావార్డుల గ్రహీత,
ముప్పదివేలసంగీతకచేరీ కర్త.,
ఎనిమిది దశకాల సంగీతాంబుధీ లోలురు,
అజరామరులు,
మంగళంపల్లి బాలమురళీకృష్ణ వరేణ్యులు,
(శత సహస్రవందనాలతో)



– మల్లాది సోమేశ్వర శర్మ, 9603995769

## భవిష్యతరాలకు ప్రాణ వాయువు అందించాలి



**శ్రీకాకుళం, వార్తావళి, జూలై 6:** భవిష్యతరాలకు ప్రాణ వాయువు అందించడమే సమాజం ముందున్న గొప్ప విషయమని శ్రీకాకుళం నగర పాలక సంస్థ కమీషనర్ పి.నల్లనయ్య అన్నారు. మొక్కలు విరివిగా నాటడం వలన ప్రాణ వాయువు సంపాదించగలమని పేర్కొన్నారు. ఆది వారం ఉదయం ఆర్ట్స్ కళాశాల మైదానంలో అటవీ శాఖ, స్టార్ వాకర్స్ క్లబ్ సంయుక్తంగా వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కమీషనర్ నల్లనయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లనయ్య మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవలసిన సమయం ఆసన్నమైందన్నారు. కాలుష్యం విపరీతంగా పెరగడం వలన ప్రాణవాయువును పూర్తి స్థాయిలో పొందే పరిస్థితి లేకపోతుందని, భవిష్య తరాలకు ఇది మరింత ముప్పుగా పరిణమిస్తుందని అన్నారు. భవిష్య తరాలకు మంచి ఆరోగ్యకర సమాజం అందించాలని అందుకు ముఖ్యంగా మొక్కలు పెద్ద ఎత్తున నాటి ప్రాణ వాయువుకు కొరత లేకుండా చూడాలన్నారు. అడవుల శాతం కనీసం 23 శాతం ఉండాలని చెప్పారు. కాలుష్యం కోరల్లో చిక్కుకుంటున్నామని, భూతాపానికి గురి అవుతున్నామని భవిష్యత్తుకు ఇది మరింత ప్రమాదకరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ విజ్ఞతతో ఉండాలని, భూమి, ఆకాశం, నీరు వంటి ప్రకృతి వనరులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసంబంధాల అధికారి ఎల్.రమేష్, భారత ఆహార సంస్థ మేనేజర్ ఏ.వి.రమణ, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా.నారాయణ రావు, అటవీ శాఖ రేంజ్ అధికారి పాలవలస గోపాల నాయుడు, సెక్షన్ అధికార్లు టి.వి.రమణ మూర్తి, హరిబాబు., అమరాన్ బ్యాటరీ డీలర్ బి.వి.రవిశంకర్, న్యాయవాది బాలమురళీ కృష్ణ, బాక్సింగు కోచ్ ఉమ, స్టార్ వాకర్స్ క్లబ్ మాజీ గవర్నర్ కె.వి.రమణ మూర్తి, మల్లేశ్వర రావు, ఐ.కె.రావు, కొంక్యాణ వేణుగోపాల రావు, వావిలాల జగన్నాథం నాయుడు, జోగి నాయుడు, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.



కడప నగర 3జోన్ నందు మాస్టర్ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ప్రధాన సమస్యలు కుప్పల్ ఎత్తుకోవడానికి టబులు తోపుడు బండు తోటూాలు రేకులుమరి ఇతర పరికరాలు ఇవ్వాలి అని చెప్పి చెప్పి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు అనుబంధం కడప నగర కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నగర వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుపాటి శ్రీరామ్, జోన్ కమిటీ సభ్యులు ధరణి,పెంచలమ్మ, హేమలత, సూర్యనారాయణ,జి.శీనువాసులు, నాగకుమర్, నాగరత్నం,హరి, మరియు కార్మికులు పాల్గొన్నారు అభినందనలతో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు అనుబంధం కడప నగర కమిటీ. – వార్తావళి, కడప

## నేటి యువతకు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిదాయకం



**విజయనగరం, వార్తావళి, జూలై 6:** అల్లూరి సీతారామరాజు 123వ జయంతి సందర్భంగా స్థానిక అమర్ భవన్ లో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టీ. జీవన్, ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. నాగభూషణ్ ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా అందరూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర పోరాటంలో దక్షిణ భారతదేశంలో అల్లూరి పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. భారత దేశ స్వాతంత్ర్యం కోసం సీతారామ రాజు ప్రాణత్యాగం చేస్తే ఈరోజు స్వాతంత్ర్య ఉద్యమ ఫలాలు రాజకీయ పెత్తం దారులు మాత్రమే మే అనుభవిస్తున్నారని ఆయన ఆశయ సాధన కొరకు విద్యార్థి యువత ఉద్యమించాలన్నారు. మన్యం ప్రజలకి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అందించి వారి గుండెల్లో అల్లూరి సీతారామరాజు ఆరాధ్యుడయ్యారన్నారు. బ్రిటీషోళ్ళకి సింహస్వప్నం అల్లూరి అని అన్నారు. గిరిజనుల ఆశాజ్యోతి అల్లూరి అని ప్రశంసించారు. అలాగే విజయనగరం జిల్లా కేంద్రంలో అల్లూరి విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న నేపధ్యంలో ఉత్తరాంధ్ర జిల్లాలతో ఆయనకున్న అనుబంధానికి నిదర్శనంగ ఏదొక జిల్లాకు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాలని అశోక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు తుమ్మి అప్పలరాజు దొర, సిపిఐ విజయనగరం నియోజకవర్గ సమితి సభ్యులు రంగరాజు, ఎ. రాములు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బి. వాసు, విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ ఇబ్రహీం పాల్గొన్నారు.

# పెంపుడు జంతువుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

## జిల్లా కలెక్టర్ డా.హరిజవహర్ లాల్



**విజయనగరం, వార్తావళి, జూలై 6:** పెంపుడు జంతువుల ఆరోగ్యం కాపాడటం ద్వారా వాటి నుండి యజమానులకు, ఇతర వ్యక్తులకు వ్యాధులు సంక్రమించకుండా నిరోధించవచ్చని జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్ లాల్ అన్నారు. ఇళ్లలో జంతువులను పెంచే వారంతా వాటి ఆరోగ్యంపై శ్రద్ధచూపడం అవసరమని పేర్కొన్నారు. జూలై 6న ప్రపంచ జునోసిస్ దినోత్సవం సందర్భంగా జంతువుల నుండి సంక్రమించే వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించే నిమిత్తం పశుసంవర్ధక శాఖ రూపొందించిన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జంతువులను పెంచే వారికి వాటి పెంపకం, వాటికి సంక్రమించే వ్యాధులు, పెంపుడు జంతువుల ద్వారా మనకు సంక్రమించే వ్యాధుల పట్ల తగిన అవగాహన కలిగి వుంటూ సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించడం వంటి చర్యల ద్వారా పెంపుడు జంతువులు వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు వహించాల్సి వుందన్నారు. జునోసిస్ దినోత్సవం సందర్భంగా జంతువులకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని కోట వెనుకన వున్న బహుళార్ధ పశు వైద్య కేంద్రంలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు టీకాలు వేస్తారని తెలిపారు. ఈ సౌకర్యాన్ని పెంపుడు జంతువుల యజమానులు వినియో గించుకొని వాటి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని కోరారు.

# 104, 108 అంబులెన్సులు ప్రారంభం



**విజయనగరం, వార్తావళి, జూలై 6:** ప్రజలకు ఆరోగ్య బరోసా కల్పిస్తూ, 104, 108 ను ఆధునికరించడం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజారోగ్యం పట్ల చిత్తశుద్ధికి నిదర్శనమని విజయనగరం నియోజకవర్గ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. శనివారం సాయంత్రం తన నివాసం వద్ద విజయనగరం నియోజకవర్గానికి సంబంధించి కేటాయించిన 104, 108 అంబులెన్సులను ఎమ్మెల్యే కోలగట్ల జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి మానస పుత్రిక అయిన 104 , 108 వల్ల ప్రజలకు ఆరోగ్య భరోసా లభించేది అన్నారు. చంద్రబాబు హయాంలో నామమాత్రంగా సేవలందించి, వాహనాలు శిథిలావస్థకు చేరిన పట్టించుకోని పరిస్థితి అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వాహనాల రూపురేఖలను మార్చి, అత్యాధునిక వసతులతో కూడిన వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చారన్నారు. అత్యవసర పరిస్థితులలో ప్రజలు 104,108 వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక అధ్యక్షులు ఆసాపు వేణు, మండల పార్టీ అధ్యక్షులు మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ నడిపిన శ్రీనివాసరావు,పార్టీ నాయకులు మరియు జోన్ల ఇన్చార్జులు ఎస్ వి వి రాజేష్, కెవి వి కృష్ణారావు, డాక్టర్ వి ఎస్ ప్రసాద్, సంఘం రెడ్డి బంగారు నాయుడు, బోధన అప్పారావు, ముద్దాడ మధు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్రెడ్డి గురుమూర్తి, గుజ్జల నారాయణరావు, ఎడ్ల రాజేష్ ఉన్నారు.

## పురోహితులకు చేయూత : ఆడారి కుమారస్వామి



**అనకాపల్లి, వార్తావళి, జూలై 6:** వినాయక ఉత్సవ సామూహిక నిమజ్జనోత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు ఆడారి కుమారస్వామి ఉపాధ్యక్షులు మందపాటి జానకి రామ రాజు, కొణతాల మురళీకృష్ణ కాంద్రేగుల శ్రీరామ్, కడలి శ్రీరామ్మూర్తి, ఆధ్వర్యంలో నాలుగు రోడ్ల జంక్షన్ లో గల వినాయక దేవాలయం ప్రధాన అర్చకులు నాగబాబు కి కరోనా వైరస్ వల్ల దేవాలయాల ఆర్థిక పరిస్థితి దృష్టిలో పెట్టుకొని పురోహితులు ఒక నెలకు సరిపడా బియ్యము, కిరాణా సరుకులు ఆడారి కుమారస్వామి ఆర్థిక నిధులతోపంపిణీ చేయడం జరిగింది. అనంతరం కమిటీ చైర్మన్ ఆడారి. కుమార్ స్వామి మాట్లాడుతూ హిందూ సాంప్రదాయాలు కాపాడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కొన్ని దేవాలయాలు ఎంపిక చేసి దశలవారీగా పురోహితులను ఆదుకోవడం జరుగుతుంది ఇప్పటికీ 16 దేవాలయాల పురోహితులను ఆదుకోవడం జరిగింది త్వరలో మరికొన్ని దేవాలయాల పురోహితులను ఆకలితో ఇబ్బంది పడుతున్నా వారిని తమ శక్తి కొలది ఆదుకుంటామని ఆడారి కుమారస్వామి తెలిపిరి ఈ కార్యక్రమంలో మ్నెల్లి. రమణ బాబు, కొమ్మూజు రమేష్. కొణతాల హరినాద్ బాబు. కే ఎన్ నాయుడు కొడుకుల శ్రీకాంత్ వానపల్లి శ్రీను ఆడారి శ్రీను, బొడ్డేడ ఈశ్వర్, జి. నూకరాజు పెంటకోట వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్ పాజిటివ్ కేసుల కాంటాక్టులు గుర్తించాలి



**శ్రీకాకుళం, వార్తావళి, జూలై 6:** కోవిడ్ పాజిటివ్ కేసుల కాంటాక్టులను (పాజిటివ్ వచ్చిన వారితో కలసిన వ్యక్తులు) గుర్తించడంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె నివాస్ అన్నారు. ఆది వారం శ్రీకాకుళం మండలం పాత్రునివలస క్వారంటీన్ కేంద్రం, పలాస, ఇచ్ఛాపురం కంటైన్మెంటు జోన్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పాజిటివ్ కేసుల ప్రైమరీ, సెకండరీ కేసులను గుర్తించడం అత్యంత అవసరమన్నారు. గుర్తించడంలో ఆలస్యం చేసినా, నిర్లక్ష్యం వహించినా సామాజిక వ్యాప్తి అతి త్వరగా జరిగే అవకాశం ఉంటుందని చెప్పారు. కాంటాక్టులను త్వరితగతిన గుర్తించాలని తద్వారా వారి నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించవచ్చని తెలిపారు. క్వారంటీన్ కేంద్రాల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నాణ్యమైన ఆహారం, నీరు అందించడంతోపాటు పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. కంటైన్మెంటు జోన్లలో ప్రజలు సూచనలను పక్కాగా పాటించాలని ఆయన పేర్కొన్నారు. నిత్యావసరాలు, తాగు నీరు, పాలు, పెరుగు వంటి పదార్ధాలు అందేటట్లు చూడాలని ఆయన అన్నారు. కంటైన్మెంటు జోన్లలో ప్రతి ఒక్కరి నమూనా సేకరించి పరీక్షించాలని ఆదేశించారు. జిల్లాలో కేసులు పెరుగుతున్నాయని ప్రజలు గమనించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ సొంతంగా జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో అత్యధికంగా నమూనాలు సేకరిస్తున్నామని ఆయన చెప్పారు. ప్రజలు కరోనా వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపరాదని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారులు ఎం.వి.రమణ, ఐ.కిషోర్, అదనపు డి.ఎం.హెచ్.ఓ డా.బి.జగన్నాథ రావు, తహశీల్దార్లు, మునిసిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ జిల్లా 3020 గవర్నర్‌గా సతీష్‌బాబు ప్రమాణ స్వీకారం



**విశాఖపట్నం, వార్తావళి, జూలై 6:** శ్రీకాకుళం నుంచి క్రిష్ణా వరకు విస్తరించియున్న ఆరు రెవెన్యూ జిల్లాలు కలిసియున్న రోటరీ 3020 జిల్లాకి నూతన గవర్నర్ గా ముత్తవరపు సతీష్ బాబు ప్రమాణస్వీకారం చేశారు. ఆదివారం ఉదయం, విజయవాడ బందర్ రోడ్ లోని హెూటల్ తాజ్ వివాంతలో జరిగిన కార్యక్రమంలో సతీష్ బాబు మాట్లాడుతూ రోటరీ ఇంటర్నేషనల్ దిశానిర్దేశాలమేరకు పోలియో నివారణకై తమ పోరాటం మరింత తీవ్రం చేసి సుమారు రెండున్నర కోట్లు, భవిష్యనిధి కై సుమారు మూడు కోట్లు, వార్షిక నిధి కై సుమారు రెండు కోట్లు వెరసి మొత్తంగా 8 కోట్ల రూపాయలు రోటరీ ఫౌండేషన్‌కి ఈ ఏడాది అందజేస్తామని తెలిపారు. కరోన లాంటి విపత్తులను ఎదుర్కొనుటకై మరిన్ని రోటరీ బ్లడ్ బ్యాంకులను, కిడ్నీ రోగగ్రస్తులను ఆదుకొనటానికి డయాలసిస్ సెంటర్లను రోటరీ జిల్లా వ్యాప్తంగా పెడుతున్నామని తెలిపారు. దిగువ మధ్యతరగతి, వృద్ధులు మరియు పేద వారికి నెల వారీ సరుకులు ఏర్పాటు చేస్తున్నామని, విద్య, వైద్యం, వైద్య పరికరాల ఏర్పాటు, త్రాగు నీరు, ప్రజా మూత్ర శాలలు, అందరికీ ఆరోగ్యం లాంటి మరెన్నో సేవా కార్యక్రమాలతో రోటరీ ఫలాలను ప్రజలకు అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం రోటరీ జిల్లా 3020 లో ఉన్న 4200 సభ్యుల సంఖ్యను 5000 చేసేందుకు క్రిషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ జిల్లా 3020 ముఖ్య సలహాదారు శ్యాం మొవ్వా, పూర్వ జిల్లా గవర్నర్ వీరభద్రారెడ్డి, గవర్నర్ సతీష్ బాబు సతీమణి మహతి, కిషన్, జి.యెస్.ఆర్ పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం



**విశాఖపట్నం, వార్తావళి, జూలై 6:** నేడు శ్రీ అల్లూరి సీతారామరాజు 123 వ జయంతిని పురస్కరించుకుని "సేవాభారతి" ఆద్వర్యంలో రక్త దాన సిబిరాన్ని "సేవాభారతి" చైర్మన్ మురళి మహేష్ రాజు మరియు బి. శివాజీ గార్ల ఆధ్వర్యంలో బీచ్ రోడ్ వద్ద గల అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద ఈరోజు ఉదయం 7.30 ని. లకు రోటరీ బ్లడ్ బ్యాంకు వారు రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బి జె పి శాసన మండలి సభ్యులు పి. వి. ఎన్. మాధవ్ విచ్చేసి రక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు. అనంతరం మాధవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం వలన ప్రాణాపాయ స్థితిలో వున్నా వారికి ఎంతో సహాయం చేసిన వారవుతారని రక్తదానం చేయడం వలన ఆరోగ్యంతో పటు కొత్త రక్తకణాలు ఉత్పత్తి అవుతాయని అన్నారు. దీని వలన రక్తదానం చేసినవారి ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందన్నారు. నగరంలో అనేక ఆసుపత్రులున్నాయని, వాటిలో అత్యవసరంగా రక్తం కావలసిన వారు చాల ఇబ్బందులు పడతున్నారని అన్నారు. అటువంటి వారికీ రక్తం సరఫరా చేయడం ద్వారా వారి ప్రాణాలను నిలబెట్టవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ యూత్ సౌత్ ఇండియా ఫెడరేషన్ అధ్యక్షులు సి. హెచ్. వేంకటపతి రాజు (పెదబాబు), బ్లడ్ బ్యాంకు చైర్మన్ జి. ఎస్. రాజు, బ్లడ్ బ్యాంకు కార్యదర్శి జి. రాంబాబు, రోటరీ విశాఖ పోర్ట్ సిటీ అధ్యక్షులు కెప్టెన్ ఆర్. ఎస్. కాళీ ప్రసాద్, రోటరీ విశాఖ పోర్ట్ సిటీ కార్యదర్శి విఠల్ ప్రసాద్, రోటరీ విశాఖ పోర్ట్ సిటి ప్రెసిడెంట్ ఎలక్ట్ డివి వర్మ, సేవాభారతి మెంబర్లు మురళిజనార్దన్ రాజు, వివేకానంద ట్రస్ట్ డా. తిరుపతిరాజు పాల్గొన్నారు.

# బీసీలను అణచివేతకు గురి చేస్తోన్న వైసీపీ ప్రభుత్వం



**కడప, వార్తావళి, జూలై 6:** కడప అసెంబ్లీ తెదేపా ఇంచార్జ్ వీ.ఎస్.అమీర్ బాబు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ నడకుదిటి నరసింహా రావు గారు సుమారుగా మూడు దశాబ్దాల రాజకీయ కుటుంబం. టీడీపీలో సీనియర్ నాయకుడు. మచిలీపట్నం ఎమ్మెల్యేగా, మంత్రిగా రాష్ట్రానికి ఎనలేని సేవలందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బడుగు, బలహీన వర్గాల్లో నడకుదిటి నరసింహా రావు గారు తెలియని వ్యక్తి లేడు. ఆ కుటుంబం మేనల్లుడు ,అల్లుడు కొల్లు రవీంద్ర గారు... కృష్ణా జిల్లా టీడీపీ తెలుగు యువత అధ్యక్షుడుగా, మచిలీపట్నం ఎమ్మెల్యేగా ,ఎక్సైజ్ శాఖా మంత్రిగా, బీసీ సంక్షేమ శాఖా మంత్రిగా, స్పోర్ట్స్ అండ్ యూత్ డెవలప్మెంట్, లా డిపార్ట్మెంట్ ను కూడా సమర్థవంతంగా చిన్న వయసులోనే నిర్వహించి ఎటువంటి ఆరోపణలు, మచ్చ లేని నాయకుడు. రాజకీయ కక్షతో తాడేపల్లి రాజ ప్రాసాదంలో గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కనుసన్నల్లో, సజ్జల రామకృష్ణ రెడ్డి స్క్రిప్టుతో మరో బీసీ నేత, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర గారిని అరెస్టు చేయడాన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. తెలుగుదేశంలో మరో కీలక బీసీ మాజీ మంత్రి కొల్లు రవీంద్ర గారు వైకాపా అక్రమాలపైనా, ఇళ్ల కేటాయింపుపైనా శాంతియుత నిరసన సాగిస్తున్నారు. సర్కారు అరాచకాన్ని అడ్డుకుంటున్నారు. మంత్రి పేర్ని నాని, ఆయన అనుచరుల ఆగడాలపై న్యాయపోరాటం చేస్తున్నారు. మత్స్యకారుల్లో పట్టున్న కొల్లు రవీంద్ర గారిని ఎలాగైనా ఇబ్బంది పెట్టాలనే, ఆయావర్గాలనే ఆయనపైకి ఎగదోయాలనే లక్ష్యంతో కక్షపూరితంగా ఓ స్కెచ్ వేశారు. మంత్రి పేర్ని నాని బినామీ, తెరవెనుక వ్యవహారాలు చక్కబెట్టే రౌడీషీటర్ మోకా భాస్కరరావు. ఈ హత్య ఆధిపత్య పోరు వల్లనే జరిగింది అనే విషయం జగమెరిగిన సత్యం. ఇది మంత్రి పేర్నినాని, కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులకు తెలుసు. అయినా సరే! కక్షపూరితంగా వ్యవహరిస్తూ తప్పుడు కేసులు బనాయించి కొల్లు రవీంద్రని అరెస్ట్ చేశారు. గత ఏడాది జరిగిన జగన్మోహన్ రెడ్డి గారి బాబాయి వివేకానంద రెడ్డి గారి హత్య కేసు ఆచూకీనే లేదు. ఆ కేసును సీబీఐ కి ఇమ్మని వారి చెల్లెలు (వివేకానంద రెడ్డి గారి కుమార్తె) చెప్పిన దాని ఊసే లేదు. తెలుగుదేశంకి దన్నుగా ఉన్న బీసీ ఓటు బ్యాంకుని, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన టీడీపీలో బీసీ నేతల్ని కేసులు, అరెస్టులతో ఇబ్బంది పెట్టాలనే కుతంత్రంతోనే జగన్మోహన్ రెడ్డి గారు ఈ అరెస్టులు చేయిస్తున్నారని తేలిపోయంది. తప్పుడు కేసులకు తెదేపా నేతలు భయపడరని తెలుసుకోండి జగన్మోహన్ రెడ్డి గారు. బీసీలంటే జగన్మోహన్ రెడ్డి గారు మండిపడుతున్నారు.బీసీలకు ఉన్న రిజర్వేషన్లు కట్ చేసారు.బీసీల నిధులు పక్క దారి పట్టించారు. బలమైన బీసీ నాయకత్వం లేకుండా చెయ్యాలని లక్ష్యంగా పెట్టుకొని జగన్మోహన్ రెడ్డి గారు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు. పెళ్లికి వెళ్లారని యనమల గారిపై అట్రాసిటీ కేసు పెట్టారు. అయ్యన్న గారిపై నిర్భయ కేసు, అచ్చెన్న గారిపై అక్రమ కేసు. కేసులతో బీసీ నాయకత్వాన్ని అణిచివేయాలనుకుంటున్న జగన్మోహన్ రెడ్డికి బీసీలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.

## కరోనా కలకలం

**పాయకరావుపేట:**
**వార్తావళి, జూలై 6:** నక్కపల్లి మండలం రాజయ్యపేట మత్స్యకార గ్రామంలో కరోనా కలకలం మొదలైంది. ఈ గ్రామానికి చెందిన 29 ఏళ్ల యువకుడికి ఎటువంటి లక్షణాలు లేనప్పటికీ కరోనా వైరస్ సోకింది.రెండు రోజుల కిందట ఒంట్లో నలతగా ఉంది అని ఆసుపత్రికి వెళితే కరోనా వైరస్ పరీక్ష చేయగా వైరస్ లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే విశాఖలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి కరోనా టెస్ట్ చేయగా ఆదివారం పాజిటివ్ వచ్చింది.

## డబుల్ బెడ్ రూమ్ అపార్ట్మెంట్ లబ్ధిదారులకు అందజేయాలి వనమాడి కొండబాబు




**కాకినాడ, వార్తావళి, జూలై 6 :** కాకినాడ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్మించిన హౌస్ ఫర్ ఆల్ ఇళ్లను లబ్ధిదారులకు అంద చేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా కాకినాడ సిటీ నియోజకవర్గం నందు మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు డివిజన్లలో లబ్ధిదారులతో కలిసి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వనమాడి కొండబాబు మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు నెరవేర్చలనే ఆశయంతో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అందరికీ ఇల్లు పథకం ద్వారా కాకినాడ నగరం ఫేజ్ - 1 ద్వారా 4,608 ప్లాట్లు మంజూరు చేసి పర్లోపేట నందు 1152 ప్లాట్లు నిర్మాణం పూర్తి చేసి మిగిలిన 3456 ప్లాట్లు నిర్మాణాన్ని మొదలు పెట్టడం జరిగిందిని, ఎన్నికల ప్రచారంలో అప్పటి ప్రతిపక్ష నేత వై.యస్ జగన్ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే లబ్ధిదారులు చెల్లించిన లక్ష రూపాయలు నగదు తిరిగి ఇచ్చి బ్యాంకు రుణం కూడా మాఫీ చేసి లబ్ధిదారులకు ప్లాట్లను అందిస్తామని హామీ ఇచ్చారని, కానీ వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టి 14 నెలలు గడుస్తున్నా ప్లాట్లను లబ్ధిదారులకు అందించలేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ పనులు పూర్తిచేసి లబ్ధిదారులకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## జాతీయవాది డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ పోతుగుంట రమేష్ నాయుడు



**రాజంపేట, వార్తవళి, జులై 6 :** జమ్మూకాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 కి వ్యతిరేకంగా పోరాటం మొదలెట్టిన జాతీయవాది డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని బిజెపి రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు.జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ గారి 120 వ జయంతి సందర్భంగా రాజంపేట ఆర్వీ కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ జూలై 06, 1901 న కలకత్తాలో అశుతోష్ ముఖర్జీ, జోగమయా దేవికి జన్మించారు. ఎంఏ, బారిస్టర్ చదివి, 33 ఏళ్ల వయసులో కలకత్తా యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్ అయ్యారు. ఆ తర్వాత రాజకీయ రంగప్రవేశం చేసి బెంగాల్ ఆర్థికమంత్రిగా పనిచేశారు.స్వతంత్రం వచ్చాక ఏర్పడిన తొలి కేబినెట్ లో పరిశ్రమల శాఖ మంత్రిగా ఎన్నుకోబడ్డారు. దేశవిభజన జరుగుతున్న సమయంలో బెంగాల్ ను తూర్పు పాకిస్తాన్లో కలవకుండా అడ్డుకున్నారన్నారు.స్వాతంత్ర్యానంతరం నెహ్రూ విధానాలను వ్యతిరేకించి మంత్రిపదవికి రాజీనామా చేశారు.తర్వాత జాతీయవాద సిద్ధాంతాలతో జన్ సంఘ్ పార్టీని స్థాపించారు జాతి ఐక్యతకు మార్గదర్శనం చేసిన దార్శనికులు వారి ఆశయాలతో, ఆదర్శాలతో రూపొందిన జన్ సంఘ్ పార్టీ నేడు భారతీయ జనతా పార్టీగా రూపాంతరం చెందిందన్నారు .ఈ కార్యక్రమం బిజెపి రాజంపేట పట్టణ అధ్యక్షులు ఎం వెంకట సుబ్బానాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వై సురేష్ రాజు,ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి పట్టుపోగుల ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బారెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరిప్రసాద్, రాజంపేట నగర ప్రధాన కార్యదర్శి నాగరాజు, మ0డల ప్రదాన కార్యదర్శి రేణు ప్రసాద్, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఎగ్జిక్యూటివ్ మెంబెర్ శ్రీనివాసులు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కరోనా పాజిటివ్ కేసులు నమోదు: సబ్ కలక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు




**పార్వతీపురం, వార్తావళి, జూలై 6 :** బొబ్బిలి మండలం ముత్తయ్యవలస, సీతానగరం మండలం చినంకలాం గ్రామాలలో ఒక్కొక్కటి చొప్పున కరోనా పాజిటివ్ కేసులు నమోదైన దృష్ట్యా కంటైన్మెంట్ జోన్ గా ప్రకటిస్తూ పార్వతీపురం సబ్ కలక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీచేసారు. ఆయా గ్రామాలలో కరోనా పాజిటివ్ కేసు నివాసి గృహం నుండి 200 మీటర్ల వరకు కంటైన్మెంట్ జోన్ గాను, 400 మీటర్ల వరకు బఫర్ కంటైన్మెంట్ జోన్ గా ప్రకటించామని తెలిపారు. కంటైన్మెంట్ జోన్ పరిధిలో గల ప్రజలంతా అత్యవసర నిమిత్తం తప్ప బయటకు రాకూడదని ఆ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రాంతంలోని ప్రజలంతా వీలున్నంత వరకు గృహ నిర్భంధంలో ఉండాలని, మాస్క్ లు, గ్లౌజ్ లు తప్పకుండా వినియోగించాలని, వ్యక్తుల మధ్య దూరాన్ని పాటిస్తూ ఆరోగ్య సేతు యాప్ డౌన్ లో డ్ చేసుకోవాలని కోరారు. అదేవిధంగా కరోనా లక్షణాలైన దగ్గు, జలుబు, జ్వరం ఉన్నవారు నిర్ధారణ పరీక్షలు జరుపుకోవాలన్నారు. పాజిటివ్ నమైదైన వ్యక్తితో కాంటాక్ట్ యైన వారు వెంటనే హోమ్ క్వారంటైన్ లోనికి వెళ్లాలని తెలిపారు. శానిటేషన్ సిబ్బంది ఆ ప్రాంతాన్ని హైపోక్లొరెడ్ ద్రావణాన్ని పిచికారి చేయడం జరుగుతుందన్నారు. కంటైన్మెంట్ జోన్ పరిధిలో చెక్ పోస్టులను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతంలోని ప్రజలంతా జాగ్రత్తగా, స్వీయ రక్షణలో ఉండాలని తెలిపారు.

## కోవిడ్ కట్టడి చెయ్యడంలో జగన్ ప్రభుత్వం విఫలం: వెలగపూడి




**విశాఖపట్నం, వార్తావళి, దక్షిణం, జూన్ 06:** రాష్ట్రంలో కరోనా వైరస్ ను కట్టడి చెయ్యడంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్నివిధాలా విఫలమైందని విశాఖ తూర్పు శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబు విమర్శించారు.ఈ రోజు జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ క్వారంటైన్ లో ఉన్న వారికీ కూడా కనీస సదుపాయాలు కరువయ్యాయని దుయ్యబట్టారు.రాష్ట్రంలో రోజురోజుకు కేసులు పెరుగుతుంటే ప్రభుత్వం చేస్తులెత్తేసిందని విమర్శించారు.మనిషికి మూడు మాస్కు అని ఆర్భాటంగా ప్రకటించిన ముఖ్యమంత్రి ఎందరికి మాస్కు అందాయో లెక్కచెప్పాలని డిమాండ్ చేసారు.విశాఖలో మాస్క్ లు ఎంతమందికి అందచేసారో జిల్లా యంత్రాంగం లెక్క చెప్పాలని.రామకృష్ణబాబు అన్నారు.కాంట్రాక్టర్లకు మూడువందల చెల్లించి నాసిరకం భోజనం పెడుతున్నారని విమర్శించారు.క్వారంటైన్ నించి తిరిగి వచ్చినవారికి రెండువేల రూపాయలు ఇస్తామని ప్రకటించి మోసం చేసారని రామకృష్ణబాబు అన్నారు.అలాగే కరోనా రోగులను,అనుమానితులను ఒకేచోట ఉంచుతున్నారని అన్నారు.కరోనా రోగుల పట్ల ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తోందని రామకృష్ణబాబు ధ్వజమెత్తారు. మహిళలను, మగవారిని ఒకే వార్డులో ఉంచుతున్నారని దుయ్యబట్టారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి మంచి వసతి.భోజన సదుపాయాలను ఏర్పాట్లు చెయ్యాలని కోరారు.ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు ఆళ్ల శ్రీనివాసరావు, బైరెడ్డి పోతన్నరెడ్డి, కనకరాజు, కాళ్ళశంకర్, బొట్టా రమణ, ఈతలపాక సుజాత తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగజీవన్‌రావు 34వ వర్ధంతి



**అనకాపల్లి, వార్తావళి, జూలై 6 :** అనకాపల్లి భీమునిగుమ్మం అరుంధతి సేవా సంఘం ఆధ్వర్యంలో " బాబుజగజీవన్ రావు" గారి 34వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ గారు పూలమాలలు వేసి నివాళులర్పించారు, రత్నాకర్ గారు మాట్లాడుతూ బాబుజగ్జీవన్ రావు గారు గొప్ప సంఘ సంస్కర్త, స్వతంత్ర సమరయోధులు , గొప్ప పార్లమెంట్రియన్ గా జాతికి దేశానికి ఎంతో సేవ చేసారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ పట్టణాధ్యక్షులు జానకి జానికిరమరాజు గారు, అరుంధతి సేవా సంఘం నాయకులు కట్టుమూరి మంగరాజు, మహాలక్ష్మినాయుడు ,జైభీమ్ సేన సేవా సంఘం జిల్లా అధ్యక్షులు రేబాక మధుబాబు, నాయుడు గారు, చెవ్వేటి చంటి, 80 వ వార్డు ఇన్చార్జ్ కొణతాల భాస్కరరావు 81 వ వార్డు రాంబాబు గారు, దళిత సంఘాల నాయకులు, వైస్సార్ పార్టీ నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

## ఓబిసీ రిజర్వేషన్లు తక్షణం అమలు చేయాలి



**కాకినాడ, వార్తావళి, జూలై 6 :** కాకినాడ బిసిలకు అండాగా కాంగ్రెస్ పార్టీ ఉందని బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు నూలుకుర్తి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ ఎస్సీ విభాగ జాతీయ అధ్యక్షులు కొప్పల రాజు నేతృత్వంలో బీసీలకు జాతీయ స్థాయిలో మెడికల్ సీట్లలో లో రిజర్వేషన్ వుండాలన్న విషయానికి మద్దతు తెలియచేస్తూ కేంద్ర ప్రభుత్వంనకు లేఖ రాసి నందుకు సోనియమ్మకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూలుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశములో అధిక సంఖ్య లో వున్న బీసీ లకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా సహకరిస్తుందని ఆయన అన్నారు.. అన్ని వర్గాల సంక్షేమం కోరే పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు ఎస్టీ,బీసీ, మైనారిటీ లు కాంగ్రెస్ పార్టీకి తప్పని సరిగా మద్దత్తు ఇచ్చి పూర్వ వైభవం తేవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు ఆకుల వెంకట రమణ, నాయకులు దాట్ల గాంధీ రాజు, తుమ్మలపల్లి వాసు, దవులూరి ధన కోటి, జనపల్లి రాము, పాం డ్రంకి రమణమూర్తి, చక్క నూకరాజు, దమ్ము నూక రాజు, ముంజు వరపు మాణిక్యాలరావు, వీరబాబు, బావి శెట్టి సత్యనారాయణ, చక్క నూకరాజు, కడియాల శ్రీను, పిట్ట అర్జున్ పాల్గొన్నారు.

## పెంపుడు జంతువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి




**కాకినాడ, వార్తావళి, జూలై 6 :** కాకినాడ పెంపుడు జంతువుల వలన వ్యాధులు ప్రబలకుండా వాటికి వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డా.గుడివాడ శ్రీనివాస్ సూచించారు. ప్రపంచ జునోసిస్ దినోత్సవం సందర్భంగా కాకినాడ పశువుల ఆసుపత్రిలో పెంపుడు జంతువులయాంటీ రాబిస్ వాక్సిన్ పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని జేడీ డా.ఎన్.టీ. శ్రీనివాసరావు, ఏడి. డా.కృష్ణమూర్తి, జిల్లా లేబరేటరీ డీడీ డా.కె.రామకృష్ణ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ ఆసుపత్రిలో 3500డోసులను సరఫరా చేస్తామని ఈ నెలాఖరులోగా తమ పెంపుడు జంతువులకు వేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డా.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 104 వాహనాలు ప్రారంభం



**పాయకరావుపేట, వార్తావళి, జూలై 6 :** పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించి ప్రభుత్వం మంజూరు చేసిన 104 వాహనాలు సోమవారం ఉదయం పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు లాంఛనంగా ప్రారంభించారు. నక్కపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు నాలుగు 104 వాహనాలు కేటాయించారు. ఈ వాహనాలను జెండా ఊపి ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు సకాలంలో మంచి వైద్య సేవలు అందించాలని సీఎం జగన్ లక్ష్యమని చెప్పారు. మరో నాలుగు అంబులెన్సులు నక్కపల్లి ఆసుపత్రికి వస్తాయని చెప్పారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జనార్ధన్ డి సి సి బి మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, దత్తుడు సీత బాబు,వైసిపి నాయకులు పొడగట్ల పాపారావు, లొడగల చంద్ర రావు, వీసం నానాజీ, మామిడి చంటి,వీసం రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వండి: చంచల బాబు యాదవ్



**నెల్లూరు జూలై 6 (వార్తావళి):** గత నెల 8వ తేదీన ఉదయగిరి నియోజకవర్గంలో జరిగిన ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం లో పూర్తిస్థాయిలో అవకతవకలు జరిగాయని నిజమైన పేదలకు అవసరం ఉన్న వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని నెల్లూరు జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ నాయకులు అయిన పొన్నే బోయిన. చంచల బాబు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద వాళ్లకు లబ్ధి చేకూరేలా ఇళ్ల స్థలాలు పంపిణీ జరగలేదు అని, సంపన్న వర్గాలకు, ఒకటికి రెండు ఇల్లు ఉన్నవాళ్ళకు మాత్రం జాబితా లో పేర్లు దక్కటం ఏమిటని ప్రశ్నించారు. 20 ఏళ్లకు పైబడి బాడుగ ఇళ్లలో ఉంటున్న వాళ్లకు రాని స్థలాలు ఇంటి యజమాని కి రావటం ఏమిటి అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రస్తుత జాబితా రద్దు చేసి పూర్తిగా పార దర్శకంగా విచారణ జరిపి నిజమైన పేదలకు న్యాయం చేయాలి అని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి దానికి పారదర్శ కంగా, విశ్వాసనీయత అని చెప్పే ప్రభుత్వం ఇంటి స్థలాల పంపిణీ లో ఆ విషయాలు ఎందుకు విస్మరించింది అని ప్రశ్నించారు. పేదలకు న్యాయం చేసి విశ్వసనీయత నిరూపించు కొండి అని అయన అన్నారు.

## నిరాడంబరంగా డా.వి.వి.కృష్ణారావు జన్మదిన వేడుకలు



**రాజమండ్రి, వార్తావళి, జూన్ 06:** తూ.గో.జిల్లా రాజమహేంద్రవరం మోచివీధి నందు డా.వి.వి.కృష్ణారావు జన్మదిన వేడుకలు కరోనా వైరస్ కారణంగా బౌదిక దూరం పాటిస్తూ నిరాడంబరంగా జరుపుకున్నారు.వివరాలలోకి వెళ్లితే వేములమడ.వెంకట కృష్ణారావు కృష్ణా జిల్లా ఉయ్యూరు గ్రామంలో 1964వ సంవత్సరం జూలై నెల 4వ తేదీన వేములమడ. వెంకటస్వామి,అన్నపూర్ణమ్మ దంపతులకు సంతానంలో జన్మించిన వేములమడ.వెంకట కృష్ణారావు విద్యాబ్యాసం అంతా కృష్ణా జిల్లాలోనే అభ్యసించారు.చిన్నతనం నుండి ఎదుటివారి కష్టాలను తన కష్టాలుగా భావించి వారిని అన్ని విధాలుగా ఆదుకొనే మృధు స్వభావం కలవాడు.ఆయన విద్యా భ్యాసం అనంతం పేదలకు వైద్యం చేయాలనే దృఢ సంకల్పంతోను,వైద్యం పై ఆశక్తితోను 1981-82 వ సంవత్సరం నుండి కొంతమంది అనుభవ వైద్యులు వద్ద వైద్య పరిజ్ఞానం నేర్చుకొని 1986వ సంవత్సరంలో రాజమహేంద్రవరంలో మోచివీధి సెంటర్ నందు ప్రధమ చికిత్స కేంద్రమును ప్రారంభించి అనేక మంది పేదలకు ఉచితంగా వైద్యము చేసి రాజమహేంద్రవరం నగరంలోనే అనేక మంది రాజకీయ నేతలు,పెద్దలు,ప్రముఖ వైద్యులచే అనేక మన్ననలు పొందిన మహోన్నత వ్యక్తి.అలాగే ఈయన పేదలు వైద్యం కోసం పడుతున్న కష్టాలను చూసి వారికి ఏదైనా తన వంతు సహాయం అందజేద్దామనే ఉద్దేశ్యంతో 2004వ సంవత్సరంలో మోచివీధి నందు"హీల్స్ స్వచ్ఛంద" సంస్థను ప్రారంభించి అనేక మంది పేద వారికి ప్రముఖ వైద్యులచే ఉచితంగా పరీక్షలు చేయించి ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్న ఘనత వేములమడ.వెంకట కృష్ణారావు ది అని చెప్పడంలో నిశ్శందేహం లేదు.ఈయన యొక్క ప్రతిభను చూసి ఇప్పటి ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి ఆనాడు 2018వ సంవత్సరంలో రౌతు.సూర్య ప్రకాష్ నేతృత్వంలో రాజమహేంద్రవరంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైద్య విభాగం నగర అధ్యక్షులు గా నియమించారు.అదేవిధంగా హీల్స్ స్వచ్ఛంద సంస్ద ద్వారా అనేక సేవలు అందించిన కృష్ణారావు కు దేశ రాజధాని న్యూ ఢిల్లీ లో స్వచ్ఛంద సంస్థ ఫేర్ ఫర్ ఫౌండేషన్ ద్వారా జాతీయ అవార్డును రెండు పర్యాయములు అందుకున్నారు.కృష్ణారావు గురించి ఇలా చెప్పుకుంటూ పోతే ఈయన చాలా మృధు స్వభావి,నిశ్వార్ధ సేవా పరుడు,కష్ట జీవి అయిన కృష్ణారావు పేదల పాలిట పెన్నిది.పేదల హృదయాలలో చిరస్దాయిగా నిలిచిపోయిన మనసున్న మహారాజు వేములమడ.వెంకట కృష్ణారావు జన్మదినం సందర్భంగా ఆయన మిత్రులు శిరికి.శ్రీనివాస్,పదిలం.బెన్నబాబు,అద్దంకి.సూర్య,ఆకువీటి.వీరవెంకట సత్య శ్రీనివాస కుమార్, యస్.రామ లక్ష్మణరావు మిత్రులు, బంధువులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

## కారుణ్య నియామక ఉత్తర్వులు

**కాకినాడ, వార్తావళి, జూలై 6 :** తూర్పు గోదావరి జిల్లా కాకినాడ కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేసిన కలెక్టర్ డి మురళీధర్ రెడ్డి.. వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తూ మరణించిన వారి కుటుంబాలకు సోమవారం జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి ఆయన కార్యాలయము నందు ముగ్గురికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేశారు. బి. రామేశ్వర రావు అనువారు ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్లో కానిస్టేబుల్గా పనిచేస్తూ మరణించగా అతని భార్య బి. సీతామహాలక్ష్మి కి విద్యా శాఖలోలో జూనియర్ అసిస్టెంట్ గాను, పి. వెలుగొండారెడ్డి అనువారు ఆరోగ్య శాఖలోలో ఎంపిహెచ్ఈఓ గా పనిచేస్తూ చనిపోగా వారి కుమార్తె పి. కీర్తి రెడ్డికి రెవెన్యూ శాఖలోలో జూనియర్ అసిస్టెంట్గాను, జి. కనకరాజు అనువారు పోలీసు శాఖలోలో హెడ్ కానిస్టేబుల్గా పనిచేస్తూ చనిపోగా వారి కుమారుడు జి. వెంకట రాజుకి సహకార శాఖలోలో జూనియర్ అసిస్టెంట్గా కారుణ్య నియమకము పత్రాలును కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్. సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఓబిసీ రిజర్వేషన్లు తక్షణం అమలు చేయాలి





**కాకినాడ, వార్తావళి, జూలై 6 :** బిసిలకు అండాగా కాంగ్రెస్ పార్టీ ఉందని బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు నూలుకుర్తి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ ఎస్సీ విభాగ జాతీయ అధ్యక్షులు కొప్పల రాజు నేతృత్వంలో బీసీలకు జాతీయ స్థాయిలో మెడికల్ సీట్లలో లో రిజర్వేషన్ వుండాలన్న విషయానికి మద్దతు తెలియచేస్తూ కేంద్ర ప్రభుత్వంనకు లేఖ రాసినందుకు సోనియమ్మకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూలుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశములో అధిక సంఖ్య లో వున్న బీసీ లకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా సహకరిస్తుందని ఆయన అన్నారు.. అన్ని వర్గాల సంక్షేమం కోరే పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు ఎస్టీ,బీసీ, మైనారిటీ లు కాంగ్రెస్ పార్టీకి తప్పని సరిగా మద్దత్తు ఇచ్చి పూర్వ వైభవం తేవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు ఆకుల వెంకటరమణ, నాయకులు దాట్ల గాంధీ రాజు, తుమ్మలపల్లి వాసు, దవులూరి ధన కోటి, జనపల్లి రాము, పాంద్రంకి రమణమూర్తి, చక్క నూకరాజు, దమ్ము నూకరాజు, ముంజు వరపు మాణిక్యాలరావు, వీరబాబు, బావి శెట్టి సత్యనారాయణ, చక్క నూకరాజు, కడియాల శ్రీను, పిట్ట అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రాజయ్యపేట మత్స్యకార గ్రామంలో యువకుడికి కరోనా

**పాయకరావుపేట, వార్తావళి, జూలై 6 :** నక్కపల్లి మండలం రాజయ్యపేట మత్స్యకార గ్రామంలో కరోనా కలకలం మొదలైంది. ఈ గ్రామానికి చెందిన 29 ఏళ్ల యువకుడికి ఎటువంటి లక్షణాలు లేనప్పటికీ కరోనా వైరస్ సోకింది. రెండు రోజుల కిందట ఒంట్లో నలతగా ఉందని ఆసుపత్రికి వెళితే కరోనా వైరస్ పరీక్ష చేయగా వైరస్ లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే తన విశాఖలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి కరోనా టెస్ట్ చేయగా ఆదివారం పాజిటివ్ నిర్ధారించారు. ఇటీవల ఆ యువకుడు ఒడిశా నుంచి వచ్చినట్లు చెబుతున్నారు. రాజీ పేట గ్రామంలో రెండు రోజులు మాత్రమే తిరిగినట్లు అధికారులు గుర్తించారు. ఆ యువకుడితో ఫస్ట్ సెకండరీ కాంటాక్ట్ అయిన వారిని గుర్తించే పనిలో వైద్య సిబ్బంది తలమునకలై ఉన్నారు. రాజయ్యపేట మత్స్యకార గ్రామం లో తీవ్ర భయాందోళనలు అలుముకున్నాయి. అధికారులం గ్రామంలో యుద్ధప్రాతిపదికన శానిటేషన్ చర్యలు చేపడుతున్నారు.

## విప్రో మ్యాక్స్‌క్లీన్ డిస్‌ఇన్ఫెక్టెంట్ సర్ఫేస్ శానిటైజర్




**విశాఖపట్నం, వార్తావళి, జూన్ 06:** ప్రతి వ్యక్తి మనసులో ఉండే అత్యంత ప్రముఖ బాధ్యత ఏమిటంటే, పరిశుభ్రత. మన చేతులను శుభ్రం చేసుకోవలసిన ప్రాముఖ్యతను మనం అందరం ఇప్పుడు తెలుసుకున్నప్పటికీ, మనతో నిరంతరం అనుసంధానంలో ఉండే చుట్టుపక్కల ప్రదేశాలు మరియు ఉపరితలాలు కూడా సమానంగా పరిశుభ్రంగా ఉంచుకోవడం ఇప్పుడు అంతే ప్రాముఖ్యతను కలిగి ఉంది. వాటిని పూర్తి సురక్షత మరియు రోగరహితంగా చేసుకోవలసిన అవసరం ఉంది. వృద్ధి చెందుతున్న ఈ డిమాండ్‌ను అర్థం చేసుకుని విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ విప్రో మ్యాక్స్‌క్లీన్ డిస్‌ఇన్ఫెక్టెంట్ సర్ఫేస్ శానిటైజన్ను విడుదల చేసింది. ఇది సూక్ష్మజీవుల (బ్యాక్టీరియా, ఫంగస్)కు వ్యతిరేకంగా 99.9% అలానే వివిధ రకాల వైరస్‌ల నుంచి రక్షణ అందిస్తుంది. భయం మరియు అనిశ్చితితో కూడుకున్న ఈ సమయంలో మ్యాక్స్‌క్లీన్ తన ప్రస్తావనను ప్రత్యేకంగా ప్రజలకు తెలియజేసేందుకు ఎంపిక చేసుకున్న టీవీ వాణిజ్య ప్రకటనల ద్వారా తల్లి తన బిడ్డల పూర్తి పరిశుభ్రతను కాపాడుకునేందుకు ఎదుర్కొంటున్న సవాళ్ల ద్వారా తెలియచేస్తోంది. ఈ టీవీ వాణిజ్య ప్రకటనలో పిల్లలు ఎప్పటికీ పిల్లలే ఏదో ఒక అల్లరి పనులు చేస్తూ తమ చేతుల నుంచి పలు వస్తువులను స్పర్శిస్తుంటారు. అయితే తల్లి వారి సంపూర్ణ రక్షణకు మ్యాక్స్‌క్లీన్ డిస్‌ఇన్ఫెక్టెంట్ సర్ఫేస్ శానిటైజర్‌ను కలిగి ఉంటుంది. ఈ టీవీ వాణిజ్య ప్రకటనను స్ప్రే తరహాలో అందుబాటులోకి వచ్చిన ఈ ఉత్పత్తి మేజా బల్లలు, కుర్చీలు, ఫ్రిడ్జ్, కిచెన్ స్లాబ్‌లు, తలుపు హ్యాండిళ్ల తదితరాలను శుభ్రం చేసుకునేందుకు సూక్తమైనది. ఈ ఉత్పత్తి ఇప్పుడు 2 సైజుల్లో లభిస్తోంది- ఇల్లు మరియు కార్యాలయాల వినియోగానికి 500 మి.లీ.ఏరూ.150లలో మరియు ప్రయాణంలో వినియోగించుకునేందుకు 125 మి.లీ. ఏరూ.79లకు లభిస్తుంది. విప్రో కన్స్యూమర్ కేర్ 99.9% సూక్ష్మజీవుల నుంచి రక్షణ గుణాలను కలిగిన మ్యాక్స్‌క్లీన్ ఫ్లోర్ క్లీనర్‌ను కూడా విడుదల చేసింది.

# దేశం గర్వించదగిన మహోన్నత వ్యక్తులు అల్లూరి, పింగళి వెంకయ్య



**అనకాపల్లి, వార్తావళి, జూలై 6 :** శనివారం గాంధీనగరం మెయిన్ రోడ్డు వద్ద యువతామేలుకో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దేశం గర్వించదగిన మహోన్నత వ్యక్తులైన "అల్లూరి సీతారామరాజు జయంతి" మరియు "స్వామి వివేకానంద, పింగళి వెంకయ్య ల వర్ధంతి" సందర్భంగా, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జాజుల రమేష్ గారి చేతుల మీదుగా పూలమాల వేసి వారిని స్మరించుకోవడం జరిగింది. అనంతరం జాజుల రమేష్ గారు మాట్లాడుతూ, "మూలాలు మరచి అజ్ఞానాందకారంలో మగ్గుతున్న భారతజాతికి వెలుగు చూపించిన సూర్యుడై, ధర్మస్థాపన కోసం సప్తసముద్రాలు దాటిన ఆంజనేయుడిగా, సాటి మహిళలో తల్లిని మాత్రమే చూడగలిగి అరిషడ్వార్గాలు జయించిన స్థితప్రజ్ఞుడిగా, దేశం కోసం ధర్మం కోసం ఉపయోగపడని ధనము దేహము ఎంత పెరిగినా వృధా అని చెప్పగలిగిన మహోన్నతమైన ఆదర్శప్రాయ వ్యక్తి నరేంద్రుడని, నేడు వివేకానంద వర్ధంతి సందర్భంగా స్మరించుకుంటున్నామని" "త్రివర్ణ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య గారు జాతీయోద్యమంలోని వివిధ ఘట్టాలైన వందేమాతరం, హెూమ్ రూల్ ఉద్యమం, ఆంధ్రోద్యమంలో ప్రధాన పాత్రదారిగా ఉండడమే కాక.. గాంధీజీ ప్రోద్బలంతో కాషాయ, తెలుపు, ఆకుపచ్చ రంగులతో కూడిన త్రివర్ణ పతాకాన్ని రూపొందించిన ఘనత పింగళి గారి సొంతం.. కాగా నేడు పింగళివెంకయ్య గారి వర్ధంతి సందర్భంగా స్మరించుకుంటున్నామని" మరియు "భారత స్వరాజ్య సంగ్రామ చరిత్రలో తెలుగు నాట పోరు బాటన నడిచిన మహోజ్వల శక్తి, మన్నెంవీరుడు శ్రీ అల్లూరిసీతారామరాజు జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులు అర్పిస్తున్నామని.. అల్లూరి దేశభక్తి, తెగువ, ధైర్యాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షిస్తూ.. అమాయకులైన అనుచరులు, పరిమితమైన వనరులే ఉన్నప్పటికీ అచంచల ఆత్మవిశ్వాసం, అనంతమైన దేశభక్తితో ఆనాడు మహోన్నత శక్తిగా చెప్పుకునే బ్రిటీష్ సామ్రాజ్య అధికారులకు సింహస్వప్నంగా నిలిచిన అల్లూరిసీతారామరాజు ఆత్మవిశ్వాసం స్ఫూర్తిదాయకమని కొనియాడారు." ఈ ముగ్గురు మహనీయులను యువత స్ఫూర్తిగా తీసుకుని ఆదర్శప్రాయమైన ఆచరణాత్మత అడుగులు వేసి ఉన్నతంగా నడుచుకోవాలని, యువతామేలుకో స్వచ్ఛంద సంస్థ లక్ష్యం కూడా అదేనని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మళ్ల.జోగారావు, నామా చంద్రశేఖర్, రాజనాల శ్రీను, తగరంపూడి హేమంత్, కొణతాల పూర్ణచందు, తోట నూకరాజు, ఆడారి పూర్ణ, భోగాధి సంతోష్ పాల్గొన్నారు.

# రాజధాని రైతులు చేస్తున్న పోరాటం స్ఫూర్తిదాయకం

## ఎం ఎల్ సి బుద్ధ నాగ జగదీశ్వరరావు




**అనకాపల్లి, వార్తావళి, జూలై 6 :** ఆంధ్ర ప్రదేశ్ ఐదు కోట్ల ప్రజల రాజధాని అయినా అమరావతిని కొనసాగించాలంటూ రాష్ట్ర ప్రజలు రైతులు రైతు కూలీలు మహిళలు యువతీ యువకులు కొనసాగిస్తున్న ఆందోళనలో జూలై 4 నాటికి 200 రోజులు పూర్తయిందని ఉద్యమం భావితరాలకు ఎంతో స్ఫూర్తిదాయకమని శాసనమండలి సభ్యులు శ్రీ బుద్ధ నాగ జగదీశ్వరరావు తెలిపారు 200 రోజులుగా ఆందోళన చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి మనసు కరగలేదు అని రాజధాని కోసం 54 మంది రైతులు మహిళలు రైతు కూలీలు తమ ప్రాణాలను అర్పించరని మరణించిన వారిలో 11 మంది మహిళలు ఉన్నారు ఈ సందర్భంగా వారి త్యాగాలను స్మరించుకోవడం మన అందరి కర్తవ్యం బాధ్యత అని తెలిపారు అమరావతి కోసం 28 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు భూమిని త్యాగం చేశారని కొంతమంది రైతులు వారి ప్రాణాలు త్యాగం చేశారు జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత రాజధానిని మూడు ముక్కలు చేశారని దేశవిదేశాల్లో నవ్వులపాలు చేశారు అభివృద్ధి కాల రాశారు రాజధానికి నిధులు అడగాలంటే ఏ రాజధాని అని ప్రశ్నించే దుస్థితి ఈ ప్రభుత్వం తీసుకు వచ్చిందని నాగ జగదీష్ అన్నారు నిర్మాణంలో ఉన్న పనులన్నీ ఆపేసి పేదలకు ఉపాధి లేకుండా చేశారని పరిశ్రమలను తరిమేసి యువత ఉద్యోగావకాశాలు దెబ్బతీశారని జగదీష్ చెప్పారు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానంతో అమరావతి ప్రజా రాజధానిగా నిర్మించాలని జగన్మోహన్ రెడ్డి అమరావతి తీర్మానాన్ని అసెంబ్లీలో బలపరచాలని కనీసం 30 వేల ఎకరాలు ఉండాలని చెప్పినవారు ఈ రోజు మాట తప్పారని మడమ తిప్పారు రాజకీయ ప్రయోజనాలతో వ్యక్తిగత స్వార్థంతో టిడిపి పై అక్కసు రాష్ట్రాన్ని పాతాళానికి నెడుతున్నారు పగలు ప్రతీకారాలు కూల్చివేతలు రద్దు లపై చూపుతున్న పట్టుదల రాష్ట్ర అభివృద్ధి పై శ్రద్ధ చూపడం లేదని అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ రాజధాని అంటే ఒక పాలన కేంద్రమే కాదు హార్దిక సేవ రంగానికి ఉపాధి అవకాశాలకు నిలయమని ప్రపంచ స్థాయిలో అమరావతి నిర్మాణానికి టిడిపి ప్రభుత్వం అనేక అభివృద్ధి పనులు అమరావతిలో చేపట్టిందని నాగ జగదీష్ తెలిపారు రాష్ట్ర భవిష్యత్తు కోసం ఇకనైనా పంతాలు పట్టింపులు వదిలి ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అదే అమరావతి గా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ నిరసన కార్యక్రమంలో శాసనమండలి సభ్యులతో పాటు బొడ్డేడ మురళి దొడ్డి జగదీశ్వర రావు దూలం రాంప్రసాద్ మహిళా నాయకురాలు రవణమ్మ ప్రజ్ఞ శకుంతల తారామణి మొదలగు వారు పాల్గొన్నారు.

# డీజిల్ పెట్రోల్ ధరల పెంపుపై నిరసన ప్రదర్శన




**అనకాపల్లి, వార్తావళి, జూలై 6 :** కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలకు నిరసనగ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు ఈ రోజు అనకాపల్లిలో నిరసన ప్రదర్శన జరిగింది. అనకాపల్లి గాంధీనగర్ నుండి ప్రారంభమైన ప్రదర్శన మిరియాల కోలనీ, విజయరామరాజుపేట, రామచంద్ర థియేటర్, నెహ్రూ చౌక్, రాజా థియేటర్ మీదుగ ఆర్.డి.ఒ కార్యాలయం వరకు జరిగింది. ఈ సందర్భంగ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రుత్తలశ్రీరామ్మూర్తి మాట్లాడుతూ దేశంలో ప్రజలు కరోనా మహమ్మారితో పోరాడుతుంటే, ప్రధాని మోడీ ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని చెప్పటానికి పెట్రోల్ డీజిల్ ధరలు పెంచుకుంటు పోవటమేనని విమర్శించారు. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బొడ్డు శ్రీనువాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తీవ్రంగ విమర్శించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి ఐ.ఆర్.గంగాధర్, పట్టణ కన్వీనర్ తుట్టా రమణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి సంతోష్, మండల కాంగ్రెస్ కమిటీ కన్వీనర్ ఎగ్గాడ భాస్కరరావు, జిల్లా కాంగ్రెస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు పావాడ తేజ, కశింకోట మండల కమిటీ నాయకులు చిమ్మిటి మహలక్ష్మినాయుడు, కారు వరహాలరావు, బిసి సెల్ నాయకులు గౌరీపట్నపు గున్నబాబు పాల్గొన్నారు. అనంతరం ఆర్.డి.ఒ.కార్యాలయ ఏ.ఒ.కి వినతి పత్రం అందజేసారు.

# విప్లవ వీరుడు అల్లూరికి నివాళులు



**అనకాపల్లి, వార్తావళి, జూలై 6 :** బ్రిటిష్ వారిని గడగడలాడించి భారత దేశ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిన పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు చరిత్ర స్ఫూర్తి దాయకమైన దని బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు. అల్లూరి 123 వ జయంతి సందర్భంగా రైల్వే స్టేషన్ గూడ్స్ రోడ్డు వద్ద ఉన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయులను బ్రిటిషువారి సంకెళ్ళ నుంచి విముక్తి చేయడానికి చేసిన విప్లవం ఎనలేనిదిన్నారు. అల్లూరి సీతారామరాజు పేరును ఏదైనా జిల్లాకు కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జనరల్ సెక్రెటరీ ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, దళిత మోర్చ జిల్లా అధ్యక్షులు ఏ. కొండబాబు మాస్టారు , జిల్లా కార్యదర్శి కొణతాల అప్పలరాజు, మాజీ ఎంపిటిసి చదరం నాగేశ్వరరావు, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు డాక్టర్ గల్లా రాజు, పట్టణ కార్యదర్శి కర్రీ రామకృష్ణ, సీనియర్ నాయకులు మొల్లి వెంకటరమణ, మండల అధ్యక్షులు కసిరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు అల్లూరి పేరుపెట్టాలి : సీపీఐ

**అనకాపల్లి, వార్తావళి, జూలై 6 :** విశాఖ జిల్లా కు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాలని సీపీఐ పార్టీజిల్లా నాయకులు వై ఎన్. భద్రం, డిమాండ్ చేశారు స్థానిక రైల్వేస్టేషన్ వద్ద ఉన్న అల్లూరి సీతారామరాజు123వ జయంతి సందర్భంగా అల్లూరి విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కోన. లక్ష్మణ, శ్రీరామ దాసు. అబ్బులు, కొరిబిల్లి. శంకరరావు, ఏఐటీయూసీ నాయకులు బండారు. వెంకటేష్, బోళ్ళ.ఉమా శంకర్ (జూనియర్ అల్లూరి) తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో రెండవ కరోణా పాజిటివ్ కేసు నమోదు

**నర్సీపట్నం, వార్తావళి, జూలై 6 :** లింగం పేట గ్రామంలో హైదరాబాద్ నుంచి వలస వచ్చిన యువకుడుకి కరోణా పాజిటివ్ .. గత మూడు రోజుల క్రితం హైదరాబాద్ నుంచి సొంత గ్రామం రావడం జరిగింది. ఏరియా హాస్పిటల్ కి వెల్లి టెస్ట్ చేయించుకో గా అధికారులు ఆదివారం రాత్రి పరీక్షలు చేయగా పాజిటివ్ అని తెలిపారు. సెకండ్ కాంటాక్ట్‌లో ఉన్న ఎనిమిది మందిని ఈ రోజు టెస్ట్ పంపించే అవకాశాలు ఉన్నట్లు వైద్య శాఖ అధికారులు తెలిపారు.

# కేరళలో ఆన్‌లైన్ విద్యపై మిశ్రమ స్పందన

## అంతర్జాలం లేక పొరుగిళ్లలో పేద, మధ్యతరగతి విద్యార్థుల అవస్థలు

**బి.వి.కోటేశ్వరరావు, విశాఖపట్నం**

భారతదేశంలోని మొట్టమొదటిసారిగా కేరళ ప్రభుత్వం ఆచరణలోకి తెచ్చిన ఆన్‌లైన్ విద్యపై ఆ రాష్ట్రంలో వివిధ వర్గాల ప్రజలనుంచి మిశ్రమ స్పందన వినవస్తుంది. కంప్యూటర్ ఇతర వసతులు లేని విద్యార్థులు సుదూరంలోని పొరుగిళ్లలో ఆన్‌లైన్ విద్యకై అవస్థలు పడుతున్నారు. లక్షల సంఖ్యలో ఇటువంటి విద్యార్థులు ఉన్నట్టు సర్వేలు, మీడియా ముందు బాధితులు గోడు వెలదీసుకుంటున్నారు. ఇకదేశవ్యాప్తంగా ఆన్‌లైన్ ప్రకియపై ఇంకా అటు ప్రభుత్వంలోనూ ఇటు ప్రజల్లోనూ ఇంకా అనిశ్చితి కొనసాగుతుంది. కరోనా వైరస్‌తో మూతపడిన విద్యాలయాల్ని ఆగస్టు మొదటివారం నుంచి తెరవనున్నట్టు కేంద్రం ప్రకటించినప్పటికీ విద్యా సంవత్సరం కోల్పోకుండా ఆన్‌లైన్ తరగతులకు ఆనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. కరోనా వైరస్ సృష్టించిన అనిశ్చితినుంచి ఆవిష్కరించిన నూతన విధానమే ఆన్‌లైన్ (అంతర్జాల) విద్య. ప్రయోగాత్మకంగా దీన్ని ప్రపంచంలోని పేరెన్నికగల 100 యూనివర్సిటీలద్వారా మొట్టమొదట పరిచయం చేశారు. అయితే భారతదేశానికి సంబంధించినంతవరకు తొలిసారి కేరళ రాష్ట్రంలోనే అన్‌లైన్ విద్యకు శ్రీకారం చుట్టారు. తరువాత మిగిలిన అన్ని ప్రాంతాల్లో దాదాపు నెలరోజులుగా అరకొర వసతులతో విస్తరించింది. సాంకేతిక సమస్యలు, విద్యుత్ అంతరాయాలు, సిగ్నలింగ్ ఇబ్బందులు అధికంగానే కేరళలో ఉన్నప్పటికీ అక్షరాస్యత, విద్యార్హతల శాతం విషయంలో దేశంలో ముందువరుసలో ఉన్నందున ఇక్కడ విద్యాశాఖ దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఆన్‌లైన్ విద్యను తొలిసారిగా ఆచరణలోకి తీసుకువచ్చింది. కేరళ స్టేట్ జనరల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో దీన్ని జూన్ మొదటివారంలో 1 నుండి 12 తరగతుల వరకు నిర్వహించారు. మొదటిసారి దాదాపు 45 లక్షల మంది ఈ ఆన్‌లైన్ తరగతుల్లో పాల్గొన్నట్టు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అదే వారంలో ఇద్దరు విద్యార్థినులు ఆన్‌లైన్ తరగతులకు ఆవకాశం లేక అదే రాష్ట్రంలో ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆన్‌లైన్ పరికరాల ఆవకాశాలు ఉన్నప్పటికీ సంకేతాలు అందక ఉదయం నుంచి ఇంటిపైకప్పులపైనే గడుపుతున్న విద్యార్థులు కొకొల్లలు ఈవిషయంలో గత నెల మొదటివారంలోనే "వార్తవళి" ప్రచురించడం జరిగింది.

ఇదిలావుంటే ఆన్‌లైన్ చదువులు అందుకోవడంలో ప్రజలకు తగినంత స్తోమత లేకపోయినప్పటికీ విద్యార్థుల చదువులకు విఘాతం కలుతుందనే ఉద్దేశ్యంతో ఆన్‌లైన్ చదువులు అమలు చేస్తున్నట్టు ప్రభుత్వం చెబుతుంది. ఇది నిజమే అయినప్పటికీ దీన్ని అవకాశంగా తీసుకుని సాఫ్ట్‌వేర్ దిగ్గజాలు వేలవేలకు వ్యాపారం చేసేందుకు తమ ఉత్పత్తులతో రంగంలోకి దిగాయి. ల్యాప్‌ట్యాప్‌లు తదితరమైనవి విద్యార్థులకు అందిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన ప్రకటనలు ఇంకా ఆచరణలోకి రాలేదు. ఒకవైపు ఆన్‌లైన్ క్లాసులు మొదలు కావడంతో ఇంట్లో పిల్లలు రొదను భరించలేని తల్లిదండ్రులు సాఫ్ట్‌వేర్ మార్కెట్లో జేబులు ఖాళీ చేసుకోవలసి వస్తుందని కేరళలోని చాలా జిల్లాల్లో ప్రజలు ఒక మీడియా సంస్థకు తమ గోడు వెలిబుచ్చారు. ట్యాబ్‌ల్యాడ్, కంప్యూటర్ లేనివారు కంప్యూటర్ ఉన్నవారిని ఆశ్రయాంచాల్సిన పరిస్థితి ఉందని దీంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని మరికొందరు తల్లిదండ్రులు ఆవేదన చెందారు.

**అంతర్జాల పరికరాలు అమ్మకాల జోరు పెరిగింది**

ఆన్‌లైన్ ప్లాట్‌ఫాం విద్య ఇప్పటికే బహుముఖంగా వ్యాపారీ కరించబడిందని దీనిఫలితంగా అంతర్జాతీయంగా ఒక అంచనా ప్రకారం ఏటా 16 ట్రిలియన్ డాలర్ల వ్యాపారం జరిగే అవకాశముందని ఒక సర్వేలో తేలింది. మన దేశంలో ఇప్పటికే బైజూస్, ఆన్ అకాడమి, దేశీ, ఆలివ్‌బోర్డు, ఉడెమీ, కోర్సెరా, ఎడెక్స్ వంటి విదేశీ ఆన్‌లైన్ వ్యాపార సంస్థలు పెద్దఎత్తున ఆన్‌లైన్ విద్యావ్యాపారంలో ఇప్పటికే మైలురాళ్లు అధిగమించాయి. ఇప్పుడు ఒక పెద్ద మార్కెట్‌గా మలచాలని ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. చైనా, అమెరికా, జపాన్, కెనడ ఈవిషయంలో పోటీపడుతున్నాయి. ఎడ్‌టెక్ సంస్థకు 2.50 కోట్లు, బైజూస్‌కు 3 కోట్ల మంది విద్యార్థులు వినియోగదారులుగా ఉన్నారు. మన దేశంలో ప్రయివేటు విద్యారంగంలో ఉన్న 3.50 లక్షల పాఠశాలలు, 87 లక్షల మంది ఉపాధ్యాయులతో ఉన్న వ్యవస్థను ఇవి ఇప్పుడు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ మార్కెట్ విస్తరణకు ఆటంకంగా ఉన్న సంప్రదాయక విద్యా వ్యవస్థను దెబ్బ తీయడానికి శతప్రయత్నాలు చేస్తున్నాయి. ఇందుకు కరోనా విపత్తు సాధనంగా ఉపయోగపడింది. కేంద్ర ప్రభుత్వం అన్ని స్థాయిల్లో విద్య నుంచి తప్పుకుని ఆన్‌లైన్ విద్యా మార్కెట్‌ను ప్రోత్సహించే చర్యలు వేగవంతం చేసింది. ప్రపంచ విశ్వవిద్యాలయాల విషయానికొస్తే ఆన్‌లైన్ విద్యా ఆవిర్భావంతో బిజినెస్ మేనేజ్‌మెంట్, మెడిసన్, ఇంజనీరింగ్ వంటి కోర్సులతో ఇప్పటివరకు వేల కోట్ల డాలర్ల వ్యాపారం ప్రతి ఏటా చేసిన వందకు పైగా వివిధ విశ్వవిద్యాలయాలు అనూహ్యంగా వచ్చిపడిన ఆన్‌లైన్ విద్యను ఉచితంగా అందిస్తామని ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అయినా ఆన్‌లైన్ విద్య ఎంతమందికి అందుబాటులో ఉందరుది ప్రశ్నార్థకమే. యునెస్కో సర్వే రిపోర్టు ప్రకారం సుమారు 82 కోట్ల మంది ఆన్‌లైన్ తరగతులకు దూరంగా ఉన్నారని నివేదించింది. భారతదేశంలోని 6.50 లక్షల గ్రామాల్లో బెంచీలులేని బళ్లు, అంతంత మాత్రపు వసతుల తరగతిగదులు, బాలికలకు మరుగు సౌకర్యంలేని పాఠశాలలు, ప్రయోగశాలలులేని కళాశాలలు లేకపోలేదు. అంతర్జాలం సౌకర్యం లేని గ్రామాలు 30 శాతం ఉన్నాయి.

**ఆన్‌లైన్ విద్య అనిశ్చితి..**

బలహీన విద్యా పునాదులపై నిర్మితమైన భారత్ వంటి చోట్ల నిజానికి ఆన్‌లైన్ విద్య అందని ద్రాక్షే అయినా విద్యా వ్యాపార పోటీలో తనవంతు పాత్రను పోషించే ప్రయాసతో ఆన్‌లైన్ వైపు అడుగులు వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకూ కొనసాగుతున్న తరగతి విద్యకు ఆన్‌లైన్ విద్య ప్రత్యామ్నయ విధానమా అంటే...నిస్సందేహంగా కాదనే విద్యవేత్తల పరిశోధనలు చెబుతున్నాయి. కంప్యూటర్ సైన్స్ పితామహుడు లండన్‌కు చెందిన అలెన్ మెథిసన్ ట్యూరింగ్ మాటల్లో చెప్పాలంటే " విశ్వం అనే విద్యాలయంలో కంప్యూటర్ విద్య అనేదొక సాధనా ప్రక్రియ. " అంటారు. ప్రస్తుతం వైరస్ ప్రమాదం నేపధ్యంలో ఆన్‌లైన్ విద్య తాత్కాలికంగా విద్యార్థులకు కొంత ఉపయుక్తంగా ఉన్నప్పటికీ విద్యార్జనకు, అలాగే విద్యాబోధనకు ప్రత్యామ్నయం కాదనేది గమనంలోకి తీసుకోవాలి. భారత ప్రభుత్వానికి సంబంధించినంతవరకూ..ప్రకటించిన న్యూ నేషనల్ కరికులమ్ అండ్ పెడగాజికల్ ఫ్రేంవర్క్ విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచడానికి, నేషనల్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ మిషన్ 2025 నాటికి విద్యార్థుల్లో ప్రమాణాలు పెంచాలనేదానికి ఉద్దేశించినవి...అయితే అవి ఇప్పుడు అనివార్యంగా అమలు చేయవలసి వచ్చింది. వాస్తవానికి ఇవి జాతీయ విద్యా విధానం-2019లో పేర్కొన్న సంస్కరణలు తప్ప... ఆన్‌లైన్ బోధనకు,



కోవిడ్-19కు ఏమీ సంబంధమే లేదు. ఆన్‌లైన్ తరగతుల్లో...విద్యార్థి వ్యక్తిగా ఎలా పెరుగుతున్నాడు...,సమాచార నైపుణ్యాలు, భాషా పరిజ్ఞానం, విమర్శనాత్మక ఆలోచన, శాస్త్రీయమైన దృక్పథం వంటివి అంచనా వేయలేము. వాటిని పెంపొందించలేము. వర్చువల్ బోధన అనేది స్వల్ప కాలానికి సరే. కానీ ఏడాది పొడవునా పరికరం ద్వారానే బోధనాభ్యసనం సశాస్త్రీయం కాదు. ఎన్ని పరిమితులున్నా తరగతి గదివిద్యా బోధన అనేది విద్యార్థులను కొంతమేరకైనా సామాజిక స్పృహ కలిగిన పౌరులుగా తీర్చిదిద్దుతుందనేది చారిత్రిక వాస్తవం. విద్యార్థుల్లో నూతన సృజనను కలిగిస్తాయి. ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలు విద్యార్థుల్లో విపరీత ధోరణులకు కొత్తద్వారాలు తెరుస్తాయి. పెడదారులువైపు పరుగులు పెట్టిస్తాయి. ప్రపంచ మార్కెట్‌లో ఆన్‌లైన్ పాఠాలు కొత్తమార్కెట్‌ను సృష్టించగులుగుతాయి.., అంతేకాకుండా విద్యార్థుల్ని ఇతర దేశాలకు ప్రవాసులుగా లేదా వలస శ్రామికులుగా తీర్చిదిద్దేందుకు తోడ్పడడం చూస్తున్నాం. కరోనా ముప్పును ఎదుర్కొంటూ విద్యా సంస్థలను యదావిధిగా నడిపేందుకు ఆన్‌లైన్ ఒక్కటే ప్రత్యామ్నయమని భావించడం కోవిడ్‌కు చికిత్సగా భావించవచ్చు తప్ప భవిష్యత్తు తరాలకు వెన్నెముకగల విద్యను అందింవ్వలేవు. కరోనా కంటే పెను ప్రమాదాలైన ప్లేగు, కలరా, క్షయ వంటి వ్యాధుల అనంతరం ప్రపంచంలో విద్య చాలా ప్రమాణాలతోనే నడించింది. వైరస్ వ్యాధుల్ని అంతం చేసే ఎడ్వర్డ్ జెన్నర్, యాంటీబయోటిక్స్ కనుగొన్న యల్లా ప్రగడ సుబ్బారావు వంటి శాస్త్రవేత్తలు, అమార్త్యసేన్ వంటి మేధావులెందరినో ఆవిష్కరించింది. మద్యం, మాదక విక్రయాలకు లేని ఆంక్షలు తరగతి విద్యకు కల్పించి నిర్వీర్యమైన విద్యవ్యవస్థకు మరింత ఊతం ఇవ్వడం అర్థరహితం. కోవిడ్ సూచనలు పగడ్బందీగా పాటిస్తూనే తరగతి పాఠాలు కొనసాగేలా ప్రభుత్వం పునరాలోచించడం ఉభయతారకంగా ఉంటుందని మేధావుల ఉవాచ.



స్వర్గీయ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక జగదాంబ జంక్షన్ 29వ వార్డ్‌లో గల వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్నికి దగ్గర ఉండి మరి పెయింట్ వర్క్ చేయిస్తున్న ఉరికిటి నారాయణరావు వైస్సార్సీపీ కార్పొరేటర్ అభ్యర్థి ప్రజాసేవకుడు.

**– వార్తావళి, విశాఖ పశ్చిమం**

# రఘురామకృష్ణంరాజుకు గుణపాఠం నేర్పేలా వైస్సార్సీపీ అధిష్టానం చర్యలు



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, జూలై 6:** ఒక రాజకీయ పార్టీ తరఫున గెలిచి స్వప్రయోజనాల కోసం ఆ పార్టీతో ఏడాదిలోనే విభేదిస్తే ఎలా ఉంటుందో రఘురామకృష్ణంరాజుకు అన్ని విధాలా తెలియజేయాలని వైస్సార్సీపీ భావిస్తోంది.వైసీపీతో విభేదించాక తనపై బహిష్కరణ వేటు వేస్తారని,దాంతో సులువుగా బీజేపీలో చేరిపోవచ్చని కలలుకన్న నరసాపురం ఎంపీ రఘురామకృష్ణంరాజు అనర్హత వేటు వేయించాలన్నజగన్ వ్యూహంతో ఇప్పుడు రఘురామకృష్ణంరాజుకు చుక్కలు కనిపిస్తున్నాయి.అంతటితో ఆగకుండా పార్టీ ద్వారా ఆయనకు సంక్రమించిన అన్ని రకాల ప్రయోజనాలకు గండి కొట్టే దిశగా వైసీపీ పక్కా వ్యూహంతోనే ముందుకెళ్తోందని తాజా పరిణామాలతో అర్థమవుతోంది.ఢిల్లీలో రఘురామకృష్ణంరాజు– వైసీపీ నుంచి రక్షించాలని కేంద్రాన్ని వేడుకొంటున్నారు.రఘురామ వ్యవహారం,మిగతా వారికి గుణపాఠం.కావాలని వైస్సార్సీపీ అధిష్టానం భావిస్తోంది. .2014లో వైసీపీ తరఫున ఎంపీగా గెలిచిన ఎస్పీవై రెడ్డి వారంలోపే తెలుగుదేశంలోకి ఫిరాయించేశారు.ఆ తర్వాత అరకు నుంచి గెలిచిన కొత్తపల్లి గీత కూడా ఎస్పీవై రెడ్డి బాటలోనే పయనించారు.అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ లోక్ సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ ను కలిసి వీరిపై వేటు వేయాలని కోరినా అది సాధ్యం కాలేదు అప్పట్లో టీడీపీ,బీజేపీ సంకీర్ణ ప్రభుత్వాల్లో భాగస్వాములుగా ఉండటంతో వీరిపై వేటు పడకపోయినా ఎంపీలు తప్ప మిగతా పదవుల్లో మాత్రం కొత్తపల్లి గీత చోటు కోల్పోయారు.కానీ ఇప్పుడలా కాదు భారీ మెజారిటీతో ఇటు అసెంబ్లీలోనూ,అటు పార్లమెంటులోనూ చక్రం తిప్పుతున్న పార్టీ వైసీపీ. సాధారణంగా అయితే ఇలాంటి పరిస్థితుల్లో వైసీపీ తరఫున గెలిచిన ప్రజాప్రతినిధులు పార్టీ ఫిరాయించాలని భావించరు.కానీ రఘురామకృష్ణంరాజు మాత్రం తాను ఎంచుకున్న ప్రత్యామ్నాయం బీజేపీ కాబట్టి ఎలాగైనా తన వ్యూహమే గెలుస్తుందన్నభావనలో ఉన్నారు.కానీ అది వాస్తవం కాదని నిరూపించేందుకు ఇప్పుడు వైసీపీ సిద్ధమవుతోంది. అదే సమయంలో ఇది పార్టీలో తోక జాడించాలనుకునే మిగిలిన వారికీ గుణపాఠంలా ఉండాలని అధినేత జగన్ కోరుకుంటున్నారు.రఘురామకు ఒక్కొక్కటిగా ఝలక్ లు ఇచ్చేలా పావులు కదుపుతున్నారు.వైసీపీ తరఫున గెలిచి ఆ పార్టీతో విభేదించి ఏకంగా కేంద్ర హోంశాఖ,లోక్ సభ స్పీకర్ ఓం బిర్లానే రక్షణ ఇవ్వాలని కోరిన రఘురామకృష్ణంరాజు వ్యవహారాన్నిఅంత సులువుగా వదిలిపెట్టరాదని జగన్ భావిస్తున్నారు.అందుకే ఇప్పటికే ఆయనపై ఎంపీగా వేటు వేయాలని కోరిన వైసీపీ పార్లమెంటరీ పార్టీ నేతలు,అంతకు ముందే పార్టీ ద్వారా సంక్రమించిన పదవుల నుంచి తొలగించాలని స్పీకర్ ను కోరారు.ఎంపీగా వేటు వేయాలంటే నిబంధనల ప్రకారం విచారణ,ఇతర ఫార్మాలిటీలు పూర్తి చేయాల్సి ఉండటంతో అంతకు ముందే రఘురామ కృష్ణంరాజుకు వైసీపీ ద్వారా సంక్రమించిన అన్ని పార్లమెంటరీ పదవుల నుంచి తొలగించబోతున్నారు. స్తుతం రఘురామ కృష్ణంరాజు పార్లమెంటు సబార్డినేట్ లెజిస్టేషన్స్ కమిటీ ఛైర్మన్ గానూ,పబ్లిక్ అండర్ టేకింగ్స్,కోల్ స్టీల్స్,జనరల్ పర్పస్,రూల్స్ కమిటీల్లో సభ్యుడిగా ఉన్నారు.వీటన్నింటి నుంచి ఆయన్ను ముందుగా తప్పించాలని వైసీపీ స్పీకర్ ను కోరింది.వైసీపీ వాదనకే స్పీకర్ మద్దతిచ్చినట్లు పార్టీ నేతలు చెబుతున్నారు.పార్లమెంటరీ కమిటీల తరఫున ఇచ్చే పదవులకు ఎంపీలు గెలిచిన రాజకీయ పార్టీల నుంచి వచ్చే ప్రతిపాదనలను మాత్రమే పరిగణలోకి తీసుకుంటారు. పార్టీలు సూచించిన వారినే స్పీకర్ కమిటీ పదవుల్లో నియమిస్తారు. తాజాగా వైసీపీ పార్లమెంటరీ పార్టీ నేతలు ఆయన్ను కలిసినప్పుడు ఇదే విషయాన్ని స్పీకర్ ఓం బిర్లా వారికి స్పష్టం చేశారు. మీరు ఇచ్చిన పేర్ల ఆధారంగానే తాము నియామకాలు చేశామని,ఇప్పుడు వద్దంటే వారి స్ధానంలో మరొకరి పేరు సూచించవచ్చని స్పీకర్ వైసీపీ ఎంపీల బృందానికి తెలియ చేసారు.స్పీకర్ ఓం బిర్లా వైసీపీ అభ్యర్ధన మేరకు రఘురామకృష్ణంరాజును ఎంపీ పదవి కంటే ముందుగానే పార్లమెంటరీ పదవుల నుంచి తొలగించే అవకాశాలు కనిపిస్తున్నాయి.వైసీపీ తరఫున పార్లమెంటరీ పదవులు అనుభవిస్తున్న రఘురామకృష్ణంరాజును తొలగించాలని కోరిన వైసీపీ పార్లమెంటరీ నేతల బృందం ఆయన స్ధానంలో మచిలీపట్నం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మరో ఎంపీ వల్లభనేని బాలశౌరికి అవకాశం ఇవ్వాలని కోరారు.అధినేత జగన్ కు సన్నిహితుడుగా పేరున్న బాలశౌరికి ఢిల్లీ వర్గాల్లోనూ మంచి పట్టుంది.పార్టీ తరఫున కీలక ఎంపీల్లో ఒకరైన బౌలశౌరి ప్రస్తుతం ఇతర పార్లమెంటరీ కమిటీ పదవుల్లోనూ కొనసాగుతున్నారు. అయినప్పటికీ అధినేత జగన్ సూచన మేరకు రఘురామకృష్ణంరాజు స్ధానంలో బాలశౌరిన్ నియమించాలని స్పీకర్ ఓం బిర్లాను వైసీపీ ఎంపీల బృందం కోరింది. దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని స్పీకర్ వారికి హామీ ఇచ్చారు.



పేద ప్రజలకు అండగా అత్యంత ఆధునిక సౌకర్యాలతో సీఎం జగన్ గారు అందుబాటులోకి తీసుకొచ్చిన కొత్త 108 అంబులెన్సులో సురక్షితంగా జన్మించిన బాబు. జనం బాధలు తెలిసిన నాయకత్వం... ప్రజల బాధ్యత కలిగిన పరిపాలనాతత్వం ఎలా ఉంటుందో అక్షరసత్యం చేసి చూపిస్తున్న జగనన్న... **జయహో జగన్**

# మంగళంపల్లి 90 వ జయంతి వేడుకలు

**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, జూలై 6:** ప్రపంచ చరిత్రలో నిలిచిపోయే మహోన్నతులు మంగళంపల్లి బాలమురళీకృష్ణ అని ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర అధికారబాషాసంఘం ఆధ్వర్యంలో ఈ రోజు విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పద్మభూషణ్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ 90 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా మంగళంపల్లి చిత్రపటానికి మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, అధికారబాషా సంఘం అధ్యక్షుడు డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్,వీఎంఏఆర్డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు,జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ లు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంగళంపల్లి తెలుగువారు కావడం మనందరికీ గర్వకారణమని



కొనియాడారు.అయన గానం,గాత్రంతో ప్రపంచ స్థాయి గుర్తింపు పొందారని కీర్తించారు.కోవిడ్ నేపథ్యంలో పరిమిత స్థాయిలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు.కళాకారులను అన్నివిధాలుగా ప్రభుత్వం ఆదుకొంటుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యుడు కరణం ధర్మశ్రీ,జాయింట్ కలెక్టర్ వేణుగోపాలరెడ్డి,ఇతర ప్రజాప్రతినిధులు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నిరుపేద మత్స్యకారులకు బియ్యం పంపిణీ



**విశాఖపట్నం, పశ్చిమం, వార్తావళి, జూలై 6:** ఎంపీ విజయసాయి రెడ్డి సహకారంతో.. జీవనోపాధి లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద మత్స్యకారులను..ప్రముఖ సంఘ సేవకులు కొల్లి సింహాచలం అండగా నిలిచి ఆదుకున్నారు. వివేకానంద సంస్థలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. మత్స్యకారులకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా.. ఆమె మాట్లాడుతూ.. నిరుపేదలకు అన్ని వేళలా అండగా ఉండి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. లాక్ డౌన్ కారణంగా.. ఉపాధి కోల్పోయిన వేలాది నిరుపేద కుటుంబాల కోసం భారీ స్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టానని వెల్లడించారు. బియ్యం, నిత్యావసర వస్తువులు, కూరగాయలు, పండ్లు, రొట్టెలు, సబ్బులు, మాస్కులు అందజేశామని తెలియజేశారు.. నిరుపేదల కోసం భారీ స్థాయిలో .. సేవా కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని ఆమె ప్రకటించారు.. ఈ సేవా కార్యక్రమంలో .. సూరాడ అప్పారావు, పోలవరపు అప్పలకొండ, వాసుపల్లి ఉమాదేవి, ఉమా దేవి, భవాని, వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప మహనీయుడు మంగళంపల్లి



**విశాఖపట్నం, పశ్చిమం, వార్తావళి, జూలై 6:** సంప్రదాయ సంగీతంలో తెలుగువారి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహా గాయకుడు, వాగ్గేయకారుడు, సంగీత విద్వాంసుడు, గొప్ప మహనీయుడు పద్మవిభూషణ్ డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ అని రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కొనియాడారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ గారి 90 వ జయంతి ఉత్సవాల కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన గావించి, శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ గారి చిత్రపటానికి పూల దండ వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ గారి జయంతి ఉత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారని ,కానీ కోవిడ్ కారణంగా తక్కువ మంది సమక్షంలో కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామన్నారు. ప్రతి సంవత్సరం అయన జ్ఞాపకార్థం సంగీత కళాకారులకు పది లక్షల నగదు ప్రోత్సాహకాలను అందించడం జరుగుతుందన్నారు. ఈ సం.కరొన కారణంగా వీలు పడలేదన్నారు. జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ మాట్లాడుతూ శ్రీ మంగళంపల్లి గారు దక్షిణ భారత దేశంలో అంతర్జాతీయ స్థాయిలో శాస్త్రీయ, కర్ణాటక, హిందుస్థానీ సంగీతంలో విశేష ప్రతిభ కనపరిచి సంగీతపరంగా మంచి గుర్తింపు తెచ్చారని, వారిచ్చిన స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు, శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం శ్రీదేవి, ఆర్డిఓ పెంచల కిషోర్, జిల్లా టూరిజం అధికారి పూర్ణిమా దేవి, సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ వి మణిరామ్ , కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# కరోనా జాగ్రత్తలపై కరపత్రిక విడుదల : విల్లూరి భాస్కరరావు



**విశాఖపట్నం, పశ్చిమం, వార్తావళి, జూలై 6:** విశాఖ నగరంలో కరోనా వైరస్ విజృంభిస్తోందని తగిన జాగ్రత్తలు తీసుకుంటే కరోనా మహమ్మారి బారిన పడకుండా కాపాడుకోవచ్చని విఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్,వైస్సార్సీపీ యూత్ మాజీ అధ్యక్షుడు విల్లూరి భాస్కరరావు అన్నారు.వైరస్ నిరోధానికి తెసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ రోజు 35వ వార్డ్ వెలంపేట విఎంఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో కరపత్రికలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విల్లూరి మాట్లాడుతూ వార్డు పరిధిలో కరోనా కేసులు అధిక శాతం నమోదు కావడంతో ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఈ కర పత్రాన్ని రూపొందించినట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా కోవిడ్19 వైరస్ వలన ప్రజలు అనేక తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విల్లూరి ఆవేదన వ్యక్తం చేసారు.దాదాపు వంద రోజులనుంచి లాక్ డౌన్ కారణంగా ఇబ్బందులు పడుతున్న 35వ వార్డ్ ప్రజలం దరికి తమ పర బేధం లేకుండా కాయగూరలు, నిత్యావసరాలు అందచేసినట్లు విల్లూరి చెప్పారు.పారిశుధ్యకార్మికులకు,పోలీసులకు మాస్కులు, శానిటైజెర్లు. నిత్యావసరాలు, కాయగూరలు అందించినట్లు విల్లూరి చెప్పారు. అలాగే స్థానిక ఘోషా ఆసుపత్రి లో గర్భిణీ స్త్రీలకూ, బాలింతలకు, సహాయకు లకు అల్పాహారం, భోజనం పంపిణీ చేసినట్లు విల్లూరి భాస్కర రావు చెప్పారు. సామజిక దూరం పాటించాలని, తప్పని సరిగా మాస్క్ ధరించాలని, తరచూ సబ్బుతో కనీసం ఇరవై సెకండ్లు చేతులు శుభ్రం చేసుకోవాలని, లేదా శానిటైజర్ తరచూ వాడాలనే సూచనలతో ఈ కరపత్రాన్ని రూపొందించారు. ఈ రోజు నుంచి తాను,తమ కార్యకర్తలు ఇంటి ఇంటికీ వెళ్లి ఈ కరపత్రాలను పంపిణీ చేసి,ప్రజల్లో కరోనా వైరస్ పై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పిస్తామని విల్లూరి భాస్కర రావు చెప్పారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, బుజ్జి, నాయన శ్రీనివాస్, రూపాదేవి, గంగాధర్ పాల్గొన్నారు.

36వ వార్డు రంగిరిజువీధిలో బాబు జగ్జీవన్ రామ్ గారి 34వ వర్ధంతి కార్యక్రమంలో రంగిరిజువీధిలో ఉన్న ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా ప్రేమ సమాజంలో అల్పాహారం ఏర్పాటు చేశారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 36 మాజీ కార్పొరేటర్ ...వైసిపి సీనియర్ నాయకులు... విశాఖ నగర షెడ్యూల్డ్ లీడర్....ప్రముఖ న్యాయవాది కొప్పుల వెంకటరావు గారు...కార్యక్రమంలో భాగంగా జెకెకె రాజు(చిన్న)..ఈశ్వర్ గారు...సూర్యప్రసాద్.... వేణు..తదితరులు పాల్గొన్నారు.



**– వార్తావళి, విశాఖ పశ్చిమం**

# కర్రీ అప్పలస్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆపన్న హస్తం



**విశాఖపట్నం, పశ్చిమం, వార్తావళి, జూలై 6:** జీవీఎంసీ 98 వవార్డులో వున్న రాజ వీది,పుష్కరిణీ ఏరియాలో నివాసముంటున్న రీసు రమణమ్మ కుటుంబం కరోనా వైరస్ వల్ల తీవ్రఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్నకర్రీ అప్పలస్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆ కుటుంబానికి ఆపన్న హస్తం అందించింది.దాదాపు 107 రోజులుగా ఎంతో మంది పేదలకు ఆహారం, నిత్యావసరాలు అందించి ఆదుకున్నట్రస్ట్ చైర్మన్ కర్రీ అప్పలస్వామి విషయం తెలుసుకున్న వెంటనే స్పందించి ఆ కుటుంబానికి పది కేజీల బియ్యం,కందిపప్పు, ఉప్మానూక, పంచదార, వంటనూనె, సబ్బులు, షాంపూలు మరియు కూరగాయలు మొదలైన నిత్యావసరాలను అందచేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కరోనావైరస్ ని నివారించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాపరిస్థితి అదుపులోకి రావట్లేదని,ప్రజలందరూ ఎవరి జాగ్రత్తలో వారు ఉండాలని అప్పలస్వామి పిలుపునిచ్చారు. ఎవరికీ వారు పరిశుభ్రంగా ఉంటూ భౌతిక దూరం పాటించాలని,పరిస్థితి అదుపులోకి వచ్చేవరకు ప్రభుత్వ సూచనలను అంటారు పాటించాలని అప్పలస్వామికోరారు. ఈ కార్యక్రమంలో అడవివరం సహకార పరపతి సంఘం పాలకవర్గ సభ్యులు కొలుసుగుర్నాథరావు,లో గిశగణేష్,ఎన్.అప్పారావు, మునసనూకరాజు, కొలసు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధి జగన్ వల్లే సాధ్యం: కొయ్య ప్రసాద రెడ్డి



**విశాఖపట్నం, వార్తావళి, తూర్పు, జూన్ 06:** గత ఏడు దశాబ్దాల కాలంలో జరగని అభివృద్ధి ఉత్తరాంధ్ర లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారని ఏపీ టెక్నాలజీ కమిషన్ మాజీ చైర్మన్ కొయ్య ప్రసాద రెడ్డి ప్రశంసించారు.ఈ రోజు నగర పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ప్రసాదరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ని చూడలేక ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. విశాఖను పరిపాలనా రాజధానిగా చేయాలన్న ప్రభుత్వం నిర్ణయాన్ని తెలుగు ప్రజలంతా స్వాగతిస్తున్నారని చెప్పారు.కానీ తెలుగుదేశం నాయకులు మాత్రం అవాకులు చెవాకులు పేలుతున్నారని ప్రసాదరెడ్డి విమర్శించారు.టివి చర్చల్లో కూర్చోబెడుతున్నారని సబ్బం హరి ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. వైయస్ రాజశేఖర రెడ్డి దయతో రెండువేల తొమ్మిదిలో పార్లమెంటు సభ్యుడిగా పనిచేయగలిగారని తెలిపారు. రాజకీయ బిక్ష పెట్టిన వైయస్ కుటుంబానికి సబ్బం హరి వెన్నుపోటు పొడిచారని ధ్వజమెత్తారు.సబ్బంహరి ఒక ఆకు రౌడీ అని, సెటిల్మెంట్ లు చేసుకుని బతికే హరికి జగన్మోహన్ రెడ్డి ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. సబ్బం హరి నీకు దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.ఉత్తరాంధ్రకు జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధికి మీ చంద్రబాబునాయుడు గతంలో చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధం అని ప్రసాదరెడ్డి సవాల్ విసిరారు. జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక చంద్రబాబు నాయుడు దొంగ దీక్షలు చేస్తున్నారని మండిపడ్డారు.ఏడాది కాలంలో ఉత్తరాంధ్ర కు జగన్ ప్రభుత్వం ఎంతో మేలు చేసిందని చెప్పారు.మూడు మెడికల్ కళాశాలలు,స్కిల్యూనివర్సిటీ,మూడు ఫిషింగ్ హార్బర్లు ఏర్పాటు కానున్నాయని కొయ్య ప్రసాద్ రెడ్డి చెప్పారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకుడు రొంగలిజగన్నాధం కూడా పాల్గొన్నారు.

# ఏపి టిట్ కో గృహ సముదాయం ఎమ్మెల్యే పల్లా నిరసన



**విశాఖపట్నం, పశ్చిమం, వార్తావళి, జూలై 6:** టిడిపి జాతీయ నాయకులు చంద్రబాబు నాయిడు అదేశాలమేరకు ఏపి టిట్ కో గృహ సముదాయం వద్ద గాజువాక మాజి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు నిరసన కార్యక్రమం చేపట్టారు. గాజువాక మండలం మంగళపాలెం లో ఉన్న టిట్ కో గృహాలు కోసం లక్ష రూపాయలు అప్పు చెసి డబ్బులు కట్టాం, ఫ్లాట్ కుడా మాకు అల్లొట్మెంట్ చెసారు , కాని ఈ ప్రభుత్వం నిర్మాణాన్ని ఆపివేసింది, మా సంగతి ఎమిటి అని ప్రశిస్తున్నారు, గాజువాక మాజి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు మాటలాడుతూ కొట్ల రూపాయలు కర్చు చెసి నిర్మాణం చేసిన ఏ పి టిట్ కో గృహ సముదాయానికి ఆపివేయడం ,అదేవిధంగా తెలుగుదేశం ప్రభుత్వంలో 80 శాతం పూర్తి అయినా ఇల్లు ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తిగా వాటిని విస్మరించి ప్రజలకు అన్యాయం చేస్తుంది. 80 శాతం పూర్తయిన ఇల్ల నీ వెంటనే పూర్తి చేయాలని వైసిపి ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనం అని, ప్రభుత్వనాకి కట్టిన డబ్బులు అని, వైసిపి ప్రభుత్వం లబ్దిదారుకు న్యాయం చెయ్యాలని డిమండ్ చెసారు.

**విలేకరులు కావలెను**

**'వార్తావళి'** తెలుగు దినపత్రికలో పనిచేయుటకు పశ్చిమగోదావరి, అనంతపురం జిల్లాల్లో జిల్లా ఇన్‌చార్జ్‌లుగా పనిచేయుటకు కమీషన్ పద్ధతిలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను. ఆసక్తి గల వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

**7032034001, 8500159006**

Printed, Published and Owned by B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh.
Editor B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh. Email : bulusu009@gmail.com, Cell : 8500159006